# ప్రజా విముక్తి

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార పత్రిక

సంపుటి: 09 సంచిక: 02 మే - సెప్టెంబర్, 2024

విషయసూచిక


1. తెలంగాణలో రాజకీయ ... 5
2. సింగరేణి ... 10
3. నూతన నేర చట్టాలు ... 13
4. సిద్ధాంత వ్యాసం ... 15
5. ఇజ్రాయిల్ ... 18
6. భారతదేశంలో ఆకలి ... 21
7. డాక్టర్ సలహా ... 24
8. పోరాట వార్తలు ... 27
9. అమరుల జీవిత ... 32


## దేశ ప్రజలపై దోపిడీ పాలక వర్గాల కగార్ యుద్ధాన్ని వెంటనే ఆపివేయాలి



# పదేళ్ల బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద బీజేపీ పాలన

























# హిందూ రాష్ట్ర నిర్మాణానికై బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు దోపిడీ పాలక వర్గాల దుష్ట లక్ష్యాన్ని ఎండగట్టండి

# పీడిత ప్రజలపై చేస్తున్న కగార్ యుద్ధాన్ని తిప్పికొట్టండి

దండకారణ్యం చాలా విశాలమైన ఆదివాసీ ఆవాస భూగోళం. అపరమైన ఖనిజ సంపద, ఔషధాలు కలిగిన దట్టమైన అటవి ప్రాంతం. ఇక్కడ ఇనుప ఖనిజం, గ్రాఫైట్, సున్నపురాయి, యురేనియం, సిలికాన్, లిథియం, డోలమైట్ క్రోమెట్, మెగ్నీషియం, బాక్సైట్, బొగ్గులతో సహా 26 రకాల విలువైనా ఖనిజ సంపద, డెబ్బై కోట్ల టన్నుల ఖనిజ నిక్షేపాలున్నాయని ప్రభుత్వాల అంచనా.

ఛత్తీస్ గడ్ లోని బిజేపి అధికారంలోకి రావడంతో డబల్ ఇంజన్ బుల్డోజర్ సర్కార్ కార్పొరేట్లకు నమ్మకమైన సేవకుడిగా, వాళ్ల అనుకూలమైన విధానాలను అమలు చేస్తున్నది. రాష్ట్రంలోని బొగ్గు గనులను ఆదాని కంపెనీలకు ఇచ్చింది. ఐటిఐ ట్రైనింగ్ ఇచ్చేందుకు టాటా కంపెనీకి ఇచ్చింది. బైలడిల్లా కంపెనీని ప్రైవేటీకరణ చేసేందుకు తయారుగా 1,18,836 కోట్ల రూపాయల ఒప్పందాలు జరుగుతున్నాయి. గత నాలుగు సంవత్సరాలలోనే ఈ ఖనిజాల తవ్వకం కోసం కార్పొరేట్ సంస్థలతో ప్రభుత్వం 104 ఒప్పందాలు చేసుకుంది. ఈ ఖనిజ వనరులను బహుళ జాతి సంస్థలకు, వారి స్థానిక దళారీలకు కట్టబెట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రజలపై యుద్ధానికి దిగింది.

2017 నుండి 2022 వరకు సాగిన విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' వ్యూహాత్మక దాడిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2022 అక్టోబర్ లో హరియణాలోని సూరజ్ కుండ్ లో సమీక్షించి విప్లవ ప్రతీఘాతుక 'సూరజ్ కుండ్' వ్యూహాత్మక పథకాన్ని రూపొందించారు. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు దోపిడీ పాలక వర్గాలు దుష్ట లక్ష్యం సాధనకై 'సూరజ్ కుండ్' దాడిలో భాగంగా జనవరి 1 తేదిన కగార్ పేరుతో నిర్ణయాత్మకమైన యుద్ధాన్ని ప్రారంభించారు. రానున్న 3 సంవత్సరాలలో మావోయిస్టు పార్టీ నిర్మూలించడం-కార్పొరేట్ హిందుత్వ రాష్ట్రం స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర పభుత్వ హోం మంత్రి, పోలీస్ అధికారులు కొత్త అణచివేత కార్యాచరణను రూపొందించారు. ఈ దుష్ట లక్ష్య సాధనతో పాటు దేశంలోని అపారమైన సంపదను సామ్రాజ్యవాద, పెట్టుబడిదారులకు అప్పగించడానికి ఆదివాసీ ప్రాంతాలలో సాయుధ బలగాలను మోహరించి విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ అమాయక ఆదివాసీ ప్రజలపై హ్యతలు, అత్యాచారాలు, అక్రమ కేసులు బనాయిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు విప్లవోద్యమాన్ని, కశ్మీర్, ఈశాన్య భారత జాతులు ఉద్యమాలను, ప్రజాస్వామిక ఉద్యమాలను నిర్మూలించడానికి పూనుకున్నది. దండకారణ్య ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకోవడానికి ప్రకటించిన ఆపరేషన్ కగార్ అత్యంత విధ్వంసకర సైనిక చర్య. ఆదివాసీ ప్రాంతాలలో మరెంతో రక్తపాతాన్ని సృష్టిస్తుంది. అశాంతిని నెలకొల్పుతున్నది. 2024 ఆగస్టు 24, 25 తేదీలలో రాయ్ పూర్ నగరంలో అమిత్ షా నాయకత్వంలో సమావేశం జరిగింది. 2026 మార్చి వరకు భారతదేశ వ్యాప్తంగా మావోయిస్టు రహిత దేశంగా చేస్తానని ప్రకటించాడు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ జల్-జంగల్-జమీన్-ఇజ్జత్, అధికారంకై పోరాడుతున్న ఆదివాసీ ప్రజలు మావోయస్టు పార్టీ నేతృత్వంలో పోరాడుతున్నారు.

ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా కార్పొరేట్ దోపిడీకి అడ్డుగా వున్న ఆదివాసీ ప్రజలను, మావోయిస్టు పార్టీని పూర్తి స్థాయిలో నిర్మూలిస్తామని ప్రకటన చేసింది. 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో గ్రామసభ అనుమతి లేకుండానే రాత్రికి రాత్రి పెద్దఎత్తున బలగాలు వచ్చి పోలీసు క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. దండకారణ్యం మొత్తం పోలీసు క్యాంపులతో వేలాది మంది బలగాలను నింపాడు. సరిహద్దు భద్రతా దళం (బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్), కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం (సీఆర్పీఎఫ్), ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ (ఐటీబీపీ) బీఎస్ఎఫ్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ తదితర బలగాలను దండకారణ్యం పై దాడికి సిద్ధం చేశారు. ప్రత్యేకంగా మావోయిస్టులను నిర్మూలించడానికే ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం బస్తర్లోని బీజాపూర్, సుకుమా, కాంకేర్, నారాయణపూర్ జిల్లాల్లో, నారాయణపూర్ జిల్లాలోని మాడ్ ను లక్ష్యంగా చేసుకొని 2022లో 'బస్తర్ ఫైటర్స్' అనే పేరుతో స్పెషలైజ్డ్ సైనిక బలగాలను సిద్ధం చేసింది. దీనికి గ్రామాల నుంచి అనేక మంది నిరుద్యోగ యువతి, యువకులను రిక్రూట్ చేసుకుంటున్నది. వారికి కఠోరమైన శిక్షణనిస్తూ అడవిలో కనిపించిన ప్రతి ఒక్కరిని కాల్చి చంపే అధికారాలను కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. దోపిడీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సరిహద్దులలో వుండే బలగాలను తెచ్చి ఆదివాసీ ప్రజలపై అప్రకటిత యుద్ధాన్ని కొనసాగిస్తున్నది.

ఆదివాసీ గ్రామాలలో కూంబింగ్ నిర్వహిస్తు గ్రామాల మీద, గూడాల మీద దాడులు చేయడం, ఇళ్లను తగులబెట్టడం, ప్రజలను కాల్చి చంపి మావోయిస్టులని ముద్రవేయడం, స్త్రీల పై అత్యాచారాలు, చిన్నారి పిల్లలను చంపడం, వేలాది మందిని పట్టుకెళ్లి తప్పుడు కేసులు బనాయిస్తూ జైల్లో నిరపరాధులకు శిక్షలు విధిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా డ్రోన్ల ద్వారా, హెలికాప్టర్ల ద్వారా గ్రామాల మీద బాంబులు విసురుతూ, సాగిస్తున్న ఆకాశ యుద్ధాన్ని మొదలుపెట్టింది. కొత్తగా సైనిక, అర్ధ సైనిక క్యాంపులు ఏర్పాటు చేస్తూ, ఆ క్యాంపుల నుంచి గ్రామాల మీదికి రాకెట్ లాంచర్లతో దాడులు చేస్తున్నారు. విప్లవ ప్రతీఘాతుక ఆపరేషన్ కగార్ వ్యూహాత్మక యుద్ధంలో అసువులు బాసిన వారిలో పాలు తాగే 6 మాసాల పసిపాప మంగ్లీతో పాటు అనేక మంది నవ యువకులతో సహా 200 మందికి పైగా హత్య చేశారు. ఈ విధంగా భారత ఆదివాసీ ప్రజలపై ఆపరేషన్ కగార్ మారణహోమ యుద్ధానికి పాల్పడుతుంది. ఆయుధాలతో, సైనిక బలగాలతో విస్తరించే కార్పొరేటీకరణ ఊయల పాపలను కూడా బతకనివ్వదు. ఆరు నెలల పసిబిడ్డ తల్లి ఒడిలోని ముసి నవ్వులను చిదిమేసిన ఈ యుద్ధోన్మాద ఫాసిస్టు చర్యలను అర్థం చేసుకోవచ్చు.

తెలంగాణ ప్రాంతంలో కూడా కాంగ్రెసు ప్రభుత్వం కగార్ దాడులను కొనసాగిస్తున్నది. 6 ఏప్రిల్ 2024 నాడు కరిగుట్ట ప్రాంతంలో పిట్టపడా ఎన్ కౌంటర్ లో కామ్రేడ్ సాగర్, కామ్రేడ్ మణిరాం, కామ్రేడ్ లక్ష్మణ్ లను గ్రేహౌండ్స్ బలగాలు చంపాయి. కోళ్ళమర్క బూటకపు ఎన్ కౌంటర్ లో కామ్రేడ్ మంగు, కామ్రేడ్ వర్గేష్, కామ్రేడ్ రాజు, కామ్రేడ్ బుద్రామ్ లను ఆహారం లో విషం పెట్టి హత్య చేశారు. 25 జూలై 2024 నాడు భద్రాద్రి జిల్లా గుండాల మండలం దామెరతోగు అటవీ ప్రాంతంలో కామ్రేడ్ విజేందర్ ను చంపారు. 5 సెప్టెంబర్ 2024 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెం అడవిలో కామ్రేడ్ లచ్చన్న, కామ్రేడ్ తులసి, కామ్రేడ్ రాము, కామ్రేడ్ దుర్గేష్, కామ్రేడ్ కోసి, కామ్రేడ్ గంగాల్ ను హత్య చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెసు, బీజేపీ తోటి కలిసి కగార్ దాడిని తెలంగాణ ప్రాంతంలో కొనసాగిస్తున్నది. ఎన్ఐఏ దాడులను ప్రజాసంఘాల మీద కొనసాగిస్తూ, అక్రమ అరెస్టులు చేస్తూ జైళ్ళలో పెడుతున్నారు.

భారత రాజ్యాంగంలో ఆదివాసుల రక్షణకు హామి పడిన ఐదో షెడ్యూల్ లో, 6వ షెడ్యూల్, పెసా చట్టాలను అమలు చేయాలని సహజ వనరులకు కార్పొరేట్లకు ఇవ్వడానికి వ్యతిరేకంగా గత నాలుగు సంవత్సరాలుగా ఆదివాసీ ప్రజలు ప్రజా ఆందోళనలు చేస్తున్నారు. ప్రజా పోరాటాల నాయకులపై, ఆదివాసీ ప్రజలపై మావోయిస్టు ముద్రవేసి జైల్లో బంధించడం, హత్యలు చేయడం చేస్తున్నారు.

దేశంలో దండకారణ్యం చాలా విశాలమైన ఆదివాసీ ఆవాస భూగోళం. అపరమైన ఖనిజ సంపద, ఔషధాలు కలిగిన దట్టమైన అటవి పై ఆధారపడి బ్రతికే ప్రజలపై రాజ్య నిర్బంధం కొత్తమే కాదు. 2005 లో సల్వాజుడుం పేరుతో దాడులు, 2009 గ్రీన్ హంట్ పేరుతో, 2017 నుండి సమాధాన్ పేరుతో, 2022 నుంచి సూరజ్ కుండ్ దాడులో భాగంగా కగార్ ను ప్రజలు ఎదుర్కొంటూనే ప్రతిఘటిస్తున్నారు. కగార్ దాడిని వ్యతిరేకించడం అంటే మన దేశాన్ని కార్పొరేట్ల కబంధ హస్తాల నుండి, దోపిడీ వర్గాల పీడనల నుండి కాపాడుకోవడమే, మన దేశ అడవులను, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడమే, అభివృద్ధి పేరుతో జరుగుతున్న వినాశనాన్ని అడ్డుకోవడమే. కాబట్టి ముక్త కంఠంతో కగార్ దాడిని ఓడించండి. గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయండి.

**2024, సెప్టెంబర్ 3 న దంతెవాడ-బీజాపూర్ లోహగావ్ అడవీ ప్రాంతంలో జరిగిన బూటకపు ఎన్ కౌంటర్ లో కా. జగన్ (ఏసోబు) (డీవీసీఎమ్), కా. శాంతి, కా. సుశీల, కా. గంగీ, కా. కోసా, కా. లలిత, కా. కవిత, కా. హిడ్మె, కా. కమలేష్ శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ అమరులైన కామ్రేడ్స్ కు విప్లవ జోహార్లు**



కామ్రేడ్ మాచర్ల ఏసోబు (జగన్, రణదేర్) (డీవీసీఎమ్) వరంగల్ జిల్లా టేకులగూడెంకు చెందిన తెలంగాణ పోరు కెరటం దాదాపు 40 సం.రాల నుండి విప్లవోద్యమంలో ఎత్తిన తుపాకీని దించకుండా తన కృషిని కొనసాగించిన గొప్ప విప్లవ యోధుడు. అందరికి ఆదర్శంగా నిలిచిన కామ్రేడ్ జగన్ (ఏసోబు) అన్నకు తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిద్దాం. తన ఆశయాలను, ఆదర్శాలను ఎత్తిపడుతూ ముందుకు తీసుకుపోదాం.

# తెలంగాణ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల తదనంతర రాజకీయ పరిస్థితి, ప్రజల ముందు ఉన్న కర్తవ్యాలు

2023 నవంబర్ లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. 18వ లోక్ సభ కు ఏప్రిల్ 2024 నుండి జూన్ 2024 వరకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ఫలితతాలు జూన్ 4న వచ్చాయి. కేంద్రంలో NDA నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 3వ సారి మోడీ ప్రధాన మంత్రి అయినాడు.

"అతిపెద్ద ప్రజాస్వామిక వ్యవస్థ" అని దోపిడి పాలకవర్గాలు బాకాలూదుతున్న మన భారతదేశంలో ఏప్రిల్ 19 నుండి జూన్ 1 వరకు 18వ లోక్ సభకు, మరో నాలుగు అసెంబ్లీలకు ఎన్నికలు పెద్ద ప్రహసనంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో బ్రహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు భారతీయ జనతాపార్టీని 3వ సారి అధికారంలోకి తీసుకురావడం ద్వారానే తమ దోపిడి ప్రయోజనాలు నెరవేరుతాయని సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ కార్పొరేట్లు, భూస్వామ్యవర్గం దానికి పూర్తి మద్దతు నిచ్చాయి. ఇందుకోసం రెండు సంవత్సరాల ముందు నుంచే మోడీ-అమిత్ షా-భాగవత్ నాయకత్వంలోని ఆర్ఎస్ఎస్-బీజేపీ లు బహుముఖ భారీ పథకాన్ని రూపొందించుకుని రంగంలోకి దిగాయి. "400 కంటే అధిక సీట్లు" అనే నినాదాన్ని చేపట్టి పెద్ద మెజార్టీతో గెలుపొందడం ద్వారా 2047 నాటికి "నయా భారత్", వికసిత్ భారత్" నిర్మించే పేరుతో భారతదేశ రాజ్యాంగాన్ని దేశంలోని నామమాత్ర ప్రజాస్వామిక ఫెడరల్ వ్యవస్థను రూపుమాపి దేశాన్ని కేంద్రీకృత నిరంకుశ వ్యవస్థగా "హిందూ రాజ్యం"గా మారడం ద్వారా సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాల దోపిడి, పీడనలను వ్యవస్థీకృతం చేసే లక్ష్యంతో అవి సామ,దాన, భేద, దండోపాయాలను ప్రయోగించాయి.

ఈ లోక్ సభ ఎన్నికలలో మోదీ ముఠా ఎన్నికుట్రలకు పాల్పడినప్పటికీ, ఇండియాకూటమి ఎన్ని పాట్లు పడ్డప్పటికీ ఏ ఒక్క పార్టీకి మెజార్టీ రాలేదు. అయితే మోదీ ముఠా కుట్రలను పసిగట్టలేని, దాని ప్రలోభాలకు గురైన ప్రజలు సాపేక్షికంగా ఎన్డీఏ కూటమికి అధికంగా ఓట్లు వేసారు. ఫలితంగా బీజేపీకి 240 సీట్లు మాత్రమే రాగా, మొత్తం ఎన్డీఏ కూటమికి 292, ఇండియా కూటమికి 233, ఇతరులకు 18 సీట్లు వచ్చాయి. దీంతో బీజేపీ ఒక మెట్టుదిగి తన ఎన్డీఏ పక్షాలను కలుపుకొని సాధారణ మెజార్టీపై ఆధారపడి మాత్రమే సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరిచేందుకు సిద్ధపడాల్సి వచ్చింది. అది దేశంలో పాలకవర్గాల మధ్య వైరుధ్యం తీవ్రతకు, రాజకీయ సంక్షోభానికి సూచిక. నిజానికి ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పు మోడీకి వ్యతిరేకంగా ఉందని, ఇవి మోడీకి రాజకీయంగా, నైతికంగా పెద్దదెబ్బ అని ఎన్నికల ఫలితాలు తెలియచేస్తున్నాయి.

బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజమే ప్రధాన ప్రమాదంగా ఉంది. ఫలితంగా బీజేపీ మోదీ నాయకత్వం లోని నూతన ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో దేశంలో ఆర్థిక సంక్షోభం, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పేదరికం, నిరంకుశపాలన, పీడిత ప్రజలపై, సెక్యులర్లపై, జాతులపై హిందూత్వ ఫాసిస్టు శక్తుల దాడులు మరింత తీవ్రతరమవుతాయి. ఫలితంగా దేశంలో నాలుగు వైరుధ్యాలు తీవ్రతరమవుతాయి. ప్రజాపోరాటాలు మరింత తీవ్రతరమవుతాయి ప్రజాస్వామిక శక్తులు మరింత ముందుకు వస్తాయి. అందువల్ల మన పార్టీ, ప్రజాసంస్థలు ఈ బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు భావజాలంతో కూడిన దోపిడి పాలకవర్గాల వర్గ స్వభావాన్ని ఎండగట్టాలి. ప్రభుత్వ విధానాలకూ, భావజాలానికి వ్యతిరేకంగా ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక, సామాజిక, సాంస్కృతిక రంగాలన్నింటా వర్గ పోరాటాన్ని కొనసాగించాలి.

తెలంగాణలో 2023, నవంబర్ లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎన్నికల పార్టీలు ప్రజలను ఆకర్షించడానికి తమ తమ ఎన్నికల ప్రణాళికలను ప్రకటించి ప్రచారం చేసుకున్నాయి. ఇదే సమయంలో మన పార్టీ ఎన్నికల నేపథ్యంలో **"బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి. బీఆర్ఎస్. బీజేపీలను తన్ని తరమండి. ప్రతిపక్ష పార్టీలను నిలదీయండి"** అనే రాజకీయ పిలుపును తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించి ప్రజలకు, ప్రజా సంఘాల వరకు తీసుకెళ్ళింది. ఈ పిలుపును ప్రజలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థులు స్వీకరించి బ్రాహ్మణీయ హిందుత్వ బీజేపీని, అధికార బీఆర్ఎస్ ను వ్యతిరేకించండి, ప్రతిపక్ష పార్టీలను నిలదీయండనే పిలుపును ప్రచారం చేపట్టారు.

ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఓట్ల కోసం రాష్ట్ర మంతటా నగదు, మద్యం, ఆభరణాలు విపరీతంగా పంపిణీ చేశాయి. 317 కోట్ల నగదు, 187 కోట్ల విలువైన బంగారం. వెండి ఇతరత్ర ఆభరణాలు, 120 కోట్ల విలువ చేసే మద్యం, 40 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, 85 కోట్ల విలువైన చీరలు, గడియారాలు, కానుకలతో సహా మొత్తం 759 కోట్ల విలువైన సొమ్ము పట్టుబడింది. వేల కోట్ల డబ్బును పంపిణీ చేశారు. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు డబ్బు, మద్యం, కులం, మతం చూపి ప్రజలను మబ్బ పెట్టి ఓట్లు దండుకున్నాయి. కాని పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలన పై ప్రజల్లో వున్న వ్యతిరేకతతో ఆ పార్టీని తిరస్కరించడంతో కాంగ్రెస్ పార్టీ స్వల్ప మెజార్టీతో అధికారాన్ని చేపట్టింది. అధికారాన్ని కోల్పోయిన కొద్ది కాలంలోనే బీఆర్ఎస్ నాయకులు పిరాయింపులు మొదలయ్యాయి. అధికారంలో వుండగా అక్రమంగా సంపాదించిన ఆస్తులను కాపాడుకోవడానికి అధికార పార్టీ కాంగ్రెస్ లోకి చేరుతున్నారు. ఒక పక్క బీఆర్ఎస్ పార్టీని వదిలేసి వెళ్తున్నప్పటికి ప్రభుత్వం మధ్యంతరంగా కూలుతుందని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్,

కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తుంది. అధికారాన్ని కోల్పోతమనే అభద్రతతో ప్రభుత్వాన్ని నిలబెట్టడానికి బీఆర్ఎస్ ఎంఎల్ఏలను పార్టీలోకి చేర్చుకోవాలని అధికార పార్టీ పిరాయింపులను ప్రోత్సహిస్తున్నది. దోపిడి పాలక పార్టీలు తమ దోపిడి ప్రయోజనాల కోసం నిసిగ్గుగా అప్రజాస్వామిక పద్ధతులను అనుసరిస్తున్నారు.

మావోయిస్టు పార్టీ ఎజెండాయే మా ఏజెండా అన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా భద్రత చట్టం పేరుతో రాజకీయాలపై, ప్రజా సంఘాలపై, ధర్నా చౌక్ పై, విప్లవ సంస్థలపై నిషేధం విధించి, ఉద్యమాలపై మావోయిస్టు ముద్ర వేసి పౌర సమాజంపై దాడులకు పూనుకుని ప్రజల ప్రజాస్వామిక హక్కులపై ఉక్కుపాదం మోపింది. బీఆర్ఎస్ నిరంకుశ పాలనలో నామ మాత్రపు ప్రజాస్వామ్యాన్ని కూడా హానికరంగా మార్చింది. అప్రజాస్వామిక పాలనను ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులంతా తానై నడిపిన కేసీఆర్ కుటుంబ పాలనను ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలను అమలు చేయడానికి కోట్లాది రూపాయల అప్పు చేసింది. అవే కాక ఎన్నికల ముందు భారీ మొత్తంలో భూములను అమ్మేసింది. తెలంగాణ ఏర్పడే నాటికి మిగులు బడ్జెట్ వుండడంతో తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందని ప్రజలు భ్రమించారు. కాని కాళేశ్వరం, పాలమూరు, రంగారెడ్డి, సీతారామ, మిషన్ భగీరథ వంటి మెగా ప్రాజెక్టుల పేరుతో బడ్జెటేతర రుణాలు తీసుకోవడం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా దిగజారింది. ఈ మెగా క్యాపిటల్ ప్రాజెక్టులను చేపట్టడానికి, వాటికి అవసరమైన వనరులను సమీకరించడానికి స్పెషల్ పర్పస్ వెహికల్స్(SPV)లను సృష్టించారు. బడ్జెట్ నిర్వహణ చట్ట సవరణలు చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే హామీల పరిమాణం రెవిన్యూ రాబడిలో 90శాతం నుండి 200 శాతానికి పెంచారు. బడ్జెటేతర (ఆఫ్ బడ్జెట్) రుణాలను పెద్ద యెత్తున సమీకరించబడడం, SPVలకు రాబడులు లేక పోవడం వల్ల ప్రభుత్వ హామీ రుణాలు బడ్జెట్ వనరుల నుండి ప్రభుత్వమే చెల్లింపు చేసింది. దీని వలన రాష్ట్ర రుణాల చెల్లింపులు పెరిగి అభివృద్ధి నిధులు తగ్గాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అనుసరించిన విధానాలతో రాష్ట్ర బడ్జెట్ మరియు బడ్జెటేతర రుణాల భారం ఎక్కువగా పెరిగి ఆర్థిక రంగంలో సంక్షోభం సృష్టించింది.

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుతో నీళ్ళు, నిధులు, నియమకాలు దక్కుతాయని ప్రజలు ఆకాంక్షించారు. కాని నీళ్ళు ప్రజలకు చేరలేదు. నిధులలో అవినీతి, అక్రమాలు జరిగి రాష్ట్రం అప్పుల పాలైంది. ఉద్యోగ నియమకాలు పూర్తి చేయలేదు. ప్రజలు ఆశించిన దానికి భిన్నంగా జరగడంతో ప్రజల్లో, నిరుద్యోగుల్లో అసంతృప్తి, ఆక్రోశం కట్టలు తెంచుకుంది. ఈ పది సంవత్సరాల కాలంలో బ్రాహ్మణీయ హిందుత్వ బీజేపీతో అంతర్గతంగా అంటకాగడం, అవినీతి, మెగా ప్రాజెక్టులు నిర్మాణంలో లోప బూయిష్టత, ధరణీ పోర్టల్ లో భూ అక్రమాలు, నిరుద్యోగ పెరుగుదల, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించక పోవడం, అప్పులు, వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడం, కార్మికుల సమస్యలను పరిష్కరించక పోవడం వంటి తదితర ప్రజా వ్యతిరేక అంశాలు బీఆర్ఎస్ ప్రభుత్వం పతనానికి కారణమయ్యాయి. ఉచిత విద్యుత్, రైతు బంధు, ఎన్నికల్లో నగదు, మద్యం పంపిణి ఏదీ బీఆర్ఎస్ ఓటమిని ఆపలేక పోయాయి.

మన పార్టీ ఇచ్చిన ఎన్నికల బహిష్కరణ పిలుపును అనుసరించి అనేక మంది విప్లవ ప్రజలు బూటకపు ఎన్నికలను బహిష్కరించారు. ప్రజా వ్యతిరేక విధానాలను నియంతృత్వంగా అమలు చేసినా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి, వ్యతిరేకత వలన కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓటుగా మారింది. దీనితో పాటు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫేస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలూ, అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఈ గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించడం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్యాన్ని అమలు చేస్తామని ప్రకటించడం వంటి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అనేక హామీలను నమ్మిన ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకొచ్చారు. కాని బీఆర్ఎస్ కు వచ్చిన ఓట్ల శాతంతో పోలిస్తే కాంగ్రెస్ కు కేవలం రెండున్నర శాతం ఓట్లు మాత్రమే ఎక్కువ పోలయ్యాయి. బీజేపీ మాత్రం ఎనిమిది సీట్లను గెలుచుకుని మూడో స్థానంలో నిలిచినప్పటికీ గతంతో పోలిస్తే బీజేపీకి ఓటింగ్ శాతం పెరిగింది. 2024లో జరిగిన 18వ లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ కు-8, బీజేపీకీ-8, ఎంఐఎంకు-1 పార్లమెంట్ సీట్లను దక్కించుకున్నాయి. బీఆర్ఎస్ కు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. బీజేపి తెలంగాణలో నిర్మాణ పరంగా గ్రామీణ ప్రాంతంలో విస్తరించడం, బీఆర్ఎస్ పార్టీ ఓట్లన్ని బీజేపీకి బదిలి కావడంతో ఎనిమిది సీట్లను దక్కించుకుని తరువాత కాలంలో తెలంగాణలో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ప్రత్యామ్నాయంగా నిలబడింది.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్ సౌకార్యాన్ని మాత్రమే అమలు చేస్తున్నారు. కాని వంద రోజుల్లో అన్ని గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించిన హామీలను అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచిన అమలు చేయడం లేదు. కౌలు రైతులకు రైతు భరోసా, 2 లక్షల పంట రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫేస్టోలో హామీలు ఇచ్చింది. కాని ఇంత వరకు ఏ హామీ అమలు కావడం లేదు. ఇప్పటి వరకు అమలులో వున్న రైతు బంధు కూడా ప్రజలకు ఇవ్వడం లేదు. ఉద్యోగుల వేతనాలు, సబ్సిడీలను పక్కన పెడితే ఆరు గ్యారంటీలకూ, ఇప్పటికే అమల్లో వున్న పథకాలకు నిధులను సర్దుబాటు చేయడం కష్టంగా మారిందని కాగ్(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదికలిచ్చింది. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితి లేకపోవడంతో ప్రజల్లో ప్రస్తుత ప్రభుత్వంపై అసంతృప్తి మొదలై ఉద్యమాలు చేపడుతున్నారు. నిరుద్యోగులు, జూనియర్ డాక్టర్లు, పారిశుద్ధ్య కార్మికులు, అంగన్ వాడీ వర్కర్లు తమ సమస్యలపై పోరాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనులను ప్రవేట్ సంస్థలకు అమ్మకానికి వ్యతిరేకంగా సింగరేణి కార్మికులు పోరాడుతున్నారు.

స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జనవరి 14వ తేదీ నుండి 19 వరకు జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశం కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండ్ కో టీము హాజరు అయి అదానితో, విదేశీ పారిశ్రామిక ప్రతినిధులతో నాలుగు రోజులు చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దేశీ, విదేశీ కార్పొరేట్లను పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు, అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని, వారి పెట్టుబడులకు ప్రాధాన్యత కల్పిస్తామని ఆహ్వానం పలికాడు. దీనితో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడడంతో పాటు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని ప్రజలను నమ్మించాలనుకుంటున్నారు. ఐటి, ఫార్మా, బయో, ఎరోస్పేస్, మాన్యుఫాక్చరింగ్, సర్వీస్ సెక్టార్లను దేశీ, విదేశీ కార్పొరేట్లకు కట్టపెట్టడానికి పెద్ద యెత్తున పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాడు. ప్రపంచ ఆర్థిక సదస్సులో ఎన్నడు లేని విధంగా రూ. 37,870 కోట్ల పెట్టుబడులను యంఓయులను కుదుర్చుకున్నారు. ఇందులో ఒక ఆదాని గ్రూపు వాటానే రూ.12,400కోట్ల పెట్టుబడి వుంది. విద్యుత్, డేటా సెంటర్, ఏరోస్పేస్, డిఫెన్స్, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ తదితర రంగాలలో ఆదాని గ్రూపు పెట్టుబడుటు పెడుతుంది. అందులో భాగంగానే విద్యుత్ సంస్థలు మోయలేని బకాయిలు, నష్టాల్లో వున్నాయనే పేరుతో దక్షిణ తెలంగాణ విద్యుత్ సంస్థ(TGSPDL ) పలు సర్కిళ్ళను ప్రవేట్ సంస్థలకు అప్పగించే యోచన ప్రభుత్వం చేస్తుంది. హైదరబాద్ జోన్ లో అధిక నష్టాల్లో వున్నాయనే పేరుతో దళారీ నిరంకుశ బడా పెట్టుబడిదారుడు అయిన ఆదానికి చెందిన సంస్థకు అప్పగిస్తున్నారు. ఇప్పటికే పాత బస్తీలో విద్యుత్ బకాయిల వసూళ్ళను ఆదాని సంస్థకు అప్పగించారు. అదే విధంగా విద్యుత్ భూగర్భ లైన్లు వేసే పని కూడా ఆదానికి అప్పగించారు. జిందాల్ రూ.9వేల కోట్లు, గోదీ ఇండియా సంస్థ రూ.8వేల కోట్లు, వెబ్ వర్క్ సంస్థ రూ.5200 కోట్లు పెట్టుబడులు పెడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామ్రాజ్యవాదులకు, దేశీయ, విదేశీ కార్పొరేట్లకు పెద్దయెత్తున పెట్టుబడులను ఆహ్వానించి, రాష్ట్రాన్ని దోచి పెట్టడంలో నేను ఒరిజనల్ నమ్మిన బంటునని చెపుకుంటూ వారికి భరోసానిస్తున్నాడు.

సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల దోపిడి ప్రయోజనాలకు అడ్డంకిగా మారిన భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ని నిర్మూలించడానికి కేంద్రంలో బిజేపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ఒక్కటై ఆపరేషన్ కగార్ ను కొనసాగిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను కలిసి మావోయిస్టు పార్టీని నిర్మూలించడానికి భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో కొండవాయి గ్రామంలో, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలో సీఆర్పీఎఫ్ జాయింట్ టాస్క్ ఫోర్స్ క్యాంపులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మావోయిస్టులు తెలంగాణ, చత్తీస్ గడ్ సరిహద్దుల్లో కర్రెగుట్టను ఆసరా చేసకుని ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసి తమ ప్రాబల్యం విస్తరణ ప్రయత్నం లో వున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వివరించి మావోయిస్టు అణిచివేతకు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు కావాలని కోరుతున్నారు. అదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలో కూడా జాయింట్ టాస్క్ ఫోర్స్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధికారంలోకి రాకముందు నక్సలైట్లు లేకపోవడం వల్లే రాష్ట్రాన్ని దోచుకుంటారని అన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాకా మావోయిస్టులను నిర్మూలించడానికి బ్రాహ్మణీయ హిందుత్వ బిజేపీతో చేతులు కలిపి సంయుక్త దాడులు కొనసాగిస్తున్నారు. ఏప్రిల్ 06వ తేదీన కర్రెగుట్టపై గ్రేహౌండ్స్ బలగాలను మోహరించి పిట్టపడా దాడి చేసి ముగ్గురి కామ్రేడ్స్ సాగర్, మణిరామ్, లక్ష్మణ్ లను కాల్చి చంపారు. ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యం అని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే పౌరహక్కుల సంఘాల కార్యకర్తలపై దాడులకు పూనుకున్నారు. ప్రజాస్వామికవాదులపై కొనసాగతున్న ఎన్ఐఏ దాడులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు కల్పించింది. అన్నిసెక్షన్ల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించమని పోరాడుతుంటే పోరాటాలకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకుంటుంది. ఆందోళనలు చేపడితే ఉద్యోగాల నుండి తొలగిస్తామని హెచ్చరిస్తున్నారు.

1. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా వ్యతిరేక విధానాలు చేపట్టి సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాలకు ఎర్ర తివాచి పరిచింది. ఫార్మా బయో, విద్యుత్, మ్యానుఫాక్చరింగ్, సర్వీస్ రంగాలను, ప్రాకృతిక వనరులను దోపిడి పాలక వర్గాలు తాకట్టుపెడుతున్నాయి. సింగరేణి బ్లాక్ లను అమ్మేస్తున్నారు. దీనితో నిరుద్యోగం మరింత పెరిగే అవకాశాలున్నాయి, కార్మికులను సింగరేణి నుండి గెంటి వేస్తారు. విద్యార్ధులను, నిరుద్యోగులను, కార్మికులను సంఘటితం చేస్తూ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలి.

2. దేశంలో అత్యంత ప్రమాదకర బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బిజెపీ, ఆర్ఎస్ఎస్ లు తెలంగాణలో నిర్మాణ పరంగా బలపడుతున్నాయి. ప్రజల మధ్య ఘర్షణలు సృష్టించి నరమేధం సృష్టించే అవకాశాలు వున్నాయి. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమాలలో ప్రజలను కదిలించాలి.

3. సింగరేణి బ్లాక్ లను ప్రవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక ఉద్యమాలు చేపట్టాలి.

4. ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడాలి.

5. మూడు నేర చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేపట్టాలి.

6. కగార్ ఆపరేషన్ దాడికి వ్యతిరేకంగా-ప్రజాస్వామిక శక్తులను, ప్రజలను కదిలించాలి. ▲

# సాధారణ జీవితం గడుపుతున్న మహ్మద్ హుస్సేన్ అక్రమ అరెస్టును ఖండించండి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

గత రెండు నెలల నుండి సికాస పునర్నిర్మాణం కోసం మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరియాలో మావోయిస్టు భావజాలాన్ని తీసుకెళ్తున్నారని కరపత్రాలు పంచుతున్నారనే పేరుతో మంచిర్యాల పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ అరెస్టు అయి పది సంవత్సరాల కిందట జైలు నుండి విడుదలై సాధారణ జీవితం గడుపుతున్న 73 సంవత్సరాల వయస్సున్న మహ్మద్ హుస్సేన్ ను కిడ్నాప్ చేసి ఆ తరువాత అరెస్టుగా చూపుతున్నారు. ఆర్కే-1మైన్ రోడ్డు ప్రాంతంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలతో మందమర్రి సీఐ, ఎస్ఐ పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి నల్లటి బ్యాగు భుజానికి వేసుకుని వెళ్తూ కనిపించగా అతనిని ఆపే ప్రయత్నం చేయగా అతడు అక్కడి నుండి పారిపోయే ప్రయత్నం చేశాడు. దానితో పారిపోతున్న వాన్ని పట్టుకుని చెక్ చేయగా బ్యాగులో డ్యాక్ మెంట్స్, కరపత్రాలు, పోస్టర్లు దొరికినట్లుగా అతనిని విచారించగా నేను మావోయిస్టునని చెపుకున్నట్లుగా ఒక కట్టు కథను సృష్టించారు. 73 సంవత్సరాల వృద్ధుడు పారిపోతుండడం. పది సంవత్సరాలుగా జమ్మికుంటలో సాధారణ జీవితం గడుపుతున్న మహ్మద్ హుస్సేన్ నేను మావోయిస్టుగా చెప్పుకోవడం అనేది ఏ ప్రజలు కూడా నమ్మని అబద్దాలతో కట్టు కథలుగా అల్లడం కేవలం ఫాసిస్టు పాలకులకు మాత్రమే సాధ్యం అవుతుంది.

జనవరి నెలలో స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశీయ. విదేశీ కార్పొరేట్లతో ఎన్నడూ లేని విధంగా రూ. 37,870 కోట్ల పెట్టుబడులను ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో ఒక అదాని గ్రూపు వాటానే రూ. 12,400 కోట్లు పెట్టుబడి ఉంది. విద్యుత్, డేటా సెంటర్, ఏరోస్పేస్, డిఫెన్స్, గ్రీన్ ఎనర్జీ తదితర రంగాలలో అదాని గ్రూపు పెట్టుబడులు పెడుతుంది. అందులో భాగంగానే దక్షిణ తెలంగాణ విద్యుత్ సంస్థ (TGSPDL) పలు సర్కిళ్ళను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇప్పటికే పాత బస్తీలో విద్యుత్ బకాయిల వసూళ్ళను ఆదాని సంస్థకు అప్పగించారు. విద్యుత్ భూగర్భ లైన్లు వేసే పని కూడా ఆదానికి అప్పగించారు. కార్పొరేట్లతో ఒప్పందాలు కుదుర్చుకున్న తరువాత ప్రజా వ్యతిరేక విధానాలు అమలు అవుతున్నాయి.



అందులో భాగంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్గత ఒప్పందం చేసుకుని సింగరేణి బ్లాక్ ల అమ్మకానికి సిద్ధమయ్యారు. దీనితో కార్మికులు సింగరేణి బ్లాక్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టారు. ఈ ఉద్యమాలను అణిచివేయడానికే నాయకత్వం వహిస్తున్న వారిపై మావోయిస్టుల ముద్ర వేసి అరెస్టులకు పూనుకుంటున్నారు. రాష్ట్రాన్ని సామ్రాజ్యవాదులకు, బడా కార్పొరేట్లకు తాకట్టు పెట్టడానికే వారితో ఒప్పందాలు కుదుర్చుకున్న రేవంత్ రెడ్డి సింగరేణి బొగ్గు బ్లాక్ లను ప్రైవేటీకరించడానికే ఉద్యమకారులను అరెస్టులు చేస్తున్నారు. ప్రభుత్వాలను ప్రశ్నించే వారిపై దాడులకు పూనుకుంటున్నారు. డీఎస్సీ ఉద్యోగాల కోసం పరీక్షలకు ప్రిపేర్ కావడానికి ఒక నెల పోస్టు ఫోన్ చేయమని ప్రభుత్వాన్ని కోరిన విద్యార్థులను అరెస్టు చేసి కేసులు పెట్టారు. దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరుపుతున్న మారణహోమాన్ని చూసి చలించిపోయి, ఈ నరమేధాన్ని ఆపమని, ఈ జల్, జంగల్, జమీన్ మాది అని స్ఫూర్తిని కలిపించే నాటకంలో ఐదు సంవత్సరాల వయస్సున్న పిల్లలు మానవత్వంతో ఆపరేషన్ కగార్ ఆపండని ప్లేకార్డులను ప్రదర్శిస్తూ తిరుగుతున్న దృష్యాలను ఎస్ఐబి పోలీసులు దొంగచాటున వీడియోలు చిత్రీకరించి చిన్న పిల్లలను కూడా వదలకుండా ఆ చిన్నారులను, వారి తల్లిదండ్రులను కిడ్నాప్ చేసి బెదిరింపులకు గురిచేసి వదిలేశారు. ఆ చిన్నారులకున్న మానవత్వం మన పాలకులకు లేదు. సామ్రాజ్యవాదుల, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాల కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఫాసిజాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంతో చేతులు కలిపి ఉద్యమకారులను, విప్లవకారులను అణిచివేయడానికి ఆపరేషన్ కగార్ ను తీవ్రతరం చేస్తున్నారు. మావోయిస్టులను నిర్మూలించడానికి అదనపు సాయుధ బలగాలు, నిధులు కావాలని, ప్రత్యేక టాస్క్ ఫోర్సు క్యాంపులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి గ్రామంలో, ములుగు జిల్లా, వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలో ఏర్పాటు చేయాలని, వామపక్ష తీవ్రవాద జిల్లాలుగా గతంలో

ఉండి తొలగించిన మూడు జిల్లాలను సెక్యూరిటీ రిలేటెడ్ ఎక్స్ పెండెచర్ (ఎస్ఆర్ఈ) స్టేటస్ ను తిరిగి కొనసాగించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను కలిసి ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి కోరారు.

ప్రజలారా కొద్ది మంది దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం పౌర సమాజంపై, ప్రజల ప్రజాస్వామిక హక్కులపై జరుగుతున్న పాశవిక దాడులను బుద్దిజీవులు, ప్రజాస్వామిక వాదులు, పౌరహక్కుల సంఘాలు, ప్రజాహితం కోరుతున్న వారందరు అక్రమ అరెస్టును ఖండించండి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి. ▲

# ఆదివాసీ ప్రజల పై కగార్ పేరుతో ప్రభుత్వం జరుపుతున్న దాడులను, విధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ సదస్సు, ర్యాలీ

ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో "ఆదివాసీ హక్కులు-కార్పొరేటీ కరణ-సంఘీభావ ఉద్యమాలు" అనే అంశంపై బాగ్ లింగం పల్లిలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు రోజులు జాతీయ సదస్సు జరిగింది.




ఆ సదస్సులో వక్తలు మాట్లాడుతూ అడవులను కాపాడుతున్న ఆదివాసులపై సైనిక బలగాలు జరుపుతున్న కాల్పుల్లో జనవరి నుండి ఇప్పటి వరకు ఆదివాసుల పిల్లలను, పెద్దలను, స్త్రీలను, పురుషులను చంపినారు. కగార్ పేరుతో ప్రభుత్వం చేస్తున్న విధ్వంసాన్ని నిలిపివేయాలని, ఆదివాసుల జీవించే హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం 2005 సల్వాజుడుం, ఆపరేషన్ గ్రీన్ హంట్, సమాదాన్, కగార్ పేర్ల తో ఆదివాసుల పై హింస కొనసాగుతున్నది. అటవీ ప్రాంతంలోని ఖనిజ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ కంపెనీ లను నిలిపివేయాలని, ప్రభుత్వం వైమానిక బాంబు దాడులతో ఆదివాసీలను పొట్టన పెట్టుకుంటున్నారని, ఏజెన్సీ ప్రాంతంలోని సాయుధ బలగాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఆదివాసీలకు రక్షణ కల్పించాలంటూ, ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలనే డిమాండ్లతో బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించారు. ఈ సదస్సు, ర్యాలీలో ఎంతో మంది ప్రజలు, రైతులు, కార్మికులు, మహిళలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, మేధావులు పాల్గొన్నారు.



# తెలంగాణ సిరుల మాగాణి సింగరేణి

## బొగ్గు గనుల ప్రైవేటీకరణ (వేలం)తో మరింతగా విధ్వంసం కాబోతున్నది

## ఈ విధ్వంసానికి వ్యతిరేకంగా పోరాడండి

తెలంగాణ సిరుల మాగాణి సింగరేణి. ఉత్తర తెలంగాణలోని గోదావరి, ప్రాణహిత నదుల నడుమ నాలుగు జిల్లాలలో బొగ్గు ఖనిజం నిక్షిప్తమై ఉన్న ప్రాంతమే సింగరేణి. నల్ల బంగారాన్ని అందించడమే కాకుండా, విద్యుత్ ఉత్పత్తి లో కూడా భాగస్వామిగా ఉన్నది. లక్షలాది కార్మికులకు ఉపాధిని కల్పిస్తూ, ఉత్పాదక రంగాల్లో ముందున్న అతిపెద్ద బొగ్గురంగ సంస్థ కోల్ ఇండియాలో భాగమే. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు కోల్ ఇండియాను అందులో భాగమైన సింగరేణిని వేలం పాట ద్వారా ప్రైవేటీకరించేందుకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో 1200 కోట్ల ఖర్చుతో నూతనంగా కనుగొన్న ఆరు బొగ్గు బ్లాక్ లను వేలం పాటలో అమ్మకానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

భారతప్రభుత్వ రంగ సంస్థలలోకి అతిపెద్ద బొగ్గు రంగ స్థంస కోల్ ఇండియా. 1971 సంవత్సరం నుండి 8 రాష్ట్రాలలో విస్తరించి ఉన్న బొగ్గు ఆధారిత పరిశ్రమలన్నింటికి  ఖనిజాన్ని అందిస్తున్నది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కోల్ ఇండియాకు ఘనమైన చరిత్ర ఉంది. 2013వ సంవత్సరం నుండి ఈ సంస్థకు సిఎస్ఆర్ ఎక్సలెన్స్ లీడర్షిప్ అవార్డు, బ్లూ డార్డ్ మోస్ట్ కేరింగ్ అవార్డులను భారత ప్రభుత్వం ప్రకటిస్తూ వచ్చింది. కోల్ ఇండియాలో ఉన్న సంస్థలలో సింగరేణి అత్యధిక ఎక్సలెన్స్ అవార్డులు తీసుకున్నది. నష్టాలు వస్తున్నాయనే సాకుతో కొత్తగా భూగర్భగనులకు అనుమతులు ఇవ్వడం లేదు. వేలంపాటలో బొగ్గు బ్లాకులను/గనులను దక్కించుకున్న కార్పొరేట్ సంస్థలకు 50 వేల కోట్ల రూపాయల ప్రోత్సాహాన్ని ఇచ్చి కోల్ ఇండియాను నిర్వీర్యం చేయాలని ప్రయత్నం చేస్తున్నది. దేశవ్యాప్తంగా 255 భూగర్భగనులు, 175 ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయి. భూగర్భ గనుల సంఖ్యను నానాటికి తగ్గిస్తూ, ఓపెన్ కాస్ట్ గనులకు అనుమతులిస్తూ, వాటిని ప్రైవేటీకరించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నది. గత 20 సంవత్సరాల నుండి సింగరేణి లో ఒక్క భూగర్భగనిని ప్రారంభించలేదు. బొగ్గు రంగ సంస్థలను స్వదేశీ-విదేశీ పెట్టుబడిదారీ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నది. అందులో భాగంగానే 44 కార్మిక చట్టాలను సవరించి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా చట్టాలను మార్పు చేసి పార్లమెంట్లో బిల్లు కూడా ప్రవేశపెట్టింది. తెలంగాణలో సింగరేణికి రావలసిన బొగ్గు బ్లాకులు సత్తుపల్లి, శ్రావణపల్లి, కోయగూడెం, కళ్యాణ్ ఖని తదితర బ్లాకులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేసింది. దీనికి నిరసనగా కార్మిక వర్గం తిరగబడి పోరాటం చేయడంతో తాత్కాలికంగా నిలుపుదల చేసింది.



నూతన ఆర్థిక సంస్కరణల వేగం పుంజుకున్నది. ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రభుత్వాలు సంరక్షకులుగా ఉండాలి. కానీ, యజమానులుగా భావించి దేశ విదేశీ సంస్థలకు వీటిని కారు చౌకగా కట్టబెడుతున్నారు. ఈ కారణంగా కార్మికులు రోడ్డున పడుతున్నారు. నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నది. గడిచిన 9 ఏళ్లలో ఒక్క బ్లాకు కూడా వేలం వేయలేదని, ...ఈ నెలాఖరులోగా వేలం నిర్వహించాలని, ఒకవేళ ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతే, తామే వేలం చేపడతామని కేంద్ర గనుల శాఖ స్పష్టం చేసింది. ఇందుకు తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వం వహించడం విషాదకరం. ఈ నేపథ్యంలో కార్మిక సంఘాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి వేలం పాటను నిలిపివేయాలని, సింగరేణిని రక్షించాలని రాజకీయాలకతీతంగా ఉద్యమ బాట చేపట్టారు. విదేశీ బొగ్గు సుంకాన్ని ఎత్తివేస్తూ, ప్రైవేట్ బొగ్గు సంస్థల యాజమాన్యాలకు తమ ఇష్టమైన ధరలకు బొగ్గును విక్రయించే అధికారం ఇవ్వడంతో కోల్ ఇండియా సంస్థ తన అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. సింగరేణిలో ఒకప్పుడు ఒక లక్షా పదహారు వేల మంది పనిచేస్తూ 24 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసేవారు. నేడు సుమారు 90 మిలియన్ టన్నుల ఉత్పత్తికి చేరింది. అంటే నాలుగు రెట్లు ఉత్పత్తి పెరిగినందుకు కార్మికుల సంఖ్య కూడా దరిదాపు 5 లక్షలకు పెరగాల్సి ఉంది. కానీ నూతన ఆర్థిక సంస్కరణల కారణంగా కార్మికుల సంఖ్య కేవలం 39 వేలకే పరిమితం కాగా, 28 వేలమంది ప్రైవేటు ఉద్యోగులు పనిచేస్తున్నారు.

సింగరాయపల్లి, ఇల్లెందు సమీప గ్రామం లో మొదటగా బొగ్గు ఖనిజం బయటపడ్డది. ఆరంభంలో ఉత్పత్తి ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఉండగా 23 డిసెంబర్ 1920 లో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. సింగరేణి బొగ్గు ఉత్పత్తి కే పరిమితం కాకుండా 1925 నుండి విద్యుత్పత్తిలో భాగమైంది. నేడు

రామగుండం, పాల్వంచ, జైపూర్, భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. 134 ఏళ్ళ చరిత్ర కలిగిన సింగరేణి ప్రైవేటీకరణ ఆత్మహత్య సదృశ్యమే కాగలదు. 1981 లో సింగరేణిలో 56 రోజులు జరిగిన చారిత్రాత్మక సమ్మె, భారతీయ రైల్వేలో 1974లో జరిగిన అతి పెద్ద కార్మికుల సమ్మె తర్వాత అతిపెద్ద కార్మిక వర్గ నిరసన ఇది. పలు సందర్భాల్లో బొగ్గు గనుల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని, కాంట్రాక్టర్ రద్దు చేయమని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించినా టెండర్లను రద్దు చేయలేదు.

బొగ్గు ఖనిజాన్ని పెద్ద మొత్తంలో తక్కువ కాలంలో కార్మికుల ప్రమేయం తగ్గించి, యంత్రాల ద్వారా వెలికి తీసేందుకు ఓపెన్ కాస్ట్ మైనింగ్ చేపడుతున్నారు. వీటి వలన ఆయా గ్రామ ప్రాంతాలలో వందల మీటర్ల లోతున తవ్వడం వల్ల గ్రామాలు బొందల గడ్డలుగా మారుతున్నాయి. మట్టి గుట్టలుగా ఏర్పడటం వల్ల పంటలు పండడం లేదు. భూములు కోల్పోవడం వల్ల పర్యావరణ విధ్వంసం జరుగుతున్నది. దుమ్ము, ధూళి, గాలి ప్రభావం వల్ల వాతావరణ కాలుష్యం పెరిగి శ్వాసకోశ సంబంధ వ్యాధులు వస్తున్నాయి. నిర్వాసిత సమస్య ప్రబలంగా పెరుగుతూ వస్తున్నది. మూలవాసులు ఆదివాసులు నివసిస్తున్న ప్రాంతాలు కావడం వల్ల పునరావాసం కూడా పెనుసవాలుగా మారుతుంది. అత్యధిక జనాభా గల దేశంలో ఉపాధి మార్గాలను అన్వేషించాల్సి పోయి, సింగరేణి లో యంత్రాల ద్వారా ఉత్పత్తి జరగడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి. నూతనంగా భూగర్భగనుల ద్వారా బొగ్గు ఉత్పత్తి జరిపితే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. అందుకే బహుళ జాతి కంపెనీలకు, విదేశీ కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే ప్రైవేటీకరణ విధానాలను ప్రజలు, కార్మిక సంఘాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి.



ఈ ప్రాంతాల నుండి వెలికి తీసిన ఖనిజాన్ని ఇక్కడి పరిశ్రమలకు గాని, అభివృద్ధి కానీ ఉపయోగపడాలి. కానీ దేశ, విదేశీ కార్పొరేట్ శక్తులు మాత్రమే లబ్ధి పొందుతున్నాయి. ఈ అభివృద్ధిలో ప్రజలకు భాగస్వామ్యం ఉండడం లేదు. ప్రజలు జీవించే హక్కు కూడా భంగం కలుగుతుంది. అందుకే అభివృద్ధిగా ప్రచారం జరుగుతున్న దీనిని బుద్ధి జీవులు విధ్వంసక అభివృద్ధిగా అభివర్ణిస్తున్నారు. విధ్వంసం ఎన్నటికీ అభివృద్ధి కాదు అని పాలకుల చర్యలను ప్రశ్నించే, నిరసించే ప్రజలపైన, రచయితల పైన, కార్మికుల పైన, కవుల పైన, మేధావుల పైన, బుద్ధి జీవుల పైన పాశవిక చట్టాలు విరుచుకు పడుతున్నాయి. పౌర, ప్రజాస్వామికవాదులు గొంతు విప్పాల్సిన సందర్భం ఇది. ఈ సందర్భంలో అన్ని ట్రేడ్ యూనియన్ కదలిరావడం శుభ పరిణామం.



తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి ఆరు బొగ్గు గనుల వేలం వేసే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. సింగరేణి ఆధ్వర్యంలో ఎన్నో పరిశోధనలు చేసి దాదాపు 1200 కోట్ల రూపాయలు పైగా ఖర్చు చేసి నూతనంగా కనుగొన్నటువంటి ఆరు బొగ్గు గనులను కార్పొరేట్ శక్తులకు, అంబానీలకు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుంది.

6 బొగ్గు బ్లాకు లను వేలం వేయడం కోసం కేంద్ర ప్రభుత్వం తప్పుడు నిర్ణయాన్ని బీజేపీ పార్టీ మానుకోవాలి. ఇప్పటికే దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు బహుళ జాతి కంపెనీలకు గుత్తాధిపత్యంగా అప్పజెప్పిన బీజేపీ పార్టీ గత 10 సంవత్సరాల పాలనలో సంపూర్ణంగా గుత్తాధిపత్యంగా అప్పజెప్పడం జరిగింది. అరకొరా మిగిలి ఉన్న బొగ్గు బ్లాక్ లను కూడా ఆదాని, అంబానీలకు వేలం పాట ద్వారా దేశ ప్రధాన నరేంద్ర మోడీ అప్పజెప్పడానికి కుట్ర చేస్తున్నాడు.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 6 బొగ్గు బ్లాక్ లను టెండర్ వేయుటకు సిద్ధమవుతున్నది. లోక్ సభ ఎన్నికలలో నా వల్ల దేశ ప్రజలకు ఎలాంటి హాని జరగదు అని మొసలి కన్నీరు కార్చిన నరేంద్ర మోడీ ఎన్నికల అనంతరం గత పది సంవత్సరాల పాలనైతే ఏ విధంగానైతే కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడిందో ఇప్పుడు కూడా అదే విధానాన్ని అవలంబిస్తుంది. తెలంగాణకు వెన్నుముక లాంటి సింగరేణి పరిశ్రమను కాపాడుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఉంది. భారతదేశ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిలో అతిపెద్ద సంస్థ బొగ్గు రంగ సంస్థ దీనినే కోల్ ఇండియా లిమిటెడ్ గా నామకరణం చేసి (సీఐఎల్) 1971వ సంవత్సరం నుండి ఇండియన్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో భారతదేశ బొగ్గు బొగ్గు ఆధారిత పరిశ్రమలకు బొగ్గు సరఫరా చేస్తూ

ప్రాణవాయువుగా పనిచేస్తుంది. దేశంలోని 8 రాష్ట్రాలలో బొగ్గు పరిశ్రమలు విస్తరించి ఉన్నాయి. బీజేపీ ప్రభుత్వం రాకముందు కోల్ ఇండియా వ్యాప్తంగా నాలుగు లక్షల మంది కార్మికులు ఆయా సంస్థలలో పనిచేస్తుండేవారు. బొగ్గు రంగ సంస్థలు కోల్ ఇండియా సంస్థకు గణనీయమైన చరిత్ర ఉంది. గత 2013 సంవత్సరం నందు కోలిండియాకు గ్లోబల్ సిఎస్ఆర్ ఎక్సిలెన్స్ లీడర్షిప్ అవార్డు మరియు బ్లూ డార్ట్ మోస్ట్ కేరింగ్ కంపెనీ అవార్డులు రావడం జరిగింది. ప్రపంచంలోనే తొమ్మిదవ అతిపెద్ద బొగ్గు రంగ సంస్థగా కోల్ ఇండియా ప్రఖ్యాతి పొందింది. కానీ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక నష్టాలు వస్తున్నాయనే నెపంతో కొత్త భూగర్భ గనులకు కోలిండియాలో ఉన్నటువంటి బొగ్గు రంగ సంస్థలకు ఒక్క అనుమతి కూడా కట్టబెట్టడానికి కుట్ర చేయడం జరిగింది. దీనికి కార్మిక చట్టాలు అడ్డంకిగా ఉన్నందున 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా విభజించి అందులో కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా చట్టాలను మార్చి పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది. అనంతరం ఒక ప్రయోగంగా తెలంగాణలోని సింగరేణికి రావలసిన బొగ్గు బ్లాకులు సత్తుపల్లి, శ్రావణపల్లి, కోయగూడెం, కళ్యాణ్ ఖని బ్లాకులను వేలం పాట ద్వారా ప్రవేట్ శక్తులకు అప్పగించడం జరిగింది. దీనిని కార్మికులంతా తిరగబడి పోరాటం చేసిన నేపథ్యంలో ప్రస్తుతం తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. వేలం పాటలో బొగ్గు గనులను దక్కించుకున్న కార్పొరేట్ శక్తులకు 50 వేల కోట్ల రూపాయలను చెల్లించి ప్రైవేట్ శక్తులను ప్రోత్సహించుటకు నిర్ణయం తీసుకోవడం కానీ లాభాలను తీసుకొచ్చిన కోల్ ఇండియా సంస్థలు మాత్రం నిర్వీర్యం చేయడం జరుగుతుంది. కోల్ ఇండియా వ్యాప్తంగా గతంలో మొత్తం 255 భూగర్భ గనులు, 175 ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నప్పటికీ మోడీ ప్రభుత్వం వచ్చాక భూగర్భ గనులు గణనీయంగా తగ్గించడమే కాకుండా ఓపెన్ కాస్ట్ గనులను అనుమతి ఇవ్వడం జరిగింది. దీని ద్వారా కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గించడం జరిగింది. ఓపెన్ కాస్టుల వలన ఉత్తర తెలంగాణ బొందల గడ్డలుగా అంతర్ధానం అయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా విదేశీ బొగ్గు సుంకాన్ని ఎత్తివేస్తూ మరియు ప్రైవేటు బొగ్గు సంస్థల యాజమాన్యాలకు తమ ఇష్టమైన ధరకు బొగ్గు విక్రయించేందుకు అనుమతి ఇవ్వడం అలాగే కోల్ ఇండియా సంస్థలకు బొగ్గు ధర నిర్ణయించే అధికారం లేకుండా చేయడం ఇట్లాంటి కార్మిక వ్యతిరేక విధానాలను బీజేపీ పరిపాలన అవలంబిస్తా ఉన్నది. ఇది అత్యంత ప్రమాదకరం దీన్ని అడ్డుకోవలసిన బాధ్యత కార్మిక సంఘాలపై మేధావులు, ప్రజాసంఘాలపై, ప్రజలపై ఆధారపడి ఉంది. కార్మిక వర్గం కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని బొగ్గు పరిశ్రమల వేలం పాటను రద్దు చేసేంతవరకు ఉమ్మడిగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు.

## సింగరేణి కార్మిక బిడ్డల్లారా మీ బంగారు భవిష్యత్తుకై మీ తల్లిదండ్రులు పోరాడుతున్నారు. వారి పోరాటంలో మీరు భాగస్వాములవ్వండి

మీ కోసం తమ రక్తాన్ని చెమటగా మార్చి భూగర్భంలోకి వెళ్లి నల్ల బంగారాన్ని వెలికి తీసి లోకానికీ వెలుగు పంచుతున్న మీ తల్లిదండ్రుల పోరాటంలో ముందు పీఠన నిలబడి పోరాటానికి నాయకత్వం వహించండి

ప్రియమైన కార్మిక బిడ్డల్లారా...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలు పన్నుతూ దేశ సంపదలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి దూకుడుగా దోపిడీ విధానాలను అమలు చేస్తున్నాయి. రాజ్యాంగంలోని చట్టాలను మార్పులు చేస్తున్నది. అందులో భాగంగానే సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు పూనుకున్నది. సింగరేణి ప్రైవేటీకరణతో మీ భవిష్యత్తు అంధకారం అవుతుంది. సింగరేణి కార్మికులకు ద్రోహం తలపెట్టి, కార్మికుల జీవితాలతో చలగాటం ఆడుతూ కార్మికులకు జీవిత భద్రత లేకుండా చేశాయి. లాభాల కోసం సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి పెంచడానికి శ్రద్ధ చూపుతూ కార్మికుల మనుగడపై శ్రద్ధ పెట్టకుండ నిర్లక్ష్యం చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చల విడిగా ఓపెన్ కాస్టుల తవ్వకాలకు అనుమతులు ఇచ్చింది. దీంతో ఏ గ్రామం ఎక్కడుందో ఈ రోజుకు కూడా గుర్తుపట్టలేని పరిస్థితి. ఆ గ్రామంలో పుట్టిన పిల్లలు తమది ఏ ఊరో చెప్పలేని దుస్థితి ఏర్పడింది. ఓపెన్ కాస్టులతో సింగరేణి ప్రాంతమంతా బొందల గడ్డగా మారిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ చర్యలతో, సింగరేణి కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ ద్వారా అక్కడ పుట్టి పెరిగిన మీరు పరాయి వ్యక్తులుగా బతకాల్సి వస్తుంది. ఉద్యోగాలు లేక జీవితాలు ఛిద్రమైపోతాయి. దోపిడీ పాలక వర్గాలు మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చి, వారసత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా కల్ల బొల్లి మాటలతో మోసం చేస్తున్నారు. మీ కోసం, మీ బంగారు భవిష్యత్తు కోసం మీ తల్లిదండ్రులు సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఈ పోరాటంలో ముందు భాగాన నిలబడి నడవాలి, నడిపించాలి. సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకణను రద్దు చేసేంత వరకు ఈ పోరాటానికీ మీరంతా నాయకత్వం వహించాలి.

సింగరేణి ని కాపాడుకుందాం-బంగారు భవిష్యత్తు నిర్మించుకుందాం. పోరాడితే పోయేదేమి లేదు-హక్కులు సాధించుకోవడం తప్ప. మనం న్యాయమైన పోరాటం చేస్తున్నాం. ఈ దుర్మార్గ ప్రభుత్వాలు మనపై అన్యాయమైన యుద్ధాన్ని ప్రకటిస్తున్నాయి. బానిసలాగా బ్రతికే కన్న-న్యాయమైన హక్కుల కోసం పోరాడడమే మిన్న. ▲

# నూతన నేర చట్టాలు నిలిపివేయాలి

గత లోక్ సభ చిట్టచివరి సమావేశాలలో అత్యంత నిర్లక్ష్యంగా ప్రజాస్వామిక పద్ధతిలో ఆమోదించిన మూడు నూతన చట్టాలు జూలై 1 నుంచి దేశమంతటా అమలులోకి వచ్చేలా బీజేపీ గట్టి చర్యలు తీసుకున్నది. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్ పీసీ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ అనే మూడు గత చట్టాల స్థానాన్ని భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినయం అనే ఈ మూడు చట్టాలు ఆక్రమించాయి. ఎలాంటి సన్నాహాలు, చర్చ, వాదనలు లేకుండానే మొత్తం న్యాయ వ్యవస్థ ప్రధాన మార్పులకు లోనుకావడం చూస్తే బుర్ర తిరిగే వ్యవహారం తప్ప మరొకటి కాదు.

బీజేపీ పని తీరుపైన విధానాలపైన ఓటర్లు తీర్పు ఇచ్చిన తర్వాత, పార్లమెంటులో మెజార్టీ రాకుండా పోయిన తర్వాత ఆ పార్టీలో ఏ మార్పు లేదని దీన్నిబట్టి స్పష్టమవుతుంది. హిందీలో మాత్రమే నామకరణం చేయబడిన ఈ మూడు చట్టాలపై లోక్ సభలో లోతైన చర్చ జరిగిందే లేదు. ఏదో మొక్కుబడి కోసం వాటిని సెలెక్ట్ కమిటీకి పంపి సభ ముందు పెట్టి క్షణాల మీద ఆమోదించేశారు. అసలు ఆ సమయంలో సభలో ప్రతిపక్ష సభ్యులు ఉండే అవకాశమే లేకుండా చేయబడింది. ఎందుకంటే వారిలో 148 మందిని సస్పెండ్ చేసినందున సభలో పాల్గొనే అవకాశం లేదు. న్యాయవ్యవస్థ అన్ని స్థాయిల్లోనూ ఉండే న్యాయవాద బృందాలు, సభ్యులు, ఆఖరుకు పోలీసులకు ఈ కొత్త చట్టాల గురించి పెద్దగా తెలియలేదు. అందువల్ల వాటి అమలు సహజంగానే వాటికి ఏ విధమైన వ్యాఖ్యానమివ్వాలి. అమలు చేయాలి అనే తీవ్రమైన సమస్యలు తెచ్చి పెడుతుంది. ఈ చట్టాలను అమలులోకి తేవడంతో పాటు దానికి సమాంతరంగా మరో నేర న్యాయవ్యవస్థ ఉనికిలోకి వస్తుంది.

ఏమంటే జూలై ఒకటవ తేదీకి ముందు ఏదైనా నేరం చేసిన ఒక వ్యక్తికి అప్పుడున్న విస్తారమైన నేర చట్టాల ప్రకారమే విచారించవలసి ఉంటుంది. అదే నేరం గనక జూలై 1 తర్వాత జరిగినట్టయితే సరికొత్త విస్తారమైన చట్టాల మేరకు విచారించవలసి వస్తుంది. అంటే దీని అర్థం ఏమంటే ఒక సమాంతర న్యాయవ్యవస్థ ఏర్పరచడం, ఒకే సమయంలో రెండు రకాల చట్టాలు అమలులోకి రావడం జరుగుతుందన్నమాట. దాంతో ఏ చట్టాన్ని వర్తింపచేయాలనే వివాదం రావడం సహజంగా జరుగుతుంది. ఉదాహరణకు గురైన వారు తమను పాత చట్టాల ప్రకారం విచారించాలని కోరవచ్చు. కానీ ప్రాసిక్యూషన్ వారిని కొత్త చట్టాల ప్రకారం విచారణకు పెట్టడానికి ప్రయత్నించవచ్చు. వాజ్యాలు చాలా సంక్లిష్టంగా మారిపోతాయి.

**మరో యాభై ఏళ్లు అస్పష్టత**

చట్టాలకు సుప్రీంకోర్టు భాష్యం చెబుతూ వచ్చింది. సీఆర్పీసీకి 1973లో చేసిన సవరణలు ఇప్పుడే కొంత నిశ్చిత రూపం సంతరించుకున్నాయి. ఈ కొత్త చట్టాలకు ఆ విధమైన స్థిరత్వం రావాలంటే మరో యాభై ఏళ్ళు పడుతుంది. దేశంలోని వేలాది మంది మేజిస్ట్రేట్లు ఈ కొత్త చట్టాలకు వేర్వేరు పద్ధతుల్లో తమవైన వ్యాఖ్యానాలు చేసినప్పుడు ఏది నిలబడుతుందో ఊహించుకోవచ్చు. ఈ రకరకాల వ్యాఖ్యానాలు, ఆలస్యాల వల్ల నిందితులు విపరీతమైన సమస్యలకు గురవ్వడం తథ్యం. ఆ నిందితులు గనక కస్టడీలో ఉండేట్టయితే అతడు లేక ఆమె సమస్యలు మరింత జటిలంగా పరిణమిస్తాయి. చట్టం నిర్దేశించే పద్ధతి వల్ల తప్ప మరే విధంగానూ ఒక పౌరుడి ప్రాణాలకు, స్వేచ్ఛకు ఆటంకం రాకూడదని 21వ అధికరణం హామీనిస్తుంది. కాని ఇక్కడ అసలు చట్టం ఏమిటి అన్నదే వివాదమైనప్పుడు దాన్ని అమలు చేయడం కూడా కష్టతరమవుతుంది. ఈ కొత్త చట్టాలు ఏం చెబుతున్నాయనే దానిపైనే అనిశ్చితిని, అస్పష్టతను తెచ్చిపెడతాయి. ఈ నూతన చట్టాలు వచ్చిన తర్వాత నేర కేసులు 30 శాతం ఎక్కువగా జాప్యం జరుగుతుందని సీనియర్ లాయర్లు చెబుతున్నారు. వేల మందికి, ప్రత్యేకంగా వనరులు లేని వారికి న్యాయం నిరాకరించబడటానికి ఇది దారి తీస్తుంది. అసలు కేసులు పెండింగ్ పై దీని ప్రభావం ఏమిటనేది లెక్కకట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నించిన దాఖలాలే కనిపించవు. ఎందుకంటే దాన్ని సర్కారు ఖాతరు చేయదల్చుకోలేదు. అనువాదం చేయడానికి, అమలు చేయడానికి సంబంధించిన సమస్యలు ఎలాగూ తప్పవు గనక అనివార్య చిక్కులుగా వదిలేయవచ్చు. కాని ఈ నూతన చట్టాలతో కొన్ని సెక్షన్లు అత్యంత నిరంకుశమైనవి, మరికొన్ని సెక్షన్లు న్యాయం అందించడంలో అవరోధాలు సృష్టించేవిగా ఉన్నాయి.

**పోలీసులకు నిరంకుశాధికారాలు**

న్యాయాన్ని చేరుకోవడంలో మొదటి అడుగు ఎఫ్ఐఆర్. ఈ కొత్త చట్టాల కింద మూడు నుంచి ఏడేళ్ల వరకూ జైలు శిక్ష పడే అవకాశమున్న ఏదైనా నేరానికి సంబంధించిన ఎఫ్ఐఆర్ 14 రోజుల వరకూ జాగు చేయొచ్చు. ఈ విషయానికి సంబంధించిన వివిధ కోణాలను అధ్యయనం చేయడంలో స్టేషన్ హౌస్ అధికారి ఆలోచనలు కొనసాగించవచ్చు. బాధితతులైన అతడు/ఆమె తమ ఫిర్యాదును ఉపసంహరించాలంటూ ఈ కాలంలో ఒత్తిడి తీసుకురావచ్చు. ఇది పోలీసులలోనూ అవినీతికి దారితీయొచ్చు. తమను తాము కాపాడుకోవడానికి రకరకాలైన పద్ధతులకు పాల్పడే అవకాశం అతడు/ఆమెకు లభించవచ్చు. ఈ కొత్త చట్టాలు తీసుకొచ్చిన మార్పుల వల్ల పేదలు, బలహీనులు న్యాయం పొందే హక్కుకు అత్యంత తీవ్రమైన హాని

కలుగుతుంది. వారిప్పటికే అనేక విధాల న్యాయం పొందే హక్కును ఉపయోగించుకోలేకపోతున్నారు. అలాగే ఈ కొత్త చట్టాల ప్రకారం పోలీసులు గత చట్టంలో పేర్కొన్న 15 రోజుల కాల పరిమితిని మించి అధికకాలం పాటు రిమాండ్ లో ఉండాలని కోరవచ్చు. తరచూ నేరాలు చేసేవాళ్లకు (ఇదో కొత్తతరహా విభజన) ఈ కొత్త చట్టం ప్రకారం సంకెళ్లు కూడా వేయొచ్చు, పేదలు, బలహీనులకూ, అణచివేయబడిన వారికి, ప్రభుత్వ ప్రయోజనాలకు హాని కలిగించేవారుగా పోలీసులు భావించే వాళ్ళకు న్యాయాన్ని నిరాకరించే అధికారం మరింత పెరుగుతున్నది.

***124ఎ మరింత తీవ్రరూపంలో***

ఈ నూతన చట్టాలలో అత్యంత ప్రమాదకరమైన మరో అంశమేమంటే 124 ఎ మరో రూపంలో ప్రత్యక్షం కావడం, రాజద్రోహాన్ని నిర్వచించే ఐపీసీ 124 ఎ సెక్షన్ ను సుప్రీం కోర్టు ఇప్పటికే కొట్టివేసింది. కానీ భారతీయ న్యాయసంహితలో 152 వ సెక్షన్ మళ్లీ ప్రత్యక్షమవుతోంది. ఇంతకు ముందటి మూల చట్టం 124 ఎ లో లేని విధంగా ఇందులో భారత సార్వభౌమత్వం, సమగ్రత అనే ప్రస్తావనలు అదనంగ చేర్చబడ్డాయి. సీనియర్ లాయర్లు చెప్పే ప్రకారం చట్టంలో ఇది వరకు లేని 'జాతి వ్యతిరేక చర్య' అనే అంశం కొత్తగా జొప్పించబడింది. సహజంగానే ఇది వాక్ స్వాతంత్ర్యాన్ని భావ వ్యక్తీకరణను అసమ్మతి హక్కును తీవ్రస్థాయిలో దెబ్బ తీస్తుంది. వాటికి వ్యతిరేకంగా పనిచేస్తుంది. ఈ కొత్త చట్టాలు తీసుకురాక ముందే ఈ ప్రభుత్వం అసమ్మతిదారుల పట్ల వ్యవహరించిన తీరు చాలా దూకుడుగా అన్యాయంగా ఉండింది. ఇక ఈ కొత్త చట్టాలతో పరిస్థితి ఇంకా దిగజారుతుంది. అంతేగాక ప్రస్తుతం ఉపా చట్టం కింద ఉన్న అనేక నేరాలను ఈ కొత్త నేరచట్టంలో పొందుపరిచారు. అంటే నిందితుడు వాస్తవంలో కొత్తనేర చట్టంలో ఉపా కింద ఎన్ఐఏ, కొత్త నేర చట్టం కింద పోలీసులు పెట్టే రెండు రకాల చార్జీషీట్లు ఎదుర్కొనవలసి ఉంటుంది. చివరకు ఒకే శిక్ష విధించినా ఈ మొత్తం ప్రక్రియే తీవ్ర శిక్షలా నడుస్తుంది. పైగా ఉపా కింద దర్యాప్తు చేసేది స్థానిక పోలీసు కన్నా పై స్థాయి అధికారి కాగా కొత్త చట్టంలో మామూలు పోలీసు స్టేషన్ కే టెర్రరిజంపై దర్యాప్తు చేసే హక్కు ఉంటుంది. ఉపా కింద విచారణ జరిపేందుకు ప్రభుత్వ అనుమతి అవసరం. కాగా కొత్త చట్టంలో ఒక సాధారణ పోలీసు అధికారి ఎవరినైనా టెర్రరిజం పేరిట దర్యాప్తు జరిపే అధికారం పొందడం ఇంకా ఆందోళన కలిగించే విషయం.

**నిలిపే వరకూ పోరాటం**

ఈ నూతన చట్టాలపై గట్టిగా పోరాడాల్సి ఉంది. దేశ వ్యాపితంగా న్యాయవాద సంఘాలు నిరసనలు, కోర్టుల బహిష్కరణకు సన్నాహాలు చేస్తున్నాయి. సుప్రీంకోర్టును ఉద్దేశించి పిటిషన్లపై వేలాది మంది సంతకాలు చేసి పంపారు. ఈ చట్టాల గురించిన సమాచారం మరింత విస్తృతంగా తెలిసే కొద్దీ నిరసనలూ వ్యతిరేకత పెరుగుతూనే ఉంటాయి. ప్రజాభిప్రాయం నిర్మించడం ద్వారా ఎన్డీఏ సర్కారుపై ఒత్తిడి తెచ్చి ఈ కొత్త చట్టాల అమలును నిలుపు చేయవలసిన పరిస్థితి తీసుకురావాలి. వాటిని తాజాగా మరోసారి సమీక్షించాలి. ఎందుకంటే ఈ చట్టాలు దేశంలోని పౌరులందరి జీవితాలకూ స్వేచ్ఛకు ప్రమాదకరంగా పరిణమించనున్నాయి. వాటిని ఇప్పుడున్న రూపంలో ఆమోదించే ప్రసక్తే ఉండకూడదు. ▲



సి ద్ధాం త వ్యా సం

# జన సామాన్యపు సంక్షేమాన్ని పట్టించుకోండి, పని పద్ధతుల పట్ల శ్రద్ధ చూపండి



(జనవరి 27, 1934 లో కియాంగ్సీ రాష్ట్రంలోని జుయ్ చిన్ లో జరిగిన కార్మిక, కర్షక ప్రతినిధుల రెండవ జాతీయ కాంగ్రెసులో కామ్రేడ్ మావోసేటుంగ్ చేసిన ముగింపు ఉపన్యాసంలో ఇది ఒక భాగం.)

**చర్చలలో రెండు ప్రశ్నలను నొక్కి వక్కాణించడంలో కామ్రేడ్స్ విఫలులయ్యారు. వాటిని తడమాలని నేననుకుంటున్నాను.**

**మొదటిది, ప్రజానీకపు సంక్షేమానికి సంబంధించినది**

ప్రస్తుతం మన ప్రధాన కర్తవ్యం విప్లవ యుద్ధంలో పాల్గొనడానికి విశాల జన సామాన్యాన్ని సమీకరించడమూ, అటువంటి యుద్ధం ద్వారా సామ్రాజ్యవాదాన్నీ కొమింటాంగ్ నూ కూలదోయడమూ, దేశమంతటా విప్లవాన్ని వ్యాపింపజేయడమూ, చైనా నుండి సామ్రాజ్యవాదాన్ని తరిమి వేయడము. ఈ కేంద్ర కర్తవ్యానికి తగినంత ప్రాధాన్యతను ఇవ్వని ఎవరైనా మంచి విప్లవకర కేడరుకారు. మన కామ్రేడ్స్ ఈ కేంద్ర కర్తవ్యాన్ని నిజంగానే అవగాహన చేసుకున్నట్టయితే, ఎంత వ్యయప్రయాసలకోర్చి అయినా విప్లవాన్ని దేశమంతటా వ్యాపింపజేయాలని అర్థం చేసుకున్నట్టయితే, అప్పుడిక విశాల ప్రజానీకం యొక్క తక్షణ ప్రయోజనాలను, అంటే, వారి సంక్షేమాన్ని ఏ విధంగానూ తక్కువ అంచనా వేయరాదు, నిర్లక్ష్యం చేయరాదు. విప్లవయుద్ధం ప్రజాయుద్ధమే గనుక, ప్రజలను సమీకరించడమూ వారిపై ఆధారపడడం ద్వారా మాత్రమే ఆ యుద్ధం కొనసాగించగలం.

యుద్ధం చేయడానికి మనం ప్రజాసమీకరణ మాత్రమే చేసి, వేరేమీ చేయనట్టయితే, శత్రువును ఓడించడంలో విజయం పొందగలమా? పొందలేము. మనం గెలువదలుచుకుంటే మనం ఇంకా చాలా చేయాలి. భూమి కోసం రైతుల పోరాటాన్ని నడిపి వారికి భూమి పంచి ఇవ్వాలి, వారి శ్రామికోత్సాహాన్ని పెంపొందించి వ్యవసాయోత్పత్తులను పెంచాలి. కార్మికుల ప్రయోజనాలను కాపాడాలి, సహకార సంఘాలు నెలకొల్పాలి, బయటి ప్రాంతాల్లో వర్తకాన్ని అభివృద్ధి చేయాలి. ప్రజానీకాన్ని ఎదుర్కొనే సమస్యలు — కూడు, గుడ్డ, ఇల్లు, వంటచెరకు, బియ్యం, నూనె, ఉప్పు, రోగాలు, పరిశుభ్రత, పెళ్లి — అన్నీ పరిష్కరించాలి. ఒక్క మాటలో జనసామాన్యపు రోజువారీ సమస్యలన్నిటి పట్ల మనం శ్రద్ధచూపాలి. మనం ఈ సమస్యలను పట్టించుకొని, పరిష్కరించి జనసామాన్యపు అవసరాలు తీర్చితే మనం నిజంగా ప్రజా సంక్షేమ నిర్మాతలం కాగలుగుతాం. వారు నిజంగా మన చుట్టూ సమీకృతులై మనకు ఆత్మీయంగా మద్దతునిస్తారు. కామ్రేడ్స్, అప్పుడు మనం వారిని విప్లవయుద్ధంలో పాల్గొనేలాగా ఉత్తేజపరచగలమా? అవును, తప్పక అలా చేయగలం.

మన కామ్రేడ్స్ కొందరిలో కనిపించిన ధోరణులు ఇదిగో ఇలా వుంటాయి.

వారు ఎంతసేపూ ఎర్రసైన్యాన్ని విస్తృతపరచడం గురించీ, రవాణా దళాలను పెంచడం గురించీ, భూమి పన్ను వసూలు, బాండ్ల అమ్మకం గురించి మాత్రమే మాట్లాడుతారు. మిగతా విషయాలను చర్చించరు. వాటి గురించి పని చేయరు, అసలు వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తారు. ఉదాహరణకు, ఒకప్పుడు టింగ్ చౌ మున్సిపల్ ప్రభుత్వం కేవలం ఎర్రసైన్య విస్తరణ, రవాణా దళాల విస్తరణ గురించి మాత్రమే పట్టించుకుని ప్రజల క్షేమం గురించి కనీసమైన శ్రద్ధకూడా చూపలేదు. అచ్చటి ప్రజలకు వంటచెరకు లేదు, పెట్టుబడిదారులు దొంగతనంగా నిల్వ చేస్తున్నందువల్ల ఉప్పు అమ్మటం లేదు, కొందరికి వుండడానికి ఇళ్లు లేవు. బియ్యం కొరత, దొరికినా చాలా ప్రియం. టింగ్ చౌ నగరంలో జనసామాన్యం రోజూ ఎదుర్కొనే సమస్యలు ఇవి. వీటి పరిష్కరించుకోవడంలో సాయపడతామని ఆతృతగా మనవైపు చూశారు. కాని టింగ్ చౌ మునిసిపల్ ప్రభుత్వం ఈ సమస్యలు వేటినీ చర్చించనైనా లేదు. నూతన కార్మిక, కర్షక ప్రతినిధుల సమితి ఎన్నుకోబడిన తర్వాత, మొదటి కొద్ది సమావేశాలూ ఆ విధంగా కేవలం ఎర్రసైన్యం విస్తరణనూ, రవాణా దళాలను పెంచడం గురించీ మాత్రమే చర్చించి, ప్రజాస్వామ్యపు క్షేమం గురించి పట్టించుకోకపోవడం వల్ల వందమందికి పైగా ప్రతినిధులు సమావేశాలకు హాజరవడానికే ఇష్టపడలేదు, దాంతో సమితి సమావేశాలు జరపడమే అసాధ్యమైపోయింది. తత్ఫలితంగా ఎర్రసైన్య విస్తరణ, రవాణా దళాల సమీకరణలో కూడా సాధించిందేమీ లేదు. ఇది ఒకరకం పరిస్థితి.

కామ్రేడ్స్, రెండు నమూనా పట్టణాలను గురించి మీకు ఇచ్చిన కరపత్రాలు చదివే వుంటారు. అక్కడ పరిస్థితి పూర్తిగా భిన్నమైంది. కియాంగ్సీలోని చాంగ్కాంగ్ పట్నం నుండీ, ఫ్యూకెయిన్ లోని షాయ్ సి పట్నం నుండీ ఎంత ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఎర్రసైన్యంలో చేరారో తెలుసా. చాంగ్కాంగ్లో యువతీ యువకుల్లో 80 శాతమూ, షాయ్ సి పట్నంలో 88 శాతమూ ఎర్రసైన్యంలో చేరారు. బాండ్ల అమ్మకం కూడా పెద్దఎత్తునే జరిగింది. 1500 మంది ప్రజలున్న చాంగ్ కాంగ్ లో 4, 5 వేల యువాన్ల బాండ్లు అమ్ముడయాయి. ఇతర రంగాల్లో కూడా చాలా పని జరిగింది. దీనికి కారణం ఏమిటి? కొద్ది ఉదాహరణలు చూస్తే విషయం స్పష్టమవుతుంది. చాంగ్ కాంగ్ లో ఒక బీదరైతు ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించి ఒకటిన్నర గదులు నాశనమైనప్పుడు, అతని సహాయార్థం చందాలు ఇవ్వమని పట్టణ ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఇంకొకసారి, ముగ్గురు వ్యక్తులు పస్తులుండి మాడుతూ వుంటే, పట్టణ ప్రభుత్వమూ, పరస్పర సహాయక సంఘమూ వారికి వెంటనే బియ్యం ఇచ్చాయి. కిందటి వేసవిలో ఆహార కొరత సంభవించినప్పుడు, పట్టణ ప్రభుత్వం రెండువందల లీలకు పైగా దూరాన వున్న కుంగ్ లు కౌంటీ నుండి ప్రజల సహాయం కొరకు బియ్యం తెచ్చింది. ఇదే పద్ధతుల్లో షాయ్ సీ పట్నంలో కూడా అద్భుతంగా పని చేశారు. అటువంటి పట్టణ ప్రభుత్వాలు నిజమైన నమూనాలు. బ్యూరాక్రటిక్ పద్ధతి నాయకత్వం గల టింగ్ చౌ మున్సిపల్ ప్రభుత్వం కంటె అవి పూర్తిగా భిన్నమైనవి. మనం చుంగ్ కాంగ్, షాయ్ సీ పట్టణాల నుండి నేర్చుకోవాలి. టింగ్ చౌ నగరంలో వుంటున్న వారిలాంటి బ్యూరాక్రటిక్ నాయకుల్ని వ్యతిరేకించాలి.

మనం ప్రజల యోగ క్షేమాలను చాలా శ్రద్ధగా పట్టించుకోవాలి, భూమి, శ్రమకు సంబంధించిన సమస్యల నుండి వంటచెరకు, బియ్యం, నూనె, ఉప్పు మొదలైన సమస్యల వరకూ అన్నిటికీ మనం అత్యంత శ్రద్ధ చూపాలన్నదే నేను ఈ సభకు గట్టిగా చెప్పే సలహా. స్త్రీలు దున్నడమూ, నొల్ల తొలడమూ నేర్చుకోవాలనుకుంటున్నారు. వారికవి ఎవరు నేర్పాలి? పిల్లలు, స్కూలుకు వెళ్లాలనుకుంటున్నారు. మనం ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేశామా? అక్కడ కర్రవంతెన చాలా ఇరుకుగా వుంది. జనం దాని మీంచి పడిపోవచ్చు. అది మనం మరమ్మతు చేయవద్దా? చాలామంది కురుపులు ఇతర జబ్బులతో బాధపడుతున్నారు. దాని గురించి మనం ఏం చేయ్యబోతున్నాం? ప్రజల క్షేమానికి సంబంధించిన అటువంటి సమస్యలన్నీ మన ఎజెండాలోకి తీసుకోవాలి. వాటిని చర్చించి, నిర్ణయాలు చేసి, వాటిని అమలు చేసి, ఫలితాలు ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. మనం జన సామాన్యపు ప్రయోజనాలకే ప్రతినిధులమని, మన బతుకులు వారి బతుకులతో సన్నిహితంగా ముడిపడి వున్నాయనీ మనం ప్రజలను ఒప్పించాలి. ఈ విషయాల నుంచి ప్రారంభించి, వారి ముందు మనం వుంచిన ఉన్నత కర్తవ్యాలు – విప్లవ యుద్ధ కర్తవ్యాలు – అవగాహన చేసుకునేలా వారికి మనం సహాయపడాలి. తద్వారా వారు విప్లవాన్ని సమర్థించి, దానిని దేశవ్యాప్తంగా విస్తరింపజేసి, మన రాజకీయ నినాదాలనందుకొని విప్లవ విజయం కొరకు చివరకంటా పోరాడగలరు. చాంగ్ కాంగ్ లో జనం ''కమ్యూనిస్టు పార్టీ నిజంగా చాలా మంచిది. మా తరుపున అన్ని విషయాలూ అదే ముందు ఆలోచిస్తుంది'' అంటారు. చాంగ్ కాంగ్ లోని కామ్రేడ్స్ మనందరికీ మంచి ఉదాహరణ. వారు ఎంత మెచ్చదగిన వాళ్లు, విశాల జనసామాన్యం యొక్క నిజమైన అభిమానం చూరగొన్నారు. యుద్ధ సమీకరణకు వారిచ్చిన పిలుపును జనం బలపరిచారు. మనం జనం మద్దతును సంపాదించాలనుకుంటే వారు తమ శక్తినంతా యుద్ధరంగానికి అర్పించాలని అనుకుంటే, మనం వారితోనే వుండాలి. వారి చొరవను, ఉత్సాహాన్ని పెంచాలి. వారి క్షేమం గురించి పట్టించుకొని, నిజాయితీతో శ్రద్ధగా వారి ప్రయోజనాల కోసం, పని చేసి వారి దైనందిన సమస్యలనూ ఉత్పత్తి సమస్యలనూ పరిష్కరించుకోవాలి. అలాగైతే ప్రజలు తప్పకుండా మనకు మద్దతునిస్తారు. విప్లవాన్ని వారు తమ మహత్తర నినాదంగాను, తమ జీవితంగానూ భావిస్తారు. ఎర్ర ప్రాంతాలపై కొమింటాంగ్ దాడి సంభవిస్తే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారు కొమింటాంగ్ తో పోరాడతారు. ఇందులో సందేహం లేదు. ఎందుకంటే శత్రువు యొక్క మొదటి, రెండు, మూడు, నాలుగు 'చుట్టుముట్టి మట్టుపెట్టే' దాడులను మనం ధ్వంసం చేయలేదా?

కొమింటాంగ్ ఇప్పుడు బ్లాక్ హౌస్ యుద్ధతంత్రాన్ని అనుసరిస్తుంది. అవే ఏవో ఉక్కు కోటలు అయినట్టుగా ఆ 'తాబేటి–డొప్ప'ల్ని పిచ్చెత్తినట్లు నిర్మిస్తుంది. కామ్రేడ్స్ అవి నిజంగా ఉక్కుకోటలేనా? ఎంతమాత్రం కావు. వేలాది యేళ్లుగా వున్న భూస్వామ్య చక్రవర్తుల భవనాలు గుర్తుకు తెచ్చుకోండి, ఆ గోడలూ కందకాలతో అవి బలమైన కట్టడాలు కావా? కాని ప్రజలు విజృంభించేసరికి అవి ఒక్కొక్కటే కూలిపోయాయి. రష్యా జారు ప్రపంచంలో అత్యంత క్రూరమైన పాలకుల్లో ఒకడు. అయినా అక్కడ కార్మికవర్గమూ, రైతాంగమూ విప్లవం లేవదీసేటప్పటికి అతడి గతి ఏమైంది? నాశనం కాలేదా? అతడి ఉక్కుకోటలో? అవన్నీ కూలిపోలేదా? కామ్రేడ్స్ నిజమైన ఉక్కుకోట ఏది? అది ప్రజలే, విప్లవాన్ని నిజంగా నిజాయితీగా బలపరిచే లక్షల, కోట్లాది ప్రజలే నిజమైన ఉక్కుకోట. ఆ ఉక్కుకోటను ఏ శక్తీ బద్దలుకొట్టలేదు. ఏ శక్తీ, అదెంతటిదైనా సరే దాన్నేం చేయలేదు. ప్రతీఘాత విప్లవం మనల్ని నాశనం చేయలేదు. తద్వ్యతిరేకంగా, మనమే దాన్ని నాశనం చేస్తాం. విప్లవ ప్రభుత్వం చుట్టూ లక్షలాది ప్రజల్ని సమీకరిస్తూ విప్లవ యుద్ధాన్ని విస్తృతపరచి మనమే ప్రతీఘాతు విప్లవాన్నంతటినీ తప్పనిసరిగా తుడిచి పెట్టి యావత్తు చైనాను వశం చేసుకుంటాం.

**రెండో ప్రశ్న, మన పని పద్ధతులకు సంబంధించినది**

మనం విప్లవ యుద్ధానికి నాయకులం, నిర్మాతలం కావడంతో పాటు, ప్రజా జీవితానికి సైతం నాయకులం, నిర్మాతలం కూడా. విప్లవ యుద్ధాన్ని సంఘటితం జేయడమూ, ప్రజల జీవితాలను మెరుగుపరచడమూ, మన ముందున్న రెండు బృహత్తర కర్తవ్యాలు. ఈ విషయంలో మనం ఎదుర్కొనే తీవ్ర సమస్య. మన పని పద్ధతుల గురించి, మనం కర్తవ్యాలను ఏర్పరచుకోగానే సరికాదు, వాటిని నిర్వహించే పద్ధతుల సమస్యను కూడా మనం పరిష్కరించుకోవాలి. ఒక నదిని దాటడం మన కర్తవ్యం అయితే, ఒక నావగాని, వంతెనగాని లేకుండా నది దాటలేం. మరి నావ, లేక వంతెన సమస్యను పరిష్కరించకుండా నదిని దాటడం గురించి మాట్లాడ్డం దండగ. పద్ధతి ప్రకారం సమస్యను పరిష్కరించకుండా కర్తవ్యం గురించి మాట్లాడ్డం నిష్ప్రయోజనం. ఎర్రసైన్యాన్ని విస్తృతపరచే కృషికి నాయకత్వం సమకూర్చడానికి శ్రద్ధ వహించకుండా, మన పద్ధతుల పట్ల అప్రమత్తమైన జాగ్రత్త చూపకుండా, ''ఎర్రసైన్యాన్ని విస్తరించండి'' అనే మాట వెయ్యిసార్లు వల్లించినా మనం విజయం సాధించలేం. అలాగే, బ్యూరాక్రాటిక్ (పెత్తందారీ) పద్ధతులపై పోరాడకుండా, ఆచరణాత్మకమైన ఖచ్చితమైన పద్ధతులను అనుసరించకుండా, ఆజ్ఞాపించే పద్ధతిని విడనాడి ఓపిగ్గా నచ్చజెప్పే పద్ధతిని అమలు చేయకుండా, ఆజ్ఞాపించే పద్ధతిని విడనాడి ఓపిగ్గా నచ్చజెప్పే పద్ధతిని అమలు చేయకుండా, వాటిని నిర్వహించే పద్ధతులను ఏర్పరచుకోకుండా కేవలం కర్తవ్యాలను నిర్దేశించుకోవడం మాత్రమే చేస్తే, మనం ఏ ఇతర రంగాల్లోను కూడా — ఉదాహరణకు భూమి పంపకాన్ని తనిఖీ చేయడంలోగాని ఆర్థిక నిర్మాణంలోగాని, విద్యా సాంస్కృతిక రంగాల్లోగాని, కొత్త ప్రాంతాలు, సరిహద్దుకావలి జిల్లాల్లో మన కృషిలో గాని — ఎందులోనూ మన కర్తవ్యాలను సాధించలేము.

షింగుకువోలో కామ్రేడ్స్ ఒకటోరకంగా పని చేశారు. వారు నమూనా కార్యకర్తలుగా అభినందనీయులు. అలాగే ఆగ్నేయ కియాంగ్సీలోని కామ్రేడ్స్ కూడా చాలా బాగా పని చేశారు. వారు కూడా నమూనా కార్యకర్తలే. ప్రజల సంక్షేమ సమస్యను విప్లవ యుద్ధ సమస్యతో ముడిపెట్టడం ద్వారా ఈ రెండు ప్రాంతాల కామ్రేడ్లు విప్లవాత్మక పని పద్ధతుల సమస్యను, విప్లవ కర్తవ్యాల సాధన సమస్యనూ రెంటినీ ఏకకాలంలో పరిష్కరిస్తున్నారు. వారు చాలా చైతన్యవంతంగా పని చేస్తూ, సమస్యలను అత్యంత అప్రమత్తంగా పరిష్కరిస్తూ వారి విప్లవ బాధ్యతలను నిజాయితీగా శ్రద్ధగా నిర్వహిస్తున్నారు. వారు విప్లవ యుద్ధానికీ, ప్రజా సంక్షేమానికీ, రెంటికి కూడా మంచి నిర్మాతలూ, నాయకులూను. షాంఘై కౌంటీలలో కొన్ని ప్రాంతాలు, ఫ్యూకెయిన్ రాష్ట్రంలోని చాంగ్ టింగ్, యంగ్ టంగ్, దక్షిణ కియాంగ్ రాష్ట్రంలోని సికియాంగ్, ఇతర ప్రదేశాలు, చాలింగ్ కౌంటీలలోని కొన్ని భాగాలు, హూనాన్-కియాంగ్సీ సరిహద్దు ప్రాంతాల్లోని యాంగ్సిన్ కౌంటీలో కొన్ని భాగాలు. కియాంగ్సీలోని అనేక ఇతర కౌంటీల్లోని జిల్లాలు, పట్టణాలు, కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్షపాలన కింద వుంటున్న జుయ్ చిన్ కౌంటీ — ఇలా అనేక ఇతర ప్రాంతాల్లో కూడా కామ్రేడ్స్ వారి పనిలో ప్రగతి సాధించి అభినందనపాత్రులయ్యారు.

మన నాయకత్వాన వున్న ప్రాంతాలన్నిటా, ప్రజల నుండి వచ్చిన వారు నిస్సందేహంగా చాలా చురుకైన కేడర్లు, గొప్ప కామ్రేడ్స్ వున్నారు. మన కృషి బలహీనంగా వున్నచోట్ల, ఇంకా బాగా పని చేయలేకపోతున్న కామ్రేడ్స్ కి సహాయపడవలసిన బాధ్యత వీరికున్నది. మనం గొప్ప విప్లవయుద్ధం మధ్యలో వున్నాం. శత్రువు పెద్దఎత్తున సాగిస్తున్న 'చుట్టిముట్టి మట్టుపెట్టే' దాడిని బద్దలుకొట్టి మనం బయటపడాలి. విప్లవాన్ని దేశం అన్ని ప్రాంతాలకీ వ్యాపింపజేయాలి. విప్లవకర కేడర్లందరికీ అత్యధికమైన బాధ్యత వుంది. ఈ సభ తరువాత, మన కృషిని పెంచడానికి శక్తివంతమైన పద్ధతులు అవలంబించాలి. అభివృద్ధి చెందిన ప్రాంతాలు ఇంకా అభివృద్ధి చెంది ముందుకు పోవాలి. వెనకబడ్డ ప్రాంతాలు అభివృద్ధి చెందిన వాటిని అందుకోవాలి. మనం తప్పనిసరిగా చాంగ్ కాంగ్ లాంటి పట్నాలను వేలల్లోనూ, షింగ్కువో లాంటి కౌంటీలను డజన్ల కొద్దీనూ సృష్టించాలి. అవే మన దృఢ స్థావరాలు. ఈ స్థావరాల నుండే మన శత్రువు యొక్క 'చుట్టుముట్టి మట్టుపెట్టే' దాడులను భగ్నం చేయడానికీ, దేశ వ్యాప్తంగా సామ్రాజ్యవాదమూ కొమింటాంగ్ ల పాలనను కూలద్రోయడానికి పురోగమిద్దాం.

**వివరణలు**

1. చాంగ్ కాంగ్ పట్నం కియాంగ్సీ రాష్ట్రంలో షింగ్ కువో కౌంటీలో వుంది.
2. షాయ్ సిపట్నం ఫ్యుకెయిన్ రాష్ట్రంలో షాంగ్ కాంగ్ కౌంటీలో వుంది.
3. కుంగ్ లు కౌంటీ అప్పుడు కియాంగ్సీ ఎర్రప్రాంతాల్లో వుండేది. కియాన్ కౌంటీకి ఈశాన్యంగా వున్న టుంగ్కు దాని కేంద్రం. 1931 అక్టోబర్ లో అచ్చట అసువులర్పించిన, మూడవ సైనికదళం కమాండరు కువాంగ్ కుంగ్ లు పేరు దానికి పెట్టారు.
4. 1933 జులైలో, కియాంగ్సీ రాష్ట్రంలోని లుషాన్ వద్ద జరిగిన తన సైనిక సమావేశంలో ఎర్ర ప్రాంతాల చుట్టూ బ్లాక్ హౌసెస్ నిర్మించాలని చాంకైషేక్ నిశ్చయించాడు. అయిదవ 'చుట్టుముట్టి మట్టుపెట్టే' దాడికి ఇదొక కొత్త సైనిక ఎత్తుగడ. 1934 జనవరి చివరికల్లా కియాంగ్సీ రాష్ట్రంలో మొత్తం 2900 బ్లాక్ హౌసెస్ నిర్మించినట్టు అంచనా. ఆ తరువాత, ఎయిత్రూట్ ఆర్మీకీ, న్యూఫోర్టు ఆర్మీకీ వ్యతిరేకంగా జపాను ఈ ఎత్తుగడనే ఉపయోగించింది. ప్రతీఘాత విప్లవం యొక్క ఈ బ్లాక్ హౌస్ ఎత్తుగడను కామ్రేడ్ మావో-సే-టుంగ్ ప్రజాయుద్ధ వ్యూహాన్ని అనుసరించి పూర్తిగా చిత్తుచేసి ఓడించవచ్చునని అనుభవంలో రుజువైంది. (బ్లాక్ హౌస్ ఒక సైనిక స్థావరం. సైనికుడు దాని లోపల సురక్షితంగా వుండి కంతల ద్వారా బయటికి కాల్పులు సాగించడానికి అనువైన కట్టడం.) ▲

# ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఖండిస్తూ పాలస్తీనా ప్రజలకు మద్దతుగా నిలుద్దాం

తరతరాల నుండి పాలస్తీనీయులు ఆశ్రయమిచ్చి ఆదరిస్తే యూదులు విశ్వాసఘాతకులుగా మారి పాలస్తీనాను ఆక్రమించుకొని, దురాక్రమణకు పాల్పడి, పాలస్తీనీయుల స్వతంత్ర పోరాటాన్ని అణచివేయడానికి పూనుకుంది. అగ్రరాజ్య ఆకలికి, తన ఆయుధాల విక్రయానికి యుద్ధాలు కావాలనే సృష్టిస్తూ, కొనసాగిస్తుంది...... అందులో భాగంగానే ఆయిల్ సంపదపైన పట్టుకోసం ఇజ్రాయిల్ ను చేతులో పెట్టుకొని అమెరికా చేయిస్తున్న యుద్ధం. యుద్ధ పిశాచైన అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ గాజాపై దాడులకు పాల్పడుతుంది.




2023 అక్టోబర్ 31 నుండి ఇజ్రాయిల్ మారణహోమ దురాక్రమణ యుద్ధాన్ని గాజాపై ప్రారంభించి నెలలు గడుస్తుంది. ఇజ్రాయిల్ విచక్షణా రహితంగా జరిపిన వైమానిక దాడుల్లో ధ్వంసమైపోయిన గాజా, రఫా శిథిలాల దిబ్బ గా మారింది.

పాలస్తీనా విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2024 జనవరి 20 వరకు దాదాపు 4,400 మంది విద్యార్థులు మరణించారు, 7800 మంది గాయపడ్డారు. 231 మంది ఉపాధ్యాయులు, నిర్వాహకులు మరణించారు, 756 మంది గాయపడ్డారు. 97 మంది మీడియా కార్యకర్తలతో పాటు 142 మంది జర్నలిస్టులు, 180 ఐక్యరాజ్య సమితి సిబ్బంది, వందల మంది ఆరోగ్య కార్యకర్తలు మరణించారు. ఇందులో 77 మంది గాజాపై ఇజ్రాయిల్ నరమేధాన్ని రిపోర్టింగ్ చేస్తున్న సమయంలో ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయిల్ సైన్యం డజన్ల కొద్ది జర్నలిస్టులను వుద్దేశపూర్వకంగానే చంపుతున్నది.

ఇప్పటికే ఇజ్రాయిల్ సైనిక దాడులలో దాదాపు 39,000 మంది పాలస్తీనియన్లను చంపింది. 81,136 మందిని పైగా గాయపర్చింది. వీరిలో పిల్లలు, మహిళలు ఎక్కువగా వున్నారు. ఈ మరణాల సంఖ్య రోజు రోజు పెరుగుతూనే వుంది. 3.80 లక్షల ఇళ్ళను నేలమట్టం చేయడంతో లక్షలాది పాలస్తీనియన్లు గాజాను ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారు. అంతర్జాతీయ యుద్ధ నియమాలకు విరుద్ధంగా, జనావాసాలు, పాఠశాలను, ఆసుపత్రులను కూడా లక్ష్యంగా చేసుకొని బాంబుల వర్షం కురిపిస్తుంది. లక్షలాది మందిని నిరాశ్రయులను చేసి, పాఠశాలలను, ఆస్పత్రులను స్మశానాలుగా మార్చేసింది.

**గత ఏడు నెలలుగా కొనసాగుతున్న భీకరమైన యుద్ధంలో పాలస్తీనాను శుభ్రం చేసి పేలని బాంబులను అన్నింటినీ తొలగించి మానవ ఆవాసాలకు వీలుగా ఈ ప్రాంతాన్ని సిద్ధం చేయడానికి కనీసం 14 ఏళ్లు పడుతుందని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. దీనిని**



ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిరసన


ఇజ్రాయిల్ బాంబు దాడులతో రఫాలో శిథిలమైన భవనాలు

బట్టి అర్ధం చేసుకోవచ్చు అక్కడ జరుగుతున్న హింసాకాండను.

తల్ అల్ సుల్తాన్ ప్రాంతాన్ని సురక్షిత ప్రాంతంగా ఇజ్రాయిలే ప్రకటించింది. దీంతో ఉత్తర, మధ్య గాజా నుంచి కట్టుబట్టలతో వచ్చిన పాలస్తీనియన్లు ఇక్కడ గుడారాలు వేసుకొని తలదాచుకుంటున్నారు. మే 26వ తేదీన రఫాలో శరణార్థుల టెంట్లపై చేసిన బాంబు దాడులతో 46 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 200 మందికి పైగా గాయాలయ్యారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి శవాలను ఏ మాత్రము గుర్తించడానికి కూడా వీల్లేని రీతిలో వున్నాయి. పిల్లల శరీరాలైతే ఛిద్రమై మాంసపు ముద్దలుగా వున్న దృశ్యాలు నిత్యం పేపర్లలో కనిపిస్తూనే వున్నాయి. ఇజ్రాయిల్ దాడి కారణంగా రఫాలో మిగిలిన రెండు ఆస్పత్రుల్లో ఒకటైన కువైట్ హస్పటల్ ను మూసివేశారు. ఇప్పటి వరకు గాజాపై జరిగిన దాడుల్లో ఇదే అత్యంత పాశవిక దాడిగా పేర్కొంటున్నారు. 28న తల్ ఆల్ సుల్తాన్ పక్కనే వున్న వాయువ్య రఫాపై ఫైటర్ జెట్లు, డ్రోన్లతో దాడికి పాల్పడింది. బాంబుల మోతలతో ఈ ప్రాంతమంతా దద్దరిల్లింది. ఈ దాడిలో 16 మంది పాలస్తీనియన్లు మరణించారు.

గాజాకు వచ్చే అన్ని మార్గాలను ఇజ్రాయెల్ దళాలు తమ ఆధీనంలోకి తీసుకోవడంతో ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేకుండాపోతున్నాయి. పాలస్తీనీయులకు మానవత సాయం అందకుండా అడ్డుకుంటున్నాయి. తాగునీరు, ఆహారం, శానిటరీ ప్యాడ్లు, ఇంధనం, వైద్య సామాగ్రి, వైద్య పరికరాల కొరత కారణంగా వైద్య సేవలు నిలిచిపోయి అనేక మంది ప్రాణాలు విడుస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) బృందాలు సైతం గాజా ప్రాంతంలోకి వెళ్ళడానికీ భయపడుతున్నాయి. పాలస్తీనియులకు సురక్షిత ప్రాంతమంటూ లేకుండా పోయింది. వారి జీవితాలు, ప్రాణాలు ప్రశ్నార్థకంగా మారాయి.

మే 1 నుండి 23 మధ్య 31 సహాయ మిషన్లు యాక్సెస్ నిరాకరించబడ్డాయి. 40 విస్తృతమైన జాప్యాలు, సహాయక సిబ్బందిని నిర్బంధించాయని ఒసిహెచ్ఎ వర్గాలు చెప్పాయి. రఫా క్రాసింగ్ ను తక్షణం తెరవాలనీ, ఆకలితో అలమటిస్తున్న ప్రజలకు ఆహార సరఫరాకు ట్రక్కులను అనుమతించాలనీ ప్రపంచ వ్యాప్తంగా దేశాలన్నీ విజ్ఞప్తులు చేస్తారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలను ఇజ్రాయిల్ పట్టించుకోవడం లేదు. ప్రజలు తిండిలేక మల మల మాడిపోతారనీ 20 అంతర్జాతీయ సంఘాలు ఉమ్మడిగా రాసిన ఒక లేఖలో నేతన్యాహుకు హెచ్చరించినప్పటికీ యుద్ధోన్మాదైన నేతన్యాహు ఎవరికీ లొంగేది లేదంటూ దాడులకు పాల్పడుతూ, రక్తపాతాన్ని సృష్టిస్తూ మారణహోమానికీ పాల్పడుతుంది. ఏ మాత్రం యుద్ధం ఆపేదిలేదని ప్రకటనలు చేస్తున్నాడు. అమెరికా ఓవైపు కాల్పులు విరమించాలని హితవు పలుకుతూనే మరోవైపు ఇజ్రాయెల్ కు భారీ ఆయుధాలను అందిస్తూ ఆదాయాన్ని పెంచుకుంటున్నది.



ఇజ్రాయెల్‌కు ఆర్థిక సాయం చేయొద్దంటూ వాషింగ్టన్‌లోని కాపిటల్ బిల్డింగ్ ముందు పాలస్తీనా మద్దతుదారుల నిరసన

ఇజ్రాయిల్ మారణహోమాన్ని ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. గాజాలో వెంటనే కాల్పుల విరమణ జరపాలని యునైటెడ్ నేషన్స్ తో పాటు అనేక దేశాలు డిమాండ్ చేశాయి. పాలస్తీనాకు సంఘీభావంగా అమెరికా, ఫ్రాన్స్, స్పెయిన్, ఇటలీ, ఐర్లాండ్, నార్వే, ఈజిప్టు, ఖతార్, తుర్కియేలు, లండన్, పారిస్, బెర్లిన్, ఇస్తాంబుల్, మనీలా, ట్యునీషియా, న్యూయార్క్, భారత దేశాలలోని అనేక నగరాలలో భారీ ప్రదర్శనలు, నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. పారిస్ లోని ఇజ్రాయెల్ ఎంబసీ ఎదుట 19 వేల మంది ఆందోళనలో పాల్గొన్నారు. మాడ్రిడ్ బార్సిలోనాలోనూ నిరసనలు తెలిపారు. ట్యూనీషియాలో వందలాది మంది భారీ ప్రదర్శన జరిపారు. పాలస్తీనాకు అనుకూలంగా అమెరికా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల ప్రదర్శనలు ఉధృతరూపం దాల్చాయి. విశ్వవిద్యాయాలలో టెంట్లు వేసుకుని నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. నార్త్ కరోలినాలోని ఛాపెల్ హిల్ యూనివర్సిటీలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి పాలస్తినాకు సంఘీభావం ప్రకటించారు.

ఇజ్రాయిల్ పాలస్తీనా నిరాయుధులపై దాడులు చేస్తూ అమాయక ప్రజలను చంపుతూ దురాక్రమణ మారణహోమ యుద్ధాన్ని చేస్తుంది. తక్షణమే ఇజ్రాయిల్ క్రూరమైన మారహోమాన్ని ఆపివేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు తెలియజేశారు. గాజాపై చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ ద్వీప దేశం మాల్దివుల ప్రతిపక్షాలు, ప్రజలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తూ ఇజ్రాయిల్ పౌరులపై నిషేధం విధించాలని ఒత్తిడి తేవడంతో ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ మొయిజు ఇజ్రాయిల్ పౌరులు తమ దేశానికి రావడాన్ని నిషేదించాడు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజు ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు జరుపుతూనే వున్నాయి. అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ చీమ కుట్టినట్టు కూడా స్పందన లేకుండా నేతన్యాహు రఫా నగరంపై లాంచర్లు, బాంబులతో విరుచుకుపడుతోంది. బాంబు దాడి చేసిన ఎన్క్లేవ్ లో విస్తృతమైన విధ్వంసం, కరువు ఏర్పడింది.



మెక్సికో సిటీలో నిరసనగా ప్రదర్శన




1967కి ముందు నాటి సరిహద్దుల్లో మార్పులను గుర్తిస్తూ ఐర్లాండ్ క్యాబినెట్లో పాలస్తీనా దేశాన్ని గుర్తిస్తూ ఆమోద ముద్ర వేసింది. వెస్ట్ బ్యాంక్, గాజాలతో వున్న పాలస్తీనాకు తూర్పు జెరూసలేం రాజధానిగా వుండాలంటూ డబ్లిన్లో పాలస్తీనా పతాకాన్ని ఎగుర వేశారు. పాలస్తీనాను ఒక స్వతంత్ర దేశంగా మే 29 వరకు146 దేశాలు గుర్తించాయి.

ప్రపంచ ప్రజలందరు ఇజ్రాయిల్ దాష్టికానికి, సామ్రాజ్యవాద అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం వుంది. ఇజ్రాయిల్ దురాక్రమణకు గురైన పాలస్తీనా భూభాగ విముక్తి కోసం, జాతి విమోచన కోసం, స్వేచ్ఛ, స్వతంత్రాలు తిరిగి పొందాలని పాలస్తీనా జాతి విముక్తి పోరాటానికి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ వారి పోరాటం విజయవంతం కావాలని కాంక్షిద్దాం. ▲

## చంచల్‌గూడ జైళ్ళో రాజకీయ ఖైదీల నిరాహార దీక్ష

**చంచల్ గూడ జైళ్ళో నర్మద బ్యారక్ లో వున్న రాజకీయ ఖైదీలు ఆగస్టు, 2024న అమిత్ బాక్షీ, గంగాధర్, రాజ్ కుమార్ లను ఒంటరి సెల్లో వేసి వారి పట్ల జైల్ అధికారులు అమానుషంగా వ్యవహరిస్తున్నారు. ఒంటరి సెల్ లో వేసి మానసికంగా వేధించడాన్ని కోర్టులు వ్యతిరేకిస్తున్నప్పటికీ జైలు అధికారులు మాత్రం తమ ఇష్టానుసారంగా కోర్టు తీర్పులను ఉల్లంగించి రాజకీయ ఖైదీలకు అనధికారికంగా శిక్షలు విధిస్తున్నారు. ఖైదీలను కనీసం ఉదయం పూట కూడా బయటకు రానివ్వడం లేదు. రాజకీయ ఖైదీలు పోరాడి సాధించుకున్న ప్రకారం బ్యారక్ లను ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు తెరిచి వుంచాలి. పెన్నులు, నోట్ బుక్ లు అందుబాటులో వుంచాలి. వారికి వచ్చే ఉత్తరాలకు, దరఖాస్తులకు నంబర్ ఇవ్వాలి. రాజకీయ ఖైధీల లీగల్ సమావేశాలకు గదులు ఏర్పాటు చేయాలి. జైల్ మ్యానువల్ ను అందుబాటులో ఉంచాలి. కాని నిరంకుశ అధికారులు వాటిని ఉల్లంఘిస్తున్నారు. వెంటనే ప్రభుత్వం, కోర్టులు జోక్యం చేసుకుని ఖైదీల హక్కలను కాలరాస్తున్న నిరంకుశ జైల్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి. చెంచలగూడ జైళ్ళో నిరహార దీక్ష చేస్తున్న రాజకీయ ఖైదీలకు మావోయిస్టు పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తున్నది. రాజకీయ ఖైదీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి. తమ సమస్యలు పరిష్కరించే వరకు రాజకీయ ఖైదీలు పోరాటాలు చేపట్టండి.**

# భారత దేశంలో ఆకలి చావులు....

## జీడీపీ, వృద్ధిరేటు ఎవరికి ఉపయోగపడుతుంది?

మన దేశం బ్రిటీష్ వలస పాలన నుండి బూటకపు స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు పూర్తి అయ్యాక కూడా మన దేశ ప్రజల బ్రతుకుల పరిస్థితి ఏ మాత్రం అభివృద్ధిని నోచుకోవటం లేదు. మోడీ పదేళ్ల పాలన దేశభక్తి, జాతీయ సంస్కృతి మాటున విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు అప్పగిస్తున్నది. మోడీ పాలనలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది, మరోవైపు నిత్యావసర ధరలు, నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు రోజు రోజుకు తీవ్రతమవుతున్నాయి. అందుకు కారణం సామ్రాజ్యవాద దళారి నిరంకుశ పాలక వర్గాల విధానాలే.




బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద ప్రధాన మంత్రి మోదీ పూటకో డ్రస్సు మారుస్తూ రోజుకో వేషం వేస్తున్నారు. ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో మూడోవ స్థానానికి భారత్ చేరుకుని తీరుతుందని, దేశ సంపద ఐదు ట్రిలియన్ డాలర్ల వైపు పరుగెత్తుతుందని నిత్యం తప్పుడు ప్రచారంతో ప్రజలను భ్రమలో ముంచుతున్నాడు. ప్రభుత్వ వ్యయం పెంచడం గురించి తక్కువగా మాట్లాడుతున్నాడు. అచ్ఛేధిన్ ఆయేగా అంటూ చచ్చేదిన్ తీసుకొచ్చి ప్రజలను అంధకారంలోకి తోసేసాడు. ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ అంటూ కొత్త కొత్త నినాదాలతో తప్పుడు ప్రచారం చేయడంలో మోదీని మించిన వాళ్లు లేరనవచ్చు. సంపదంతా పిడికెడు మంది చేతుల్లోనే పోగుపడటం, ప్రజానీకంలో అత్యధికులు కనీస అవసరాలకు కూడా తీర్చుకోలేని స్థితోలో వుండటం మోదీ జీ అభివృద్ధిగా భావిస్తున్నారు. అదే మన అభివృద్ధిగా కార్పొరేట్ మీడియాలో, గోదీ మీడియాలో నిత్యం ప్రచారానికి పూనుకున్నాడు.

ఏదో పని చేసైనా వున్నదాంట్లో దాచుకునేవారు. ఇప్పుడు కుటుంబం గడవడానికే అప్పుల కోసం వెంటర్లాడటం తప్పటం లేదు. బీజేపీ ప్రభుత్వం పదేళ్ళ పాలనలో పేదలు మరింత పేదలు అవుతూ కాలే కడుపులకు గంజి కూడా దొరక్క జనం అనేక తిప్పలు పడుతున్నారు. మరోవైపు వాస్తవ పరిస్థితిని పక్కన పెట్టి దేశంలో వున్న పేదలు మధ్యతరగతికి చేరుకుంటున్నారని పెద్ద ఎత్తున ప్రచారాన్ని చేస్తుంది. ఆక్స్ ఫామ్ నివేదిక ప్రకారం 2022 లో దేశవ్యాప్తంగా 84 శాతం కుటుంబాల ఆదాయం తరిగిపోయింది. ఎన్నికల్లో గెలవడం కోసం 81 కోట్ల మంది ప్రజలకు ఉచిత బియ్యం ఇవ్వటంలోనే వాస్తవాలను అర్థం చేసుకోవచ్చు. మధ్యతరగతిలోకి వచ్చిన ప్రజలకు ఉచిత బియ్యం ఎందుకు?



ఐక్యరాజ్యసమితి ప్రధాన శాఖలైన ప్రపంచ ఆహార సంస్థ (ఎఫ్ఎఒ), యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూఎచ్ఒ), ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చరల్ డెవలప్మెంట్ (ఐఎఫ్ఎడి), వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ (డబ్ల్యూ.ఎఫ్.పి)లు సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనాల ఆధారంగా మే 2న ప్రపంచ ఆహార సంక్షోభాలపై నివేదికను విడుదల చేశాయి. 2030 నాటికి ప్రపంచంలో ఆకలి చావులు, పోషకాహార లోపం లేకుండా చూస్తూ, 'జీరో హంగర్ (ఆకలి లేని రాజ్యం)' సాధించాలనే ఉన్నత, ఉత్తమ నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలో పోషకాహార లోపం ఉన్న జనాభా అత్యధికంగా ఆసియా దేశాల్లో 418 మిలియన్లు వుండగా, ఆఫ్రికాలో 282 మిలియన్లు వున్నారని తెలిపింది. భారతదేశంలో సుమారు 74 శాతం జనాభా ఆరోగ్యకరమైన ఆహారాన్ని



పొందలేకపోతున్నారని, 16 శాతం జనభా పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారనే సత్యాన్ని నివేదిక వెల్లడించింది. ప్రతి సంవత్సరం మంచి ఆహారం కరువై 17 లక్షల మంది భారతీయులు మరణిస్తున్నారు.

ఈ ఆకలి చావులకు కారణం దోపిడీ ప్రభుత్వాలే కారణం. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక చర్యలు అమలు పరచకపోతే 2030 నాటికి 880 మిలియన్ల పేదలు వుంటారని, ఆకలిని అంతం చేయడం అసాధ్యమని నివేదిక తెలియజేసింది. ప్రపంచంలో భారతదేశంలోనే పేదరికం ఎక్కువగా వుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

ప్రపంచ ఆకలి సూచిక- 2023లో భారతదేశం స్థానం 125 దేశాల్లో 111కి పడిపోయింది. దీనిని బట్టి భారత్ లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రపంచ ఆహర సూచికలోని నివేదిక తెలియజేస్తుంది. భారత బాలల్లో పౌష్టికాహార లోపం తీవ్రంగా 18.7గా, ఐదేండ్ల లోపు పిల్లల్లో మరణాల రేటు 3.1శాతంగా వుంది. 15-24 ఏళ్ల లోపు మహిళల్లో రక్తహీనత వున్నవారి సంఖ్య ఏకంగా 58.1 శాతం వున్నాయని పేర్కొంది. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం బూటకపు వాగ్దానాలతో, అబద్దాలను ప్రచారం చేసినంతకాలం పేదరికం, నిరుద్యోగం పెరుగుతూనే వుంటుంది.

బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద బీజేపీ పార్టీ మోదీ 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్ని వస్తువుల ధరలు వేగంగా పెరుగుతూ, దిగువ తరగతి ప్రజలు, సామాన్యులు, పేదల జీవన వ్యయం దాదాపు మూడు రెట్లు పెరిగాయి. మోదీ అధికారంలోకి రాకముందు చిన్న కుటుంబం నెలకు పదివేల వ్యయంతో జీవిస్తుంటే ఈ రోజు 25-30 వేలు రూపాయలు అవసరమవుతోంది. ఖర్చులు పెరుగుతున్నాయి కానీ వారి ఆదాయం మాత్రం మరింత తగ్గిపోతుంది. కార్మికులకు రోజువారీ కూలీల ఆదాయం పెరుగుతున్నప్పటికీ పిల్లలు ఎదుగుతున్న కొలదీ, చదువులకు, వైద్యానికి, ఆహారానికి, ఇంటి అద్దెలకు, వంటనూనెలు, కందిపప్పు, చింతపండు సహా నిత్యావసర ధరలు పెరగడంతో నెలసరి జీవన వ్యయానికి ఏ మాత్రం సరిపోవడం లేదు. అందువల్లే మన దేశంలో పేదరికం పెరుగుతుంది.

గత పదేళ్లుగా భారత దేశ వృద్ధిరేటు పెరుగుతోందని 2025 నాటికీ 8.0 వస్తుందనే గొప్పలు చెబుతున్నాడు. ఆర్థిక, సామాజిక అసమానతలు అనేక సంపన్న దేశాలకంటే భారత్ లో అధికమవుతోంది. మరి జీడీపీ, వృద్దిరేటు ఎవరికి ఉపయోగపడుతుంది?

కేంద్ర ప్రభుత్వ అప్పులు ఆర్థిక సంవత్సరం 2024 మార్చి 31వ తేది వరకు ఏకంగా 169 లక్షల కోట్లకు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పులతో దేశంలోని 142 కోట్ల మంది ప్రజలపై ఒక్కొక్కరి తలపైన సుమారు 1.75 లక్షల రూపాయల అప్పుల భారాన్ని మోడీ ప్రభుత్వం మోపింది. దీంతో పాటు కుటుంబ ఆదాయాలు తగ్గి పేదరికం పెరుగుతుంది.

మార్చి (2023-24) తో ముగిసిన మూడో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.8 శాతంగా నమోదైంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి 8.2 శాతం వృద్ధి నమోదైనట్లు కేంద్ర గణాంక కార్యాలయం (ఎన్.ఎస్.ఓ) తెలిపింది. డిసెంబర్ తో ముగిసిన త్రైమాసికంలో 8.6 శాతం వృద్ధి నమోదైందంటూ దేశ ప్రధాని మంత్రి మోదీ, రిజర్వు బ్యాంకు, మితవాద ఆర్థికవేత్తలు మోదీ పల్లవిని అందుకొని ప్రచారం సాగిస్తున్నారు. గోదీ మీడియా, బీజేపీ, ఆర్.ఎస్.ఎస్. ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియాకు ఇదేపనిగా ప్రచారం చేస్తుంది. అందువల్ల దేశం అభివృద్ధి వైపు పరుగెడుతోందన్న భ్రమలను ప్రజలలో కల్పిస్తుంది. ఆర్థిక, ఆరోగ్య, విద్య రంగాలలో అసమానతలున్నంతకాలం దేశం అభివృద్ధి చెందుతున్నదని చెప్పడం ప్రచారానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అభివృద్ధి ఫలాలు కేవలం కుబేరులకు మాత్రం 90 శాతం చేరుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక పేదలకు నిలయమైన భారత్ కుబేరుల సంఖ్యలో మూడో స్థానంలో వుంది. ఇక్కడ 162 మంది శత కోటీశ్వరులున్నారని ఫోర్బ్స్ పత్రిక నిరుడు ప్రకటించింది. అభివృద్ధి అంటే కార్పొరేట్ శక్తుల, అదానీ, అంబానీల సంపద పెరగడం కాదు. దేశ ప్రజల ఆదాయం పెరిగి ఆకలి కోరల నుంచి వారు పూర్తిగా విముక్తులు కావడమే నిజమైన అభివృద్ధి. అలాంటి అభివృద్ధి నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యం అవుతుంది. ▲



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యూహాత్మక సూరజ్ కుండ్ బహుముఖ దాడిలో ఆపరేషన్ 'కగార్' మోసపు ఎత్తుగడలతో ప్రజాయుద్ధాన్ని నిర్మూలించలేరు

## విప్లవ ద్రోహులను, కోవర్ట్ లను పార్టీ, ప్రజలు ఎన్నటికీ క్షమించరు

## రాజ్ కుమార్, అర్జున్ లను ప్రజాకోర్టులో పెట్టి విచారించి–విడిచి పెట్టాము

గుంటూరు జిల్లా, మాచర్ల గ్రామానికి చెందిన కాకర్ల రవి కుమార్ PDSU విద్యార్థి సంఘంలో పనిచేస్తూ 2016లో పార్టీ రాజకీయాలకు ఆకర్షితుడై రిక్రూట్ అయ్యడు. 2023 ఏప్రిల్ నెలలో రవిలో వస్తున్న మార్పులను, ప్రవర్తనను, వ్యవహార పద్ధతిలో తప్పుడు భావాలు, లంపెన్ బుద్దులు తలెత్తడంతో ఇంటికి పంపించడం జరిగింది. కాకర్ల రవితో పాటు భార్య కల్పన పోలీసుల ఎదుట సరెండర్ అయి పోలీసు ఇన్ ఫార్మర్ గా, విప్లవ ద్రోహిగా మారాడు. పార్టీలో పని చేస్తున్న క్రమంలో పరిచయం ఉన్న వ్యక్తులను కూడా పోలీసు ఇన్ ఫార్మర్స్ గా, కోవర్టుగా తయారు చేశాడు. అందులో భాగంగా అర్జున్, రాజ్ కుమార్ లను కోవర్టులుగా తయారు చేశాడు.

గాలి నారాయణ రెడ్డి అలియస్ రాజ్ కుమార్ వయస్సు 36 సంవత్సరాలు తండ్రి చంద్రశేఖర్ రెడ్డి, తల్లి రంగమ్మ అనంతపురం జిల్లా, చెన్న కొత్తపల్లి మండలం, వర్రం పల్లి గ్రామంకు చెందిన వాడు. 2020 అక్టోబర్ లో సోషల్ మీడియా ద్వారా పార్టీ రాజకీయాలకు ఆకర్షితుడై పూర్తికాలం కార్యకర్తగా రిక్రూట్ అయ్యాడు. 2023 జనవరి 7 వరకు పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి పని చేస్తున్న క్రమంలో శబరి ఏరియా, వెంకటాపురం గ్రామం దగ్గర అరెస్టు అయినాడు. పోలీసులు అరెస్టు చేసి 15 రోజులు పోలీసు కస్టడీలో చిత్రహింసలు పెట్టారు. నీవు ఇన్ ఫార్మర్ గా మారాలని లేకపోతే నీపై అనేక కేసులు పెట్టి 30 సంవత్సరాలు జైలులో వేస్తామని భయభ్రాంతులకు గురిచేసినా లొంగకపోవడంతో 2 కేసులు పెట్టి జైలుకు పంపారు. సంవత్సరం తరువాత బెయిల్ పై జైలు నుండి అడుగుపెట్టగానే పోలీసులు విజయవాడ తీసుకొని పోయారు. SIB గేటు దగ్గర పట్టుకొని DSP అశోక్, ఏటపాక SPతో పాటు ఇంటలిజెన్స్ అధికారులు 5 రోజులు పాటు కోవర్టు పని చేయాలని ఫుల్ మోటివేషన్ చేసినా వినకపోవడంతో కాకర్ల రవిని పిలిపించి ఒప్పించారు. లేకపోతే మళ్ళీ కేసులు పెట్టి జైలుకు పంపుతామని బెదిరించారు. కోవర్టుగా పని చేయడం తప్ప నీకు మార్గం లేదని అయోమయంలోకి తోసేసారు. దాంతో ఏమీ చేయలేని స్థితిలో కోవర్టుగా ఒప్పుకొని 2024 ఫిబ్రవరిలో మళ్ళీ పార్టీలో పని చేస్తానని వచ్చాడు. పోలీసులు, కాకర్ల రవి కాంటాక్టులో ఉంటూ పార్టీకి ద్రోహం చేయపూనుకున్నారు.

దుండి తేజ అమర్ నాథ్ అలియాస్ అర్జున్ వయస్సు 25 సంవత్సరాలు తండ్రి ముసలరెడ్డి, తల్లి లక్ష్మి, బాపట్ల జిల్లా, చీరాల గ్రామానికి చెందిన వ్యక్తి. పార్టీ రాజకీయాల పట్ల విశ్వాసంతో దోపిడీ లేని రాజ్యాధికారంకై పోరాడాలని నిర్ణయించుకొని 2021 డిసెంబర్ నెలలో పూర్తికాలం కార్యకర్తగా రిక్రూట్ అయినాడు. అప్పటి నుండి 2024 ఫిబ్రవరి వరకు పార్టీకి, ప్రజలకు విశ్వాసంగా పార్టీ క్రమశిక్షణను అమలు చేస్తూ పని చేశాడు. పని చేస్తున్న క్రమంలో కగార్ దాడిని రాజకీయంగా అర్థం చేసుకోకపోగ కాకర్ల రవి మాటలు నమ్మి కోవర్టు గా తయారు అయినాడు. SP రాకేష్ కూడా మెల్లగా అర్జున్ కు పరిచయం అయి నీవు డేరాల సమాచారం, నాయకత్వం సమాచారం ఇవ్వాలి నీకు ఎలాంటి హాని కలగకుండా నేను చూసుకుంటానని చెప్పాడు. అర్జున్ ప్రజల పట్ల, పార్టీ పట్ల విశ్వాసాన్ని కోల్పోయి కోవర్టు పని చేయడానికి ఒప్పుకున్నాడు. పోలీసులకు పార్టీ సమాచారం అందజేస్తూవచ్చాడు. OSD భరత్ తో పాటు పలు పోలీసు అధికారులు ఈ దుష్ట పథకానికి పాల్గొన్నారు.

భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికై పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ని నిర్మూలించే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మక సూరజ్ కుండ్ బహుముఖ దాడిలో భాగంగా ఆపరేషన్ కగార్ దాడిని ప్రజలపై, పార్టీపై ఆఖరి యుద్ధాన్ని ప్రకటించింది. దేశంలోని ఆకలి చావులను, నిరుద్యోగాన్ని నిర్మూలించలేని ఈ దోపిడీ పాలకవర్గాలు ప్రజాపోరాటాలను నిర్మూలించడానికి ఎంతో శ్రద్ధ వహిస్తున్నాయి. అమాయక ఆదివాసీ ప్రజలను, పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి, డబ్బుల ఆశ చూపించి ఇన్ ఫార్మర్ గా, కోవర్టు లుగా తయారు చేసి నిజాయితీ లేని మనిషిగా భవిష్యత్తు తెలియని అంధకారంలోకి నెట్టివేస్తున్నారు.

ఈ మోసపుకారి యుద్ధము పార్టీకీ, ప్రజలకు కొత్తమీ కాదు. మీ మోసపు ఎత్తుగడలతో విప్లవోద్యమాన్ని నిర్మూలించలేరు. ప్రపంచ చరిత్రలో ఏ యుద్ధ చరిత్రను చదివిన అంతిమంగా ప్రజలదే విజయమనేది జగమెరిగిన సత్యమే. భారత అర్థ వలస, అర్థ భూస్వామ్య వ్యవస్థ కూలిపోక తప్పదు, నూతన ప్రజాస్వామిక విప్లవం రాక తప్పదు. దోపిడీ పాలక వర్గాల మోచేతి నీళ్ళు తాగే పోలీసు కుక్కల మాటలు నమ్మకండి. ఇన్ ఫార్మర్స్, కోవర్టుగా తయారు కాకండి అంటూ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

రాజ్ కుమార్, అర్జున్ లను క్యాడర్ ముందు, ప్రజల ముందు పెట్టి- తప్పులను ఒప్పించడం జరిగింది. ఆ తరువాత ప్రజల అభిప్రాయం మేరకు విడిచిపెట్టడం అయింది. ▲

డాక్టర్ సలహా

# మూత్ర విసర్జన మీద అదుపు లేకపోవడం (Incontinence)

**డా. సి.ఎల్. వెంకటరావు**

మూత్ర విసర్జన మీద అదుపు లేకపోవటం కొందరికి సమస్యగా ఉంటుంది. మూత్ర విసర్జన చేయాలన్న కోరిక కలగగానే బాత్ రూమ్ కి వెళ్లేదాకా ఆగలేకపోవటం కొందరికి సమస్య అయితే, చాలామందికి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు, చీదినప్పుడు, లేక ఏ కొద్దిపాటి బరువును ఎత్తినప్పుడు తమ స్వాధీనంలో లేకుండా మూత్రం చుక్కలు బట్టల్లోనే పడిపోవడం సమస్యగా ఉంటుంది.

మూత్ర విసర్జన మీద ఇలా అదుపు లేకపోవటాన్ని వైద్య పరిభాషలో Urinary incontinence అంటారు. ఇది ఎక్కువగా 65 ఏళ్ళు దాటిన వాళ్లలోనూ, స్త్రీలలోనూ ఉంటుంది.

**మూత్ర విసర్జన మీద అదుపు లేకపోవటం అనేది వ్యాధి కాదు. లక్షణం మాత్రమే. శరీరంలో మరెక్కడో అస్వస్థత ఏర్పడిందనేందుకు సూచన అది**

మూత్ర విసర్జన మీద అదుపు లేకపోవటానికి రకరకాల కారణాలు కనిపిస్తాయి.

- మూత్రమార్గం (Urinary Tract) ఇన్ఫెక్షన్ కి గురికావటం, మూత్రాశయంలో రాళ్ళు, ట్యుమర్ లు ఏర్పడడం.
- గర్భసంచి జారిపోవటం (పేగు జారడం), లేకపోతే జననేంద్రియం (Vagina) జారిపోవటం.
- గర్భాన్ని మోస్తున్న రోజులలో స్త్రీకి ప్రొజెస్టరోన్ అనబడే హార్మోను ఎక్కువ మోతాదులో ఉత్పత్తి అవుతుంది. దీనివల్ల, ఆ రోజులలో ఆమె కండరాలు, Ligaments వదులయి తాత్కాలికంగా ఆమెకు మూత్రం మీద అదుపు లేకపోవచ్చు. అయితే డెలివరీ కాగానే మళ్ళీ మామూలు స్థితి వచ్చేస్తుంది.
- బరువాటి పాపాయికి జన్మనిచ్చిన స్త్రీలకూ, పాపాయిని బయటికి నెట్టటానికి రెండు మూడు గంటలపాటు ప్రసవ నొప్పులు పడ్డ స్త్రీలకూ కూడా ఇలా జరిగే అవకాశం ఉంది.
- డెలివరీ అయిన కొన్ని వారాలు లేక నెలలలో మూత్ర విసర్జనపై అదుపు, స్వాధీనం తిరిగి వస్తుంది. అప్పటికి ఆమెలోని హార్మోన్ల ఉత్పత్తి కండరాల శక్తి తిరిగి సాధారణ స్థితికి రావటం ఇందుకు కారణం.
- దీర్ఘకాలం పాటు మలబద్ధకం ఉండటం కూడా స్త్రీలలో ఈ స్థితికి దారితీస్తుంది.

**చికిత్స**

- ఈ సమస్యతో బాధపడేవాళ్లు డాక్టరు (యూరాలజిస్ట్)ను కలిస్తే వివిధ పరీక్షల తర్వాత ఇందుకు మూల కారణమేమిటో తెలుసుకుని అందుకు అవసరమైన చికిత్సను సూచిస్తారు.

## తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ఈ సమస్యతో బాధపడే వారు కొన్నాళ్లపాటు మూత్ర విసర్జనకు సంబంధించిన డైరీని రాసుకోవాలి. ఎప్పుడెప్పుడు మూత్రానికి వెళ్తున్నారు, ఎంత తరచుగా వెళ్తున్నారు. ఆ రోజు ఏమి తిన్నారు, ఏమి తాగారు లాంటి విషయాలన్నీ వివరంగా ఉండాలి అందులో. ఈ డైరీ మూలంగా డాక్టరుకు మూల కారణమేమిటో తెలిసి వస్తుంది.

### విటమిన్ 'డి' ఎక్కువయితే కిడ్నీలో రాళ్ళు

- శరీరానికి అవసరమైన విటమిన్ 'డి' ని మనం ఎక్కువగా సూర్యరశ్మి నుంచి పొందుతుంటాము. వెన్న, చేపలు, మల్టీ విటమిన్ టాబ్లెట్ ల ద్వారా కూడా ఈ విటమిన్ లభిస్తుంది.
- కొందరికి మల్టీ విటమిన్ టాబ్లెట్ లను టానిక్ లా దీర్ఘకాలం పాటు వాడే అలవాటు ఉంటుంది. దీర్ఘకాలం మీద ఇది ప్రమాదాన్ని కొనితెస్తుంది.
- ఇంతకు పూర్వం మూత్రపిండాలలో రాళ్ళు (కిడ్నీ స్టోన్స్)తో బాధ పడిన వాళ్ళు, తమ కుటుంబ సభ్యులలో ఎవరికన్నా కిడ్నీలో రాళ్ళు ఉన్నవాళ్ళు, విటమిన్ 'డి'ని కలిగి ఉండే మల్టీ విటమిన్ టాబ్లెట్ లను వాడకుండా ఉండటం మంచిది.
- విటమిన్ 'బి' 'సి'లు శరీరంలో నిలవ ఉండవు కాబట్టి వాటి వాడకం అంత ప్రమాదకరం కాదు. ఆ మనిషికి వాటికి సంబంధించిన వేరే ఇతరత్రా కాంప్లికేషన్ ఏదన్నా ఉంటే తప్ప...

- డైరీ మూలంగా మీరు విపరీతంగా మంచి నీళ్ళు తాగుతున్నారని అర్థమైతే ఆ నీటి పరిమాణాన్ని కొంత తగ్గించుకోవాలి. అయితే అసలు తాగకుండా ఉండకూడదు. డాక్టరు సలహా ప్రకారం చేయాలి.
- డైరీలో మీరు కాఫీ, టీలు అధికంగా తాగుతున్నారని తెలిసినా లేక ఆల్కహాలును సేవిస్తున్నారని తెలిసినా వాటిని మానుకోవాలి.
- మలబద్ధకం కూడా Incontinence కి దారి తీస్తుంది కాబట్టి మలబద్ధకం కలవాళ్ళు పీచు (Fibre) అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకుంటూ మంచి నీటిని ఎక్కువ తాగాలి. ఇలాంటి వాళ్లు పాప్ కార్న్ కి అలవాటు పడటం మంచిది.
- పొగతాగే అలవాటు ఉన్నవాళ్లు దానిని మానుకోవాలి. అధిక బరువు కలవాళ్లు, స్థూలకాయులు తమ బరువును తగ్గించుకోవటానికి ప్రయత్నించాలి.
- టాయ్ లెట్ కి వెళ్లినప్పుడు మీరు పూర్తిగా మూత్రాన్ని వదిలి, బ్లాడర్ ని ఖాళీ చేసారని పించేదాకా కూర్చోవాలి. పూర్తయాక ఒకసారి లేచి నిలబడి, మళ్ళీ కూర్చుని కొద్దిగా ముందుకు వొంగి మరోసారి ప్రయత్నించాలి.
- ఒక క్రమపద్ధతి ప్రకారం మూత్ర విసర్జనను చేస్తుండాలి తప్ప టాయ్ లెట్ కి వెళ్లాల్సిన అవసరం కలిగినప్పుడు దానిని బిగబట్టి తర్వాత ఎప్పుడో విసర్జించటం మంచిది కాదు. మూత్రాశయం నిండుకున్నప్పుడు మూత్ర విసర్జన చేయకుండా ఎక్కువసేపు బిగపట్టటం వల్ల మూత్రాశయం ఇన్ఫెక్షన్ కి గురికావచ్చు. లేకపోతే మూత్రాశయం Overstretch కావచ్చు.
- మూత్రాశయం పూర్తిగా నిండుకుని ఉండి స్పింక్టర్ కండరం బలహీనంగా ఉంటే దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, లేక నవ్వినప్పుడు మీకు తెలియకుండానే మూత్రం లీక్ అయ్యే అవకాశం ఉంది.

కెజెల్ ఎక్సర్ సైజ్ లు (Kegel Exercises)

- మూత్ర విసర్జన మీద అదుపులేని వాళ్ళకు ఈ చెప్పినవే కాకుండా మలద్వారం (Anus), మూత్ర ద్వారం చుట్టూ ఉండే స్పింక్టర్ కండరాలను సాధన ద్వారా బిగపట్టటం, వదులు చేయటం లాంటి ఎక్సర్ సైజుల ద్వారాకూడా (ఎలాగన్నది మీ డాక్టరు చెబుతారు) మూత్ర విసర్జన మీద కొన్నాళ్ళికి అదుపును సాధించవచ్చును.

## పాలకూర, టమాటా మూలంగా కిడ్నీలో రాళ్ళు

### మూత్ర పిండాలలో రాళ్ళు ప్రధానంగా ఈ కింది మూడు రసాయనాల మూలంగా ఏర్పడతాయి

- ★ కాల్షియం ఆక్జలేట్ (Calcium Ox-alate)
- ★ యూరిక్ యాసిడ్ (Uric Acid)
- ★ ఫాస్ఫరస్ (Phosphorous)
- కిడ్నీలలో రాళ్ళు ఎక్కువగా కాల్షియం ఆక్జలేట్ మూలంగానే ఏర్పడుతుంటాయి.
- మనం తినే ఆహారంలో ఆక్జలేట్ అత్యధికంగా కూడుకుని ఉండే ఆహారాలు-పాలకూర, టమాటాలు.
- పాలు, పాల సంబంధ ఆహారాలు, సోయాబీన్, బాదంపప్పులో కాల్షియం అధికంగా ఉంటుంది.
- ఇంతకు మునుపు మూత్రపిండాలలో రాళ్ళతో బాధపడి ఉన్నవాళ్ళు ఇప్పుడు రాళ్ళు పోయినా కూడా పాలు, పాలకూర, టమాటా వాడకాన్ని బాగా తగ్గించాలి.
- ఎందుకంటే ఒకసారి మూత్ర పిండాలలో రాళ్ళతో బాధపడిన వాళ్ళకు అవి మళ్ళీ రావటానికి అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.
- అయితే మామూలు మనుషులు ఈ చెప్పిన ఆహారాన్ని తీసుకోవటం వల్ల వచ్చే అపకారమేమీ ఉండదు. కేవలం ఇంతకు పూర్వం మూత్రపిండాలలో రాళ్ళతో బాధపడిన వారు, కుటుంబ సభ్యులలో ఎవరికన్నా ఆ వ్యాధి ఉన్న వాళ్ళు మాత్రమే వీటి వాడకాన్ని తగ్గించాల్సి ఉంటుంది.
- అయితే మామూలు మనుషులు ఈ చెప్పిన ఆహారాన్ని తీసుకోవటం వల్ల వచ్చే అపకారమేమీ ఉండదు. కేవలం ఇంతకు పూర్వం మూత్రపిండాలలో రాళ్ళతో బాధపడిన వారు, కుటుంబ సభ్యులలో ఎవరికన్నా ఆ వ్యాధి ఉన్న వాళ్ళు మాత్రమే వీటి వాడకాన్ని తగ్గించాల్సి ఉంటుంది.

**శత్రు విప్లవ ప్రతీఘాతుక 'ఆపరేషన్ కగార్' దాడిని ఓడించే లక్ష్యంతో**

**ఎన్ కౌంటర్ల లో మన నష్టాలను తగ్గించుకునేందుకు కృషి చేద్దాం**

**కఠిన మావోయిస్టు పోరాట శైలిలో పట్టు సాధిద్దాం**

## నాసిరకం విత్తనాల కంపెనీలకు వ్యతిరేకంగా ధర్నా



ర్యాలీగా వెళ్తున్న రైతులు

నాసిరకం విత్తనాలు, పురుగుమందులు తయారు చేసే కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై కొత్తగూడెంలో ర్యాలీగా వెళ్ళి ఆర్డీవో ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. దొడ్డు రకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలపై 75 శాతం సబ్సిడీతో రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

## ఇండియన్ టోబాకో కంపెనీ (ఐటీసీ) కార్మికుల ఆందోళన



ఐటీసీ కర్మాగారంలో కార్మికులు ధర్నా

ఐటీసీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సారపాక లోని ఐటీసీ కర్మాగారంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ప్రధాన గేట్ నుంచి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం ఇన్ టైం అగ్రిమెంట్ అని చెప్పి వేతన ఒప్పందకాలం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఒప్పందంలో రాసుకున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కరించడం లేదన్నారు. కార్మికుల సమస్యలను మెమొరాండంలో రాసి ఐటీసీ ఉన్నతాధికారులకు ఇచ్చారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## సాగుభూములను సీఆర్పీఎఫ్ కు ఇవ్వడానికి వ్యతిరేకంగా రైతుల ఆందోళన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సాగు భూములను సీఆర్పీఎఫ్ బెటాలియన్ కు ఇవ్వడాన్ని నిరసిస్తూ ప్రజలు ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ ప్రాంతంలోని లక్ష్మీపురం, త్రీ ఇంక్లైన్, ఫోర్ఇంక్లైన్ ప్రాంతాలకు అనుకొని వున్న భూములను దాదాపు 70 ఎకరాల భూమిని అధికారులు సీఆర్పీఎఫ్ బెటాలియన్ కు అప్పగించారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భూముల్లో సీఆర్పీఎఫ్ బెటాలియన్ కు సిబ్బంది బోర్డులు ఏర్పాటు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ భూమిలిచ్చేది లేదని పట్టుబట్టడంతో పోలీసుల, రైతుల మధ్య ఉద్రిక్తత నెలకొంది. రైతులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తూ తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఎన్.డీ.సీ.సీ. బ్యాంక్ ఎదుట రైతుల ధర్నా

నిజామాబాద్ జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (ఎన్.డీ.సీ.సీ.) అధికారుల తీరుకు నిరసన పోల్కంపేట గ్రామస్థులు లింగంపేట మండలంలోని ఎన్.డీ.సీ.సీ. బ్యాంక్ ఎదుట ధర్నా చేశారు.

పోల్కంపేట గ్రామ రైతులు అనేక కారణాల వలన సకాలంలో డబ్బు చెల్లించక పోవడంతో బ్యాంక్ అధికారులు వ్యవసాయ భూమిని వేలం వేస్తామని పొలంలో ఫ్లెక్సీలను కట్టి జెండాలు పాతారు. దీంతో పోల్కంపేట గ్రామ రైతులు బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేసారు.

సహకార సంఘాల్లో రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలనీ రైతులు డిమాండ్ చేశారు. లింగంపేట ఎన్.డీ.సీ.సీ. బ్యాంక్ లో 700 మంది రైతులు రుణాలు తీసుకున్నారు వాయిదాల ప్రకారం ఎప్పటికప్పుడు చెల్లిస్తూనే వున్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన, పంట నష్టాలతో కొంతమంది రైతులు అప్పు చెల్లించకపోతే అధికారులు రైతులను బెదిరింపులకు పూనుకుంటూ వేధిస్తున్నారు. అప్పు చెల్లించపోతే వ్యవసాయ పొలంలో జెండాలు పాతడానికీ బ్యాంకులకు హక్కు ఎక్కడిదంటూ ఆవేదను వ్యక్త పరిచారు. రేపటి లోగా భూమిలో పాతిన జెండాలను, ఫ్లెక్సీలను తొలగించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ట్రాన్స్ ఫార్మర్ కోసం రైతుల ధర్నా



కామారెడ్డి మండలం, చిన్నమల్లారెడ్డి సబ్ స్టేషన్ ఎదుట రోడ్డుపై శనివారం తిమ్మక్ పల్లి రైతులు ధర్నా నిర్వహించారు.

అగ్రికల్చర్ భూముల వద్ద ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు కోసం డీడీలు చెల్లించి 3 నెలలు దాటినా ఎన్పీడీసీఎల్ అధికారులు పట్టించుకోవటం లేదని రైతులు ఆందోళన చేపట్టారు. కనెక్షన్లు ఇవ్వకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదనను వెల్లడిస్తూ ఆఫీసర్లు వచ్చే వరకు కదిలే ప్రసక్తే లేదంటూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు.

## విద్యా హెర్బల్ ఫ్యాక్టరీ మూసేయాలని ధర్నా


ఫ్యాక్టరీ ఎదుట గ్రామస్థుల ధర్నా

మరిపెడ గ్రామానికి సమీపంలో ఉన్న ఫ్యాక్టరీ నుంచి విషవాయువులు వెలువడి ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని, ఫ్యాక్టరీని వెంటనే మూసేయాలని గ్రామస్తులు ధర్నా చేపట్టారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన విద్యా హెర్బల్ స్పైస్ ఫ్యాక్టరీలో ఎండు మిర్చి ప్రాసెస్ చేసి ఆయిల్ విదేశాలకు ఎక్స్ ఫోర్ట్ చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రతిరోజు ఫ్యాక్టరీ నుండి వెలువడిన విషవాయువుల కారణంగా ఫ్యాక్టరీ చుట్టుపక్కల మూడు కిలోమీటర్ల పరిధిలో గాలి కలుషితమై గ్రామస్తులకు ఒంటి మీద మంటలు, శ్వాస సమస్యలు ఏర్పడడంతో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనను వ్యక్తం చేసారు. దీంతో వేస్ట్ వాటర్, విష వాయువులు రిలీజ్ చేస్తున్న ఫ్యాక్టరీని మూసేయాలని ఆందోళన చేపట్టడంతో పోలీసులు అక్కడికి చేరుకొని యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరిస్తామని, అప్పటి వరకు ఫ్యాక్టరీ బంద్ చేస్తామని చెప్పడంతో రైతులు, గ్రామాస్థులు ఆందోళన విరమించుకున్నారు.

## పోడు రైతుల ఆగ్రహం


ఫారెస్టు అధికారులను అడ్డుకున్న రైతులు

కొమరంభీం అసిఫాబాద్ జిల్లా దానాపూర్ గ్రామంలో అటవీ అధికారులను పోడు రైతులు అడ్డుకున్నారు. 75 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న తమ భూములను లాక్కుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భూములు ఇవ్వకపోతే రైతుల మీద కేసులు పెడతామని ఫారెస్టు అధికారులు బెదిరిస్తున్నారని అన్నారు. గ్రామస్తుంతా మూకుమ్మడిగా రోడ్డకు అడ్డంగా నిలబడి అటవీ అధికారులను నిలదీశారు. ఈ క్రమంలో పోడు రైతులు, అటవీ అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది. తమ భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని పోడు రైతులు హెచ్చరించడంతో ఫారెస్టు అధికారులు అక్కడి నుండి వెనుదిరిగారు.

## నకిలీ, నాసిరకం ఫర్టిలైజర్ దుకాణాలకు వ్యతిరేకంగా రైతుల ధర్నా



నకిలీ, నాసిరకం విత్తనాలు అమ్మితే పీడీయాక్టు నమోదు చేస్తామని వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నా ఫర్టిలైజర్ దుకాణదారులు పట్టించుకోవడం లేదని అన్నదాతలు కన్నెర్ర చేశారు. కొడంగల్, బొంరాస్ పేట్, దౌల్తాబాద్ మండలాలకు చెందిన వందలాది మంది రైతులు కొడంగల్ పట్టనంలోని ఓం ట్రేడింగ్ కంపెనీ ఫర్టిలైజర్ దుకాణం ఎదుట కూర్చున్నారు. యజమాని నిలదీయడంతో యజమాని అక్కడ నుంచి వెళ్లిపోయారు. దాంతో

రైతులంతా అంబేద్కర్ చౌరస్తాలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు.

ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని నమ్మించి తమకు నాసిరకం వరి విత్తనాలు అంటగట్టారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తీరా పంట పండిన తర్వాత 12–15 క్వింటాల్ మాత్రమే వచ్చిందని, దీంతో కనీసం పెట్టుబడి కూడా రాలేదని బాధను వ్యక్తం చేశారు. నాసిరకం వరి విత్తనాలతో ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపోయామని, తమకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ సహాయ సంచాలకుడు అక్కడకు చేరుకొని తప్పు ఎక్కడ జరిగిందో విచారణ చేపట్టి తెలుసుకొని రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## గనుల్లో గాలి సప్లై లేక కార్మికుల ఇబ్బందులు-నిరసన

మందమర్రి ఏరియా కేకే5 గనిలోని పనిస్థలాల్లో సరైన గాలి సప్లై లేక కార్మికులు తీవ్రమైన అవస్థలు పడుతున్నారు. కార్మికుల సమస్యలను చూస్తూనే సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదని కార్మికులు సంఘాల మద్దతుతో నిరసన వ్యక్తం చేసారు. గనిలోకి దిగే కార్మికులకు గాలి సప్లై తక్కువగా వుందని దాంతో కార్మికులు ఊపిరి ఆడటంలేదని, పని చేయలేక పోతున్నామని వాపోయారు. కార్నర్ ప్రాప్స్ లేదని, ఎల్ ట్రాక్ లైన్ సరిగ్గా, ఎస్టీఎల్ యంత్రాలపై ఆపరేటర్లు భయాందోళన మధ్య డ్యూటీలు చేస్తున్నామని కార్మికులు వెల్లడించారు. కార్మికుల కష్టార్జితంతో లాభాలు గడిస్తున్న సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదు. సింగరేణి ఆర్జించిన లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా ఇవ్వాలని, ఫెర్క్స్ పై ఇన్ కమ్ ట్యాక్స్ యాజమాన్యామే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## పారిశుద్ధ కార్మికుల సమ్మె

వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పని చేసే శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు రావాల్సిన మూడు నెలల పెండింగ్ వేతనాల చెల్లింపులో నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేపట్టారు. వేతనాల చెల్లింపు విషయంలో కార్మికులకు మోసం చేస్తున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కార్మికులు ఆకలి గోసతో జిహెచ్ఎంసీహెచ్ లో పారిశుద్ధ్య భద్రత పేషంట్ కేర్ సూపర్వైజర్ విభాగాల కార్మికులు ఆసుపత్రి ముందు బైఠాయించి ఉధృత ఆందోళన చేశారు. కార్మికుల వేతనాల చెల్లింపుల సమస్యను కలెక్టర్ కు, అధికారులకు తెలియజేసిన ఎలాంటి స్పందన లేకపోయింది. ఇప్పటికైనా తన వేతనాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు.

## సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేంద్రం తలపెట్టిన బొగ్గు బ్లాక్ ల వేలం ప్రక్రియ నుండి తెలంగాణ బొగ్గు బ్లాక్ లను తొలగించాలని, సింగరేణి బొగ్గు బ్లాకులను సింగరేణికే అప్పజెప్పాలని ఓపెన్ కాస్టు పేరుతో జరుగుతున్న సాగుభూముల విధ్వంసాన్ని ఆపాలనే డిమాండ్లతో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జి.ఎం కార్యాలయం ముందు జూలై 15న ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో కార్మికులు, అనేక కార్మిక సంఘాలు పాల్గొన్నాయి.

## నీట్ పరీక్ష రద్దు పై విద్యార్థుల ఆందోళన



కరీంనగర్ లో నీట్ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని, నీట్ రద్దు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వంర్యంలో విద్యార్థులు డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నీట్ సమస్యపై స్పందించ లేదు. ఈ విషయం మాట్లాడకపోవడంతో దీనికి నిరసనగా విద్యార్థులు బండి సంజయ్ ఇంటిని ముట్టడించి ఆందోళనకు దిగారు. వారు కోరిన న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకుండా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై, విద్యార్థి సంఘాలపై పోలీసులతో లాఠీ చార్జ్ చేయించాడు. ఈ దాడిలో పలువురు విద్యార్థులు గాయపడినారు.



## సెంట్రల్ లైబ్రరీలో నిరుద్యోగుల మెరుపు ధర్నా

జూలైలో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల ఆందోళనలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. చిక్కడపల్లి సిటీ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు డీఎస్సీ వాయిదా వేయాలని సాయంత్రం సమయంలో మెరుపు ఆందోళనకు దిగారు. మొదట లైబ్రరీ నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్డు మీదుగా శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న అభ్యర్థులను పోలీసులు అడ్డుకున్నారు. లైబ్రరీ నుంచి ఎవరూ

బయటకు రాకుండా గేటుకు తాళం వేయడంతో నిరుద్యోగులు అంతా అక్కడే కూర్చోని గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులు పెంచాలని, గ్రూప్-2 పరీక్షలను డిసెంబర్ లో నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. నిరుద్యోగుల నిరసనతో పెద్దెత్తున ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ దింపారు. నిరుద్యోగులు రెండు గంటలకు పైగా ఆందోళన కొనసాగింది. డీఎస్సీ వాయిదా వేయాలని నిరుద్యోగులు దిల్ సుఖ్ నగర్ లోని కమల ఆస్పత్రి ముందు రాత్రి ధర్నా చేశారు. ఇదే రోజు ఉదయం గ్రూప్-2,3 పోస్టుల పెంచాలని, డీఎస్సీ వాయిదా వేయాలని, స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలనే డిమాండ్లతో విద్యార్థి సంఘాలు కలిసి ఆందోళనకు దిగారు. వీరంతా సచివాలయాన్ని ముట్టడించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. కొంతమందిని అరెస్టు చేశారు.



## కోల్ కత్తా వైద్య విద్యార్థిని హత్యకు తెలంగాణ వ్యాప్తంగా వైద్యుల నిరసన

కోల్ కత్తాలో రెసిడెంట్ వైద్యురాలిపై హత్యాచారం, హత్యకు నిరసనగా తెలంగాణ వ్యాప్తంగా వైద్యులు పెద్దెత్తున నిరసన చేపట్టారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో వైద్యులు నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు అయ్యారు. విద్యార్థిని మృతికి సంతాపం తెలిపారు. బోధనా వైద్యురాలి హత్యను తెలంగాణ ప్రభుత్వ బోధన వైద్యుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ సంఘటన సమాజం సిగ్గుపడే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులు పనిచేస్తున్న ఆసుపత్రి ఆవరణలో అతి క్రూరంగా చంపడం తీవ్రమైన పర్యవేక్షణ లోపాన్ని ఎత్తిచూపుతుందన్నారు. దాడికి కారణమైన వాలంటీర్ సంజయ్ ను త్వరగా విచారించి శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో వైద్యుల రక్షణకు సంబంధించిన బలమైన చట్టం ఏమీ లేదు. ఇప్పటికైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.




# బీకేఏఎస్ఆర్ డివిజన్ రిపోర్టు

## ఆగస్టు 15న బూటకపు స్వతంత్రాన్ని చాటి చెబుతూ పూజారి కాంకేర్ పంచాయితీలో సభ

ఆగస్టు 15న స్వతంత్రం వచ్చిందంటూ వేడుకలు జరుపుకుంటున్నారు. ప్రజలు కోరుకున్న స్వతంత్రం రాలేదంటూ ఇది బూటకపు స్వతంత్రమని నినాదాలు ఇస్తూ, కళాకారుల ప్రదర్శనలతో ర్యాలీ ముగిసింది. సభా ప్రాగణంలో బూటకపు స్వతంత్రాన్ని తెలియజేస్తూ నల్లటి జెండాను ఎగురవేశారు.



వ్యాపారం పేరుతో మన దేశంలో అడుగుపెట్టిన బ్రిటీష్ దోపిడీ దారులు మెల్లమెల్లగా దేశ సంపదపై, ప్రజలపై పెత్తనాన్ని చెలాయిస్తూ రాజులను, రాజ్యాలను పాలిస్తూ సంపదను దోచుకుపోయారు. బ్రిటీషు వారి దోపిడీ అణచివేత ఎన్నో తిరుగుబాటు ఉద్యమాలు, పోరాటాలు నడిచాయి. ఇక్కడే ఉంటే మనుగడ ముప్పు తలపెడుతారని ఆలోచించి ఇక్కడ ఉన్న వారి ఏజెంట్లకు అధికారాన్ని అప్పజెప్పి పారిపోయారనే కట్టుకథ అల్లారు. అలా బ్రిటీషు ఏజెంట్లు దళారీ పాలకవర్గాలు పనిచేస్తూ పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను నెరవేరుస్తున్నారు. అంటూ వక్తలు మాట్లాడారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రజలపై నిత్యం దోపిడీ విధానాలను అమలు చేస్తూ పోరాడుతున్న ప్రజలపై యుద్ధానికి దిగింది. పెరుగుతున్న ఆకలి చావులు, నిరుద్యోగం, నిత్యవసర ధరలు, అత్యాచారాలు, హత్యలు, రాజ్యహింస రోజు రోజు చెలరేగిపోతున్నది. ప్రజలు కోరుకున్న స్వతంత్రం ఇది కాదు కట్టు కోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు, తినటానికి తిండి, చేయడానికి పని ఉండాలి. స్వేచ్ఛ, సమానత్వం గల సమాజంకై సాయుధ పోరాటం మరింత ఉన్నతంగా కదలాలని పిలుపునిస్తూ వక్తలు మాట్లాడారు.

జేఎన్ ఎమ్ కళాకారులు పాటలు, నాటికలను, కళారూపాలతో ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. నిత్యం కూంబింగ్ జరుగుతున్నప్పటికీ ప్రజా బలంతో ఈ సభలో 380 మంది పాల్గొన్నారు. సభ విజయవంతం అయింది.

## అమరుల వారోత్సవాలను ఘనంగా జరుపుకున్న పూజారి కాంకేర్ పంచాయితీ విప్లవ ప్రజలు

అమరుల త్యాగాలను, ఆదర్శాలను, ఆశయాలను ఎత్తిపడుతూ పూజారి కాంకేర్ పంచాయితీలో జూలై 30న అమరుల సభ జరిగింది. జననాట్య మండలి కళాకారుల డప్పుల దరువులతో, ఆట-పాటలతో విప్లవ నినాదాలతో ర్యాలీ మొదలైంది ర్యాలీగా ప్రజలందరు సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అమరుడు కామ్రేడ్ నాగేషన్న కొడుకు రామ్ చిట్టి జెండాను ఎగురవేశాడు. 6 నెలల పసికందు నుండి పండు ముసలి వరకు దేశవ్యాప్తంగా ఆఫరేషన్ కగార్ దాడిని ఎదుర్కొంటూ పోరాడుతూ 200 మంది కామ్రేడ్స్ తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు. అమరులందరికి పేరు పేరునా జోహార్లు తెలుపుతూ 2 నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.



ఆ తరువాత పూజారి కాంకేర్ జనతన సర్కార్ అధ్యక్షుడు కామ్రేడ్ నాగేషన్న అనారోగ్యంతో 2024 జనవరి లో అమరుడయినాడు. ఆయన జ్ఞాపకార్థం నిర్మించిన స్థూపాన్ని నాగేషన్న సహచరి ఆవిష్కరించింది. కామ్రేడ్ నాగేషన్న చిన్ననాటి నుండి విప్లవ రాజకీయాలను నేర్చుకొని తుదిశ్వాస వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడిన నాయకుడు ప్రజల మనస్సులో చిరస్మరణీయుడు.

కా. సాగర్ సీఆర్సీ-2 కంపెనీ కమాండర్ 25 ఏండ్ల విప్లవ జీవితంలో శత్రువుపై పీఎల్ జీఏ చేసిన దాడులలో పాల్గొని పోరాడిన వీరయోధుడు. కా. మణిరాం సీఆర్సీ-2 కంపెనీ పీపీసీ మెంబర్ 10 సం. రాల విప్లవ జీవిత ఆచరణను, శత్రువు పై పీఎల్ జీఏ చేసిన అనేక దాడులలో పాల్గొన్నాడు. వీరితో పాటు ఈ మధ్య కాలంలో తెలంగాణలో అమరులైన అమరుల చరిత్రలను వక్తలు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర దోపిడీ పాలక వర్గాల కగార్ దాడి తీవ్రతరం చేసి పార్టీని నిర్మూలించే దుష్ట లక్ష్యాన్ని ఓడించాలని జల్-జంగల్-జమీన్ అధికారంకై అమరుల దారిలో నడవాలని వక్తలు మాట్లాడారు.

ఈ సభలో అమరుల స్మృతులను గుర్తుచేసుకుంటూ జననాట్య మండలి కళాకారులు అమరుల పాటలు, నాటికలు ప్రదర్శించారు. ఈ సభ కార్పొరేట్ సెక్యూరిటీ మధ్యలో ప్రజల మద్ధతుతో నిర్బంధాన్ని చేదిస్తూ సభ విజయవంతంగా జరిగింది. ఈ సభకు 382 మంది ప్రజలు హాజరైనారు. సభ విప్లవ సంప్రదాయాలతో 6 గం. పాటు జరిగింది. అమరుల కలల సాకారానికై పోరాటంలో అందరూ మరింత ఉత్తేజంతో పోరాడాలని వక్తలు సభలో మాట్లాడారు. ఈ సభకు కామ్రేడ్ జగదీష్ అధ్యక్షత వహించాడు.

## చెన్నాపురం పంచాయితీలో అమరుల త్యాగాలను ఎత్తిపడుతూ సభ నిర్వహణ

అమరుల త్యాగాలను ఎత్తిపడుతూ ఆగస్టు 2వ తేదీన అమరుల వారాన్ని స్మరించుకుంటూ సభ జరిగింది. ముందుగా పార్టీ జెండా ఎగరవేసి అమరులకు 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. అమరులందరికీ పేరు పేరున నివాళి అర్పిస్తూ విప్లవ నినాదాలతో సభ ప్రారంభమైంది.

దేశంలో సంపదను, ప్రజల శ్రమ శక్తిని సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదారులకు, బడా బూర్జువా భూస్వామ్య వర్గాలకు దోచిపెట్టే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయి. అందులో భాగంగానే బీజేపీ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి హిందూరాష్ట్ర నిర్మాణాన్ని, మావోయిస్టు రహిత దేశాన్ని స్థాపించే దుష్ట లక్ష్యంతో ఆపరేషన్ కగార్ దాడిని ప్రారంభించింది. ఆపరేషన్ కగార్ పేరుతో ప్రజలపై అంతిమ యుద్ధానికి దిగింది. ఈ యుద్ధం 6 నెలల పసిపాపను కూడా వదలలేదు. నిత్యం పోలీసు కూంబింగుల మధ్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ అమాయక ఆదివాసీ ప్రజలను పదుల సంఖ్యలో హత్యలు చేస్తున్నది.

కగార్ దాడిని ఎదుర్కొంటూ ప్రజలు, పీఎల్ జీఏ కామ్రేడ్స్ పోరాడుతూ తమ అమూల్యమైన నెత్తురు చిందించారు. ఆ అమరుల త్యాగాలను, ఆదర్శాలను, ఆశయాలను ఎత్తిపడుతూ జల్-జంగల్-జమీన్ అధికారంకై పోరాడాలని పోరాడితే మన బ్రతుకులు మారుతాయని అంతిమ విజయం ప్రజలదేనంటూ వక్తలు మాట్లాడారు. ఈ సభకు 120 మంది ప్రజలు హాజరైనారు. చుట్టూ పోలీసు క్యాంపుల మధ్యలో ప్రజల సహకారంతో రక్షణలో ఈ సభ విజయవంతంగా నడిచింది. ఈ సభకు కా. బాలు అధ్యక్షత వహించాడు. అమరుల వారోత్సవాలను గతవారం రోజుల ముందు నుండి పోస్టర్స్, బ్యానర్స్ ద్వారా ప్రచారం చేయడం జరిగింది. ▲

# ఆదర్శ గెరిల్లా కమాండర్, స్నైపర్, సైనిక యోధుడు కామ్రేడ్ అన్నే సంతోష్ (సాగర్, శ్రీధర్) కు ఎర్రెర్రని దండాలు

కామ్రేడ్ అన్నే సంతోష్ అలియాస్ శ్రీధర్, సాగర్ 06 ఏప్రిల్ 2024న కర్రెగుట్టపై పిట్టపడా అడవిలో నరహంతక గ్రేహౌండ్స్ పోలీస్ మూకలు చేసిన దొంగ చాటు దాడిలో అన్నే సంతోష్ తుది శ్వాస విడిచాడు. ఈ దాడిలో కా. అన్నే సంతోష్ తో పాటు రీజినల్ కంపనీలోని ప్లటూన్ పార్టీ కమిటీ సభ్యుడు కా. మనీరామ్, దండకారణ్యంలోని మొదటి బెటాలియన్ సభ్యుడు కా. లక్ష్మణ్ లు కూడా అమరులయ్యారు. కా. సాగర్ అమరుడయ్యే నాటికి సెంట్రల్ రీజినల్ కంపనీ-2 కమాండర్ గా, కంపెని పార్టీ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలను నిర్వహిస్తున్నాడు.



కా. సంతోష్ ది భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం, అంకూశపురం గ్రామం. కా. సంతోష్ తల్లిదండ్రులు సమ్మక్క, ఐలోని లకు నలుగురి సంతానం. అందులో కా. సంతోష్ అందరి కంటే పెద్దవాడు. ఇద్దరు తమ్ముళ్ళు కవలలు రామ, లక్ష్మణ్ లు, చెల్లి హైమ వున్నారు. అమరుడు అయ్యే నాటికి కా. సంతోష్ కు 42 సంవత్సరాలు వుంటాయి. వీరిది రైతుకూలీ కుటుంబం. వారికున్న కొద్ది పాటి భూమిలో వ్యవసాయం చేసి జీవనం గడిపేవారు. అంకూశపురంలో 7వ తరగతి వరకు చదువుకున్నాడు. ఆజాం నగరం హాస్టల్ లో ఉండి 10వ తరగతి చదివాడు. పేదరికం కావడంతో చదువుకునేంత ఆర్థిక స్తోమత లేక 10వ తరగతి చదువు మధ్యలోనే ఆపివేశాడు. కుటుంబం గడువడానికి మోటర్ ఫీల్డ్ ను ఎంచుకుని లారీ డ్రైవర్ గా పని చేశాడు. తన తరువాత తమ్ముడు రాము కూడా డ్రైవర్ గానే పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. వ్యవసాయాన్ని నమ్మిన తల్లిదండ్రులు, మోటర్ ఫీల్డ్ ను ఎంచుకున్న అన్నదమ్ముళ్ళు రాత్రింభవళ్ళు కష్టపడినప్పటికీ కుటుంబం యొక్క పేదరికం పోలేదు. తన కుటుంబమే కాకుండా పేదరికంలో మగ్గుతున్న అనేక మంది జీవితాలను చూశాడు. అంతే కాకుండా సమాజంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంఘీక అసమానతలకు కారణాలను వెతికాడు. తాను కుటుంబం కోసం కష్టపడుతున్న దశలో సామాజిక నిర్మాణంలో అంతస్సంబంధాలను అర్థం చేసుకున్నాడు. నేటి భారత సామాజిక పునాది కుల ఆధారిత బ్రాహ్మణీయ హిందుత్వ భూస్వామ్యం, దళారీ నిరంకుశ బూర్జువా వర్గం, సామ్రాజ్యవాదుల దోపిడి విధానాలేనని వర్గ పోరాటాల నుండి అర్థం చేసుకున్నాడు. దోపిడి వర్గాలను తుద ముట్టించి పేదరికాన్ని నిర్మూలించాలని కలలు కన్నాడు.

90 దశకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మైదాన, గ్రామీణ ప్రాంతాలలో ఉవ్వెత్తున ఎగిసి పడిన భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలు, ఫారెస్టు జులుంకు వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటాలు కా. అన్నే సంతోష్ ను ఉత్తేజ పరిచాయి. దీనికి తోడు ఆనాటికే మహదేవ్ పూర్ ఏరియా అటవీ ప్రాంతాలలో సీపీఐ(ఎంఎల్) పీపుల్స్ వార్ పార్టీ ప్రజల్లో బలమైన నిర్మాణ పునాది వేసుకుంది. ప్రతి పల్లే పల్లెని, ప్రతి మనిషిని విప్లవ రాజకీయాలు చైతన్య పరిచాయి. రైతు-కూలీ సంఘాలకే సర్వాధికారాలు అనే నినాదం ప్రజల రాజకీయాధికారానికి ప్రత్యామ్నాయంగా మారింది. ఈ విప్లవ దశలో దేశ విముక్తి ఉద్యమాల మధ్య పెరిగిన కా. సంతోష్ లో ఆ ఉద్యమాల ప్రభావం సహజంగానే ప్రేరణను కలిగించాయి. జీవిత ప్రారంభ దశ నుండే గట్టిగా ఒంట బట్టించుకున్న భావనలు ప్రజల సేవకు అంకితమై పని చేయాలనే తపనను మరింతగా పెంచాయి. మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని శాస్త్రీయ సిద్ధాంతముగా విశ్వసించి తాను ఒక విప్లవకారుడుగా మారాలని కలలు కన్నాడు. భారత దేశంలో దోపిడి వర్గాలైనా భూస్వామ్య, దళారీ నిరంకుశ బడా పెట్టు బడిదారి, సామ్రాజ్యవాదుల పునాదులపై నిర్మించబడిన అర్ధ వలస-అర్ధ భూస్వామ్య దోపిడి

పీడనలను కార్మిక వర్గ సిద్ధాంతం వెలుగులో రూపు మాపి మనిషిని మరో మనిషి దోచుకోని సమాజాన్ని నిర్మించాలనుకున్నాడు. ప్రజల రాజకీయ అధికారాన్ని నెలకొల్పే ఒక నూతన సమాజాన్ని నిర్మించాలని భావించాడు. ఈ రాజకీయ లక్ష్యాన్ని సాధించడానికి దీర్ఘకాలిక సాయుధ పోరాట పంథాయే సరైనా మార్గమని భావించి సీపీఐ(పీపుల్స్ వార్) పార్టీలోకి వెళ్ళాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు. భారత విప్లవంలో ఒక పౌరుడిగా చురుకైన కీలకమైన పాత్రను పోషించాలనుకున్నాడు. మానవ జాతిని దోపిడి పీడనల నుండి విముక్తి వైపు నడిపే కార్మిక వర్గంలో కలిసి ప్రజల పక్షపాతిగా మారాడు. ఉన్నతమైన, కష్ట సాధ్యమైన గమ్యంలో తన ప్రయాణాన్ని ఎంచుకొని 2000 సంవత్సరంలో సీపీఐ(ఎంఎల్) పీపుల్స్ వార్ పార్టీలో చేరాడు. 2000 సంవత్సరంలో దళంలో చేరినప్పటికీ క్యాంపెయన్ టీమ్ ల నుండే తన విప్లవ ప్రస్థానం మొదలయింది.

విప్లవ రాజకీయాల భావజాలాన్ని ప్రచారం చేయడానికి క్యాంపెయిన్ టీమ్ లు గ్రామాల్లో తిరిగేవి. కా. అన్నే సంతోష్ ఆ టీమ్ ల వెంట తిరిగాడు. ఈ కాలంలో తన చైతన్యం వికసించడానికి అనువైన వాతావరణం కార్మిక వర్గ సిద్ధాంత భావజాలాన్ని ప్రచారం చేసే క్యాంపెయిన్ బ్యాచ్ ల ద్వారా లభించింది. క్యాంపెయిన్ బ్యాచ్ ల వెంట వుంటూ ప్రజా మీటింగ్ లకు హాజరు కావడం వలన అనేక మంది ప్రజలను కలిసే అవకాశం లభించింది. తద్వారా ప్రజల నుండి చాలా విషయాలు నేర్చుకొన్నాడు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సమస్యలకు పరిష్కారాలు కూడా చెప్పాడు. ప్రజల్లోకి నిరంతరం వెళ్ళడం వలన శ్రీధర్ పేరు ప్రజలల్లో సుపరిచితం అయింది. ఈ సమయంలోనే మన పార్టీ పిలుపు మేరకు 2000 సంవత్సరంలో కాటారం లోకల్ ఆర్గనైజేషన్ స్క్వాడ్ (ఎల్ఓఎస్) దళంలో చేరాడు. తాను దళంలో చేరే నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1996 అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ, ప్రపంచ బ్యాంక్ ఏజెంట్ చంద్రబాబు నాయుడు సామ్రాజ్యవాదుల అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజా ఆందోళనలపై పెద్ద ఎత్తున దాడులకు పూనుకున్నాడు. ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న పీపుల్స్ వార్ పార్టీని నిర్మూలించే లక్ష్యంతో నిషేధాన్ని కొనసాగిస్తూ ఎల్ఐసీ విధానాలను అమలు చేశారు. నిర్బంధ విధానాలను తీవ్రతరం చేస్తూ ప్రజాస్వామిక వాదులను, ప్రజా సంఘాల నాయకత్వాన్ని నల్లదండు ముఠాల ద్వారా కౄరంగా హత్యలు చేయించారు. సాధారణ ప్రజలను, విప్లవ ప్రజా సంఘాల్లో పని చేస్తున్న వారిని పట్టుకుని కాల్చి చంపారు. ఈ హత్యలను ఎన్ కౌంటర్లుగా చిత్రీకరించడానికి కట్టు కథలను సృష్టించింది. గ్రేహౌండ్స్ బలగాలను, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను మైదాన, అటవీ ప్రాంతాలలో వేలాది బలగాలను మోహరించి, పెద్ద యెత్తున కూంబింగ్ లు చేపట్టి దళాలపై కౄరమైన నిర్బంధాన్ని కొనసాగించింది. ఫలితంగా ఉత్తర తెలంగాణలో పీపుల్స్ వార్ పార్టీ 2000 నాటికి దెబ్బతినడం ప్రారంభమైంది. ఈ నిర్బంధంలో జరిగిన నష్టాలను, కష్టాలను చూసి అధైర్య పడలేదు. వెనకడుగు వేయలేదు. తాను ఆశించిన రాజకీయ లక్ష్యాన్ని సాధించడానికి ప్రగాఢ విశ్వాసంతో ముందుకు సాగాడు.

2000 నుండి 2002 వరకు కాటారం ఎల్ఓఎస్ లో క్రియాశీలక సభ్యుడుగా పని చేశాడు. మహదేవ్ పూర్ ఏరియాలో శ్రీధర్ పేరుతో ప్రజలను కలిశాడు. కుటుంబ సభ్యుడి లాగా ప్రజల్లో కలిసి పోయేవాడు. కా. సంతోష్ స్థానికుడు కావడం వలన ప్రజలు అక్కున చేర్చుకున్నారు. మహదేవ్ పూర్ ఏరియాలో శ్రీధర్ అంటే తెలియని వారు వుండరు. అంతగా ప్రజలతో మమేకం అయి వారి ఆదరాభిమానాలు పొందాడు. ప్రజలంటే తనకు ఎనలేని ప్రేమ, అభిమానం, విశ్వాసం. అందుకే ప్రజల సేవకు అంకితమయ్యాడు.

మైదాన ప్రాంతాల్లో 1996 నుండి తీవ్రమైన దమనకాండ కొనసాగడంతో మైదాన ఉద్యమం దెబ్బతింటూ వచ్చింది. దెబ్బతిన్న విప్లవోద్యమాన్ని పునర్ నిర్మించడానికి కా. సంతోష్ ను కాటారం దళం నుండి పెద్దపల్లి ఏరియాకు బదిలి చేసింది. పార్టీ నిర్ణయాన్ని శిరసావహించి 2002లో పెద్దపల్లి ఉద్యమ నిర్మాణంలో భాగమయ్యాడు. అక్కడ సంవత్సరం వరకు పని చేశాడు. ఆ తరువాత మైదాన ప్రాంత గెరిల్లా యుద్ధ చర్యలను పెంపొందించడానికి కా. శ్రీధర్ ను 2003లో యాక్షన్ టీమ్ లో సభ్యుడిగా పంపింది. ఈ సమయంలో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ అటాక్ ప్రూఫ్ పోలీసు స్టేషన్ ధ్వంసం చేయాలనే పథకాన్ని రూపొందించి డైరెక్షన్స్ మైన్స్ ఇంప్రువైజ్ చేసింది. అందులో భాగంగానే మహదేవ్ పూర్ మండల కేంద్రంలో వున్న స్టేషన్ ను ధ్వంసం చేయాలని నిర్ణయం జరిగింది. బస్సులో డైరెక్షన్ మైన్స్ ను తీసుకెళ్ళి పేల్చడం జరిగింది. పోలీస్ స్టేషన్ స్వల్పంగా ధ్వంసం అయింది. ఇందులో కా. అన్నే సంతోష్ కు డ్రైవర్ బాధ్యతను అప్పగించారు. డైరెక్షన్ మైన్స్ తో వున్న బస్సును స్టేషన్ ముందు సరైనా డైరెక్షన్ లో నిలిపి వుంచడంలో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించాడు.

యాక్షన్ టీం రద్దు చేసిన అనంతరం 2004లో కరీంనగర్ డివిజన్ పరిధిలో వున్న స్పెషల్ గెరిల్లా స్క్వాడ్(SGS)లో డిప్యూటీ కమాండర్ గా బాధ్యతలు చేపట్టాడు. మన పార్టీ గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడానికి ఆయుధాలు అవసరం కావడంతో ఒడిశా రాష్ట్రం, కోరపుట్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ తో పాటు వివిధ పోలీస్ స్టేషన్ లపై దాడి చేసి, పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని ప్లాన్ చేసింది. ఈ దాడిని సఫలం చేయడానికి ఆయా జోన్ల నుండి పి.ఎల్.జీ.ఏ బలగాలను కేంద్రీకరించింది. అందులో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ నుండి వెళ్ళిన కొద్ది మందిలో కరీంనగర్ డివిజన్ SGS నుండి కా. అన్నే సంతోష్ కు రెయిడ్ లో పాల్గొవాలనే పిలుపు పార్టీ నుండి వచ్చింది.

సంతోషంతో పార్టీ పిలుపును అంగీకరించాడు. 2004 ఫిబ్రవరిలో మన పి.ఎల్.జీ.ఏ అనేక పోలీసు స్టేషన్లపై ఒకే సమయంలో రెయిడ్ చేసి 700పైగా తుపాకులు, తూటాలు స్వాధీనం చేసుకొని పెద్ద విజయాన్ని సాధించిన విషయం ప్రజలందరికి తెలిసిందే. ఈ రెయిడ్ కోసం మన పీఎల్జీఏ బలగాలను తరలించడం, స్వాధీనం చేసుకున్న ఆయుధాలను తీసుకొచ్చే వాహనానికి డ్రైవర్ బాధ్యతను అప్పగించారు. అత్యంత ధైర్య సాహసాన్ని ప్రదర్శించి మన బలగాలను, స్వాధీనం చేసుకున్న ఆయుధాలను సురక్షితంగా తీసుకొచ్చాడు.

ఒడిశా రాష్ట్రం నయాగడ్ జిల్లా కేంద్ర హెడ్ క్వాటర్ పై దానికి అనబంధ గా ఉన్న ఔటు పోర్టులపై ఒకే సారి రైడ్ చేసి తుపాకులు, తూటాలు స్వాధీనం చేసుకున్నారు. అందులో కూడా కామ్రేడ్ సాగర్ డ్రైవర్ గా తన బాధ్యతను అత్యంత ధైర్య సాహసాన్ని ప్రదర్శించి పి.ఎల్.జీ.ఏ బలగాలను, తుపాకులను సురక్షితంగా తీసుకొచ్చినాడు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సింగరేణి కార్మికులను సంఘటితం చేసి సికాస ఉద్యమానికి ఊపిరి పోయడానికి ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ కమిటీ కృషి చేసింది. 2005లో సింగరేణి ఉద్యమాన్ని నడుపడానికి ప్రత్యేక దళాన్ని వేసింది. ఆ దళంలోకి కా. అన్నే సంతోష్ ను కూడా పంపాము. పార్టీ నిర్ణయం మేరకు SGS నుండి సింగరేణి కోల్ బెల్ట్ కు ఏరియా కమిటీ సభ్యుడుగా వెళ్ళాడు. 2004 మన పార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా చర్చలను విఫలం చేయడానికి ఎన్ కౌంటర్లకు పూనుకుంది. 2005 ఫిబ్రవరిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శివ్వారం గ్రామం వద్ద అదే దళంలో పని చేస్తున్న కృష్ణ పేరుతో వున్న సభ్యుడు కోవర్టుగా మారి, వాడు ఇచ్చిన సమాచారంతో సింగరేణి కోల్ బెల్ట్ దళాన్ని వందలాది పోలీసు బలగాలు చుట్టుముట్టి దాడి చేశాయి. ఈ దాడిలో ఐదుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు. కా. అన్నే సంతోష్ ఈ దాడి ప్రతిఘటిస్తూ సురక్షితంగా బయట పడ్డాడు. ఈ ఘటన సింగరేణి ఉద్యమానికి తీరని నష్టాన్ని కలిగించింది. తాత్కాలికంగా ఆ దళాన్ని రద్దు చేయడం జరిగింది. దీనితో కామ్రేడ్ అన్నే సంతోష్ తిరిగి 2005లో కంబాట్ పీఎల్ కు వెళ్ళి బాధ్యతలు చేపట్టాడు. 2008 వరకు పీఎల్ లో డిప్యూటీ కమాండర్ గా బాధ్యతలను నిర్వహించాడు.

దండకారణ్యం, బీహార్, ఝార్ఖండ్ లను విముక్తి ప్రాంతాలు ఏర్పర్చాలి, గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా మలచాలనే కేంద్ర కర్తవ్యాన్ని సాధించడానికి మధ్య రీజియన్ లో కంపెనీ స్థాయి నిర్మాణాలను చేపట్టాలని మన పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయించింది. 2009లో సెంట్రల్ రీజినల్ కంపనీ-2 నిర్మించారు. ఉత్తర తెలంగాణ నుండి కంపెనీ-2లోకి పంపిన వారిలో కా. అన్నే సంతోష్ ఒక్కడు. అనాటి నుండి అమరత్వం చెందే వరకు సెక్షన్ కమాండర్ గా, ప్లటూన్ కమాండర్ గా, కంపెనీ కమాండర్ గా, కంపెనీ పార్టీ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలను నిర్వర్తించాడు. కంపెనీలో సుదీర్ఘకాలం పని చేస్తూ సెంట్రల్ రీజియన్ వ్యాప్తంగా తెలంగాణ, ఏఓబీలలో రాజకీయ, సైనిక, నిర్మాణ కృషిలో భాగస్వామ్యం అయ్యాడు. 2010లో సీవైపీసీ లోకి ప్రమోట్ కాబడినాడు. సీవైపీసీలో వుంటూ ప్లాటూన్ కమాండర్ బాధ్యతను తీసుకున్నాడు. కా. సాగర్ తనకు పార్టీ ఇచ్చిన బాధ్యతలను ఎంతో అంకిత భావంతో నిర్వహించాడు.

సెక్షన్ కమాండర్, పీపీసీఎం గా వుంటూ రోజు వారి పనులలో పెట్రోలింగ్, సెంట్రీ, వంట లాంటి అన్ని పనులలో పాల్గొనేవాడు. కా. సాగర్ కోయ భాష చాలా పట్టుదలగా నేర్చుకోవడానికి ప్రయత్నించేవాడు.

ప్లాటూన్ కమాండర్ గా, కార్యదర్శి గా ఉండి క్యాడర్ చైతన్యాన్ని పెంపొందించడం కోసం క్లాస్ లు బోధించాడు. రాజకీయ విషయాలను అందరితో చర్చించేవాడు. సభ్యుల అందరి అనారోగ్య సమస్యలను, అలాగే కుటుంబ సమస్యలను వారితో చర్చించి తెలుసుకునేవాడు. సమస్యను అర్థం చేయించేవాడు. బాధల్లో వున్న కామ్రేడ్స్ కు రాజకీయాలు చెప్పి ఓదార్చేవాడు. రాజకీయంగా బలహీన పడిన కామ్రేడ్స్ కు ధైర్యం చెప్పి కంపెనీలో నిలబెట్టడానికి ప్రయత్నించేవాడు. అలా ఎంతో మంది కామ్రేడ్స్ ను కంపెనీలో నిలబెట్టాడు.

కా. సాగర్ కు కీళ్ళ నొప్పులు ఉండేవి. కానీ తనకి ఎంత అనారోగ్యంగా ఉన్నా ఇతర కామ్రేడ్స్ అనారోగ్య సమస్యలను పరిష్కరించేవాడు. ఎలాంటి సమస్య వచ్చినా బాధ్యతయుతంగా చెప్పేవాడు. కంపెనీలో అందరితో కలిసి మెలసి వుండేవాడు.

ప్లటూన్ కమాండర్ గా తనకు అప్పగించిన పనులను బాధ్యతాయుతంగా, చొరవతో పూర్తి చేసేవాడు. ప్లటూన్ ను సైనిక, ప్రొటక్షన్ చర్యలను విజయంతంగా నడిపించేవాడు. సీఆర్సీ కంపెనీ-2 గెరిల్లా యుద్ధ చర్యలలోనే పాల్గొనడం కాకుండా సీసీ, తెలంగాణ, ఏఓబి దండకారణ్యం జోన్ల కమిటీ మీటింగ్స్ వంటి అనేక రక్షణ బాధ్యతలను కూడా నిర్వహించింది. ఇందులో కా. సాగర్ బాధ్యత కూడా క్రియాశీలంగా వుంది. కమిటీ ఇచ్చిన బాధ్యతలను కా. సాగర్ వెనుకాముందు కాకుండా చేసేవాడు. కా. సాగర్ రాజకీయ చైతన్యాన్ని చూసి పై కమిటీ 2016 లో కంపెనీ కమాండర్ గా బాధ్యతలను ఇచ్చినప్పుడు ధైర్యంగా స్వీకరించాడు. 2016లో ఒడిశా-ఏఓబీ ప్రాంతం వెళ్లి అక్కడ కమిటీ ఇచ్చిన బాధ్యతలను పూర్తి చేశాడు. అక్కడ పరిస్థితులను బట్టి చిన్న చిన్న చర్యలను చేయడం జరిగింది. ఈ ప్రతిఘటనలో కంపెనీ కమాండర్ గా కొన్ని గెరిల్లా చర్యలకు నాయకత్వం కూడా వహించాడు. ఉద్యమ అవసరాల రీత్యా ఒడిశా రాష్ట్రం వెళ్ళినప్పుడు స్థానిక ప్రజల భాషను, ఒడియా భాషను కొద్ది కొద్దిగా

నేర్చుకున్నాడు. అక్కడ ప్రజల సమస్యలను కూడా అధ్యయనం చేశాడు. కొత్తగా వెళ్ళిన ప్రాంతాలలో ప్రజలతో కూడా త్వరగా కలిసిపోయేవాడు. అనారోగ్యానికి గురైన ప్రజలకు తనకు తెలిసిన మేరకు చికిత్సను అందించేవాడు.

## సైనిక చర్యల్లో కామ్రేడ్ సాగర్ పాత్ర

కామ్రేడ్ సాగర్ అనేక సైనిక చర్యల్లో పాల్గొని యుద్ధంలో ఎంతో అనుభవాన్ని సంపాదించాడు. రైడ్స్, ఆంబుష్ లలో పాల్గొని యుద్ధ టెక్నిక్స్ ను నేర్చుకున్నాడు. ఒక మంచి పోరాట యోధుడుగా అభివృద్ధి అయినాడు. కా. సాగర్ తన చైతన్యంతో సెక్షన్ కమాండర్ నుంచి మొదలు పెట్టి కంపెనీ కమాండర్, కంపెనీ కార్యదర్శి వరకు అభివృద్ధి అయినాడు.

2009లో ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా దామన్ జోడి (నాల్కో) క్యాంపు పైన రైడ్ చేసాము. 9 గంటల పాటు పోరాడి 12 మంది పోలీసులను చంపి. 11 తుపాకులు స్వాధీనం చేసుకుని విజయవంతం అయ్యాము. ఆ ఘటనలో పోరాడుతూ సీఆర్సీ కంపెనీ–2 సభ్యులు కా. కీర్తి, కా. రఘు, కా. సుక్రామ్ లు అమరులయినారు. ఈ రైడ్ లో కా. సాగర్ బస్సు డ్రైవర్ గా పని చేసాడు. అంతేకాక యుద్ధంలో సాహసోపేతంగా పోరాడడంలో ముఖ్య భూమికను పోషించాడు.

2009లో ఒడిశా రాష్ట్రం కొరాపుట్ జిల్లా లో ఉన్న నియంగిరి మస్కోట్ పోలీసు అవుట్ పోర్స్ పైన మన పీఎల్ జీఏ దాడి చేసి 9 ఎం ఎం పిస్టల్, 80 వేలు డబ్బులతో పాటు యుద్ధ సామాగ్రిని కూడా శత్రువు నుండి స్వాధీనం చేసుకొన్నాము. అదే సమయంలో గోవిందపురం పంచాయితిలో ప్రభుత్వం నిర్మించిన ఒక పెద్ద డ్యాం వల్ల ఆ పంచాయితీలో ఉన్న గ్రామాలు నీట మునిగిపోతుండడంతో అక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని చూసిన పీఎల్ జీఏ, ప్రజలు కలిసి డ్యాం పైన దాడిచేసి ఒక టెకేదార్ ను చంపి, 9 వాహనాలకు నిప్పు పెట్టి, 8 క్వింటాళ్లు జిలిటిన్, 400 డిటోనెటర్, ఒక 12 బోర్ తుపాకితో పాటు యుద్ధ సామగ్రి పి.ఎల్.జీ.ఏ స్వాధీనం చేసుకున్నది. ఈ ఘటనలలో కా. సాగర్ ముఖ్య పాత్ర పోషించాడు.

తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా చర్ల ప్రాంతం సత్యనారాయణ పురంలో ప్రభుత్వ బ్యాంకు పైన 2009లో దాడిచేసి 15 లక్షల 70 వేల రూపాయలు, 1 మోటార్ సైకిల్ ను పి.ఎల్.జీ.ఏ స్వాధీనం చేసుకున్న ఘటనలో కా. సాగర్ కూడా పాల్గొన్నాడు.

6 ఏప్రిల్ 2010 చత్తీస్ గడ్ రాష్ట్రం సుక్మా జిల్లా చింతల్ నార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖరం గ్రామం వద్ద మన పిఎల్జీఏ అత్యంత సాహసోపేత దాడి చేసింది. ఈ దాడిలో 76 మంది పోలీసులు మరణించారు. అనేక మంది పోలీసులు గాయాల పాలయ్యారు. ఈ ఘటనలో కా. సాగర్ ఒక ప్లటూన్ కు కమాండర్ గా నాయకత్వం వహించాడు. తనకి ఇచ్చిన బాధ్యతల వెనుక ముందు కాకుండా సమన్వయిస్తూ శత్రువుతో ధైర్యంగా నిలబడి తాను పోరాడుతూ ప్లాటూన్ ను యుద్ధ రంగంలో నిలబెట్టాడు. శత్రువుతో హోరాహోరిగా పోరాడుతూ రీజినల్ 2 కంపెనీ లో ముగ్గురు కామ్రేడ్స్ రాజు, రతన్, మంగులు అమరులయినారు.

2012లో ఒడిశా రాష్ట్రం కందమాల్ జిల్లా లో డెలిబిరేట్ ఆంబుష్, కోటగూడ శ్రీరాంపూర్ మధ్యన చేశారు. ఈ ఆంబుష్ లో కా. సాగర్ మొదటి అసాల్ట్ టీంలో వుండి విరోచితంగా పోరాడాడు. ఈ దాడిలో ముగ్గురు బీఎస్ఎఫ్ పోలీసులు చనిపోయారు. నలుగురు గాయపడ్డారు.

అలాగే 2013 ఛత్తీస్ గడ్, తెలంగాణ బార్డర్ లో గస్తీ కోసం వచ్చిన గ్రేహౌండ్స్ పోలీసులపైన కూర్నపల్లి గ్రామంలో ఆంబుష్ చేసి ఒకరిని చంపి, ఇద్దరికి గాయాలు చేయడం జరిగింది. ఈ చర్య తెలంగాణ ప్రభుత్వాన్ని గందరగోళానికి గురి చేసింది. ఈ ఘటనలో కూడా కా. సాగర్ ముందు వరుసలో వున్నాడు.

2020 వేసవిలో మన పార్టీని పెద్ద దెబ్బతియడానికి ఎర్రం, బొట్టెం, రాసం డీఆర్జీ, సీఆర్ పీఎఫ్, గ్రేహౌండ్స్ బలగాను వేలాదిగా మోహరించారు. అణిచివేతకు దూకుడుగా వచ్చిన పోలీసులను మన పీఎల్జీఏ చుట్టుముట్టి రోజంతా పోరాడి శతృవు అభియాన్ ను విఫలం చేసింది. కా. సాగర్ ఈ ఘటనలో కంపెనీ కమాండర్ గా ఉన్నాడు. శతృవు కురిపించిన వేలాది తూటాలకు, గ్రేనేడ్స్ చప్పుళ్ళకు భయపడకుండా శతృవుతో జరిగిన విరోచిత పోరాటంలో కంపెనీని ముందు వరుసలో వుంచాడు.

2021లో బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ జీరగూడెం అడవుల్లో పీఎల్జీఏపై దాడి చేయడానికి 2000ల మంది పోలీసు బలగాలను మోహరించారు. అందులో ఏడు వందలకు పైగా వున్న సీఆర్పీఎఫ్, కోబ్రా, డీఆర్జీ బలగాలను మన పీఎల్జీఏ చుట్టుముట్టి దాడి చేసింది. ఈ దాడిలో 23 మంది పోలీసులు మరణించారు. అనేక మంది పోలీసులు గాయాల పాలయ్యారు. అత్యధిక మంది పోలీసులు పారిపోయారు. 17 తుపాకులను పీఎల్జీఏ స్వాధీనం చేసుకుంది. కా. సాగర్ 3వ అసాల్ట్ కంపెని కమాండర్ గా ఉన్నాడు. శత్రువును నిర్మూలించడంలో ఘటన సఫలం అయ్యే ఆఖరి వరకు కంపెనీని సమన్వయిస్తూ ముఖ్య పాత్ర పోషించాడు.

2024 జనవరి 16 న ధర్మారం దగ్గర కొత్తగా నిర్మించిన పోలీస్ క్యాంపు పైన మన పీఎల్ జీపి, మిలిషియా, ప్రజలు కలిసి చేసిన దాడిలో పోలీ  క్యాంపు పూర్తిగా ధ్వంసం అయి 76 మంది పోలీసులు చనిపోయారు. 90 మంది పోలీసులు గాయపడ్డారు. ఈ ఘటన విజయవంతం అయింది. ఈ ఘటనలో కా. సాగర్ హెడ్ క్వాటర్ కంపెనీకి కమాండర్ గా పాల్గొన్నాడు. కంపెనీని సమన్వయిస్తూనే మరోపక్క దాడిలో గాయపడిన, అమరులయిన పీఎల్జీఏ కామ్రేడ్స్ ను సురక్షితంగా తరలించే పాత్ర పోషించాడు. కా. సాగర్ కమాండర్ అయినా కూడా సభ్యుడు లాగానే ఉండి ప్రతీ విషయంలో నిర్ణయించడంలో కామ్రేడ్ సాగర్ కూడా ముఖ్య భూమిక ఉన్నది.

ధర్మారం పోలీసు క్యాంపుపై దాడి చేసిన తరువాత మరొక్క చోట శత్రువును నిర్మూలించే అవకాశం వుండడంతో పీఎల్జీఏను బెటాలియన్ స్థాయిలో మోహరించబడింది. ఇదే సమయంలో 2024 జనవరి 30వ తేదీన పోలీసులు క్యాంపు వేయడానికి జీరగూడెం గ్రామానికి వచ్చారు. ఈ సమాచారం తెలిసి అవుటర్ లో ఉన్న బ్యాచ్ పైన మన పీఎల్జీఏ దాడి చేసింది. ముగ్గురు సీఆర్పీఎఫ్ పోలీసులు చనిపోయారు, 15 మంది గాయాలు అయ్యారు. ఈ ఘటనలో కూడా కా. సాగర్ పాల్గొన్నాడు. 2006లో మురికినార్ రైడ్ లో కూడా పాల్గొన్నాడు. పార్టీ కేంద్ర కర్తవ్యాన్ని సాధించడానికి గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేసే గెరిల్లా యుద్ధ చర్యల్లో చురుకైనా పాత్ర పోషించాడు. రాజకీయ లక్ష్యానికి, గెరిల్లా చర్యల మధ్య అంతస్సంబంధాన్ని అర్ధవంతమైన సంబంధంలో వీర గెరిల్లాల పాత్రను అర్ధం చేసుకోలేని వాడు హింస ప్రవృత్తిగా మాత్రమే భావిస్తాడు.

కా. సాగర్ చిన్న, మధ్య, పెద్ద రకం అనేక గెరిల్లా చర్యల్లో పాల్గొని యుద్ధంలో మంచి అనుభవాన్ని సంపాదించాడు. ప్రతీ యేడు టీసీఓసీలో కమాండ్ సభ్యుడుగా వుంటూ తన వంతు పాత్ర పోషించాడు. శత్రువు ఇన్ఫార్మర్లను నిర్మూలించడంలో పాలుపంచుకున్నాడు.  అలాగే మిలిటరీ నియమాలను, క్రమశిక్షణను, పార్టీ పని పద్ధతులను ఖచ్చితంగా అమలు చేసేవాడు. తను పాటిస్తూ ఇతర కామ్రేడ్స్ ను కూడా పాటింప చేసేవాడు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను తన తుది శ్వాస వరకు దృఢంగా, పట్టుదలతో పని చేశాడు. కా. సాగర్ ఏప్రిల్ 6న ద్రోహి ఇచ్చిన సమాచారంతో పిట్టపడా అటవీ ప్రాంతంలో తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు జరిపిన ఏకపక్ష కాల్పుల్లో శత్రువుతో పోరాడుతూ ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించాడు.

కామ్రేడ్ అన్నే సంతోష్ అంతర్జాతీయ కార్మికవర్గ దృక్పథంతో స్వార్ధపూరిత ఆలోచనలను త్యజించి ప్రజా సేవకు అంకితమై రాజీ లేకుండా తుద వరకు నడిచాడు. దళ సభ్యుడు స్థాయి నుండి ప్లటూన్ పార్టీ కమిటీగా, కంపెనీ పార్టీ కమిటీ సభ్యుడిగా(డివిజల్ కమిటీ స్థాయి) వివిధ స్థాయిలలో అంచలంచలుగా ఎదుగుతూ, ఉద్యమం ఆటు పోట్లలో, పురోగమనంలో పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతలను ధైర్యంగా స్వీకరించి దృఢ సంకల్పంతో నిర్వహించాడు. ఉద్యమ అవసరాల రీత్యా తనను ఎక్కడికి పంపిన మరో ఆలోచన లేకుండా వెళ్ళేవాడు. తనకు ఏ బాధ్యతలను  అప్పగించిన సావధానంగా పరి పూర్తి చేసేవాడు. విప్లవోద్యమంలో తాను చేసిన కృషి మానవాళి సంక్షేమానికి ఉపయోగపడుతుంది. దెబ్బతిన్న తెలంగాణ ఉద్యమాన్ని పునర్ నిర్మాణంలో కా. సాగర్ పోషించిన పాత్ర ప్రజలల్లో భవిష్యత్ పట్ల ఒక విశ్వాసాన్ని పెంపొందిస్తుంది.

# కామ్రేడ్ మణిరామ్ కు విప్లవ జోహార్లు

భారత దేశంలో భూస్వామ్యానికి, దళారీ నిరంకుశ బూర్జువా వర్గానికి, సామ్రాజ్యవాదులకు కొమ్ముకాస్తున్న బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం భారతదేశపు తలుపులు బార్ల తెరిచి 2047 నాటికి భారత దేశాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని వికసిత్ భారత్ పేరుతో నిరంకుశంగా హిందుత్వ రాజ్యాన్ని నిర్మించే కుట్ర పథకం రూపొందించారు. దానిని సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులు విప్లవ ప్రతీఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకాన్ని రూపొందించారు. అందులో భాగంగానే  ఆదివాసి ప్రాంతాల్లో వున్న ఖనిజ సంపదను అప్పగించడానికి అప్రజాస్వామికంగా 150కి పైగా చట్ట సవరణలు చేసి ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారు. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ కొనసాగిస్తున్న ప్రజా ఆందోళనలను అణిచివేస్తున్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో సైనిక అభియాన్ ను చేపట్టి ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న మావోయిస్టు పార్టీని, ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటున్న ప్రజలను, ప్రజా సంఘాల నాయకత్వాన్ని ఎన్ కౌంటర్ల పేరుతో నరమేధం సృష్టిస్తున్నారు. 2024 మొదటి ఆరు నెలల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసినా నరసంహారం ఘటనలు అనేకం వున్నాయి. అందులో 2024 ఏప్రిల్



6వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా-చత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో వున్న ములుగు జిల్లా, వెంకటాపురం మండలం పరిధిలో కర్రెగుట్ట మీదా పిట్టపడా అడవిలో మన పి.ఎల్.జీ.ఏ ఉండే మకాం సమాచారం ఇన్ ఫార్మర్ల ద్వారా తెలుసుకుని తెలంగాణ గ్రేహౌండ్స్-ఛత్తీస్ గడ్ డీఆర్జీ, సీఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా రాత్రికి రాత్రి మకాం వద్దకు చేరుకొని తెల్లవారు ఝామున బహిర్భూమికి వెళ్ళిన వారిపై అతి సమీపం నుండి అకస్మికంగా విచ్చల విడిగా కాల్పులు చేశారు. ఈ కాల్పుల్లో రీజినల్ కంపెనీ-2కి చెందిన కా. అన్నే సంతోష్ తో పాటు కా. మణిరామ్ కూడా శత్రువు బలగాలతో వీరోచితంగా పోరాడుతూ దేశ విముక్తి కోసం నులివెచ్చని నెత్తురు ధార పోసి తుది శ్వాస విడిచాడు.

ప్రజల కోసం నిస్వార్ధంగా ప్రాణాలర్పించిన కా. మనీరామ్ నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. స్వంత లాభాల కోసం ఖనిజ సంపదను, జల్, జంగల్, జీమీన్ ను, ఆదివాసీల హక్కులను కొల్లగొడుతున్న సామ్రాజ్యవాదుల విషపు కోరల్లో చిక్కుకున్న బస్తర్ ప్రాంతంలోని బీజాపూర్ జిల్లా, భైరంగడ్ బ్లాక్ లోని ఏటెపాడు గ్రామంలో ఆపకా వారి ఇంట్లో కా. మనీరామ్ జన్మించాడు. మంగ్లీ, లచ్చు దంపతులకు ఇద్దరు సంతానంలో కా. మణిరామ్ పెద్దవాడు. తోడ పుట్టిన ఒక చెల్లి వుంది. కా. మనీరామ్ చిన్న వయస్సులో వుండగానే తల్లి అనారోగ్యంతో మరణించింది. తండ్రి మరో పెళ్ళి చేసుకొవడంతో తండ్రి ప్రేమకు దూరమయ్యాడు. బంధువుల ఇంట్లో పని చేస్తూ చెల్లితో పాటు అక్కడే వుండేవాడు. ఆధునిక సమాజానికి దూరంగా అడవిపై ఆధారపడి జీవిస్తున్న వెనకబడిన ఆదివాసీ గ్రామం కావడంతో తల్లిదండ్రులకు చదువు లేక పోవడం వలన కా. మనీరామ్ జన్మ దినం తారీఖులను నమోదు చేయలేదు. కాని అంచనా ప్రకారం కా. మనీరామ్ అమరుడయ్యే నాటికి వయస్సు ఇంచుమించు 29 సంవత్సరాలు వుంటాయి.

ఆదివాసి సమాజంలో సాధారణంగా ఊహా తెలిసిన పిల్లల నుండే అటవి ఉత్పత్తిలో, ఇంటి పనులల్లో, పోడు వ్యవసాయంలో పశువులు మేపడం వంటి పనులల్లో కుటుంబానికి చేదోడు వాదోడుగా వుండేవాడు. కా. మనీరామ్ కూడా చిన్న వయస్సు నుండి తల్లిదండ్రులతో కలిసి అన్ని పనులల్లో పాల్గొనేవాడు. చిన్న తనంలో బాలల సంఘంలో చేరాడు. అప్పటి నుండి విప్లవ భావాలు తనలో నాటుకున్నాయి. పిల్లలంతా కూడి విప్లవ పాటలు పాడడం, నాటకాలు వేయడం వంటి పలు కార్యక్రమాలు చేస్తూ తమకు తాము విప్లవ స్పూర్తిని పొందేవారు. నేను కూడా దళంలోకి వెళ్తానని తల్లిదండ్రులతో సరదాగా చెప్పేవాడు. ఆ తరువాత కొంచెం పెద్దయ్యాక మిలిషియాలో చేరాడు. మిలిషియాలో వుంటూ ప్రజల రక్షణ కోసం గ్రామం చుట్టూ పెట్రోలింగ్స్, సెంట్రీ చేసేవాడు. గ్రామ మిలిషియాలో చిన్న చిన్న చర్యలలో పాల్గొనేవాడు. గ్రామంలో ఉన్న యువతీ-యువకులతో కలిసి మెలిసి వుండేవాడు.

కొద్ది రోజులు చేతనా నాట్య మంచ్(సీఎన్ఎం)లో పని చేశాడు. ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అణిచివేత రూపాలను ఆట-పాట-నాటికల రూపంలో ప్రజల ముందు ప్రదర్శించి వాటి స్వభావాన్ని ఎక్స్ పోజ్ చేస్తూ ప్రజలను చైతన్య పరచడంలో కూడా కా. మనీరామ్ చురుగ్గా పాల్గొన్నాడు. దళారీ నిరంకుశ పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు కలిసి బైలడిల్లా గనులను బలవంతంగా తరలించుకు పోతుండడాన్ని వ్యతిరేకించాడు. జల్, జంగల్, జమీన్, అస్థిత్వం, అస్మిత నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ ఆదివాసీల హక్కులను పరి రక్షించుకోవడానికి పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాలని ప్రజల్లో చైతన్యం కల్పించాడు.

సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల నమ్మకమైన ఏజెంట్, స్థానిక నియంత, భూస్వామి మహేంద్రకర్మ దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం 2005లో సల్వాజుడుం ముఠాలను సృష్టించాడు. ఈ సల్వాజుడుం ప్రైవేట్ గూండాలు కౄర మృగాల్లా ఆదివాసుల గ్రామాల మీదపడి ప్రజలపై చెప్పలేని విధంగా దాడులు చేశారు. ప్రజలపై కిరాతకంగా సామూహికంగా అత్యాచారాలు, హత్యలకు పాల్పడి అడవుల్లో రక్తపాతం సృష్టించారు. సల్వాజుడుం దాడుల నుండి రక్షించుకోవడానికి ఆదివాసీ ప్రజలు గ్రామాలు వదిలి అడవుల్లోకి వెళ్తే, సల్వాజుడుం గుండాలు వారి ఇండ్లల్లో చొరబడి పండించిన పంటలను, సంపదను, బంగారం, వెండి, డబ్బులు, గొడ్లు, పందులు, మేకలు, కోళ్ళు ఒక్కటేమిటీ సర్వం దోచుకున్నారు. ఇండ్లను కాల్చి ఇంట్లో వున్న వస్తువులన్నింటిని ధ్వంసం చేశారు. సల్వాజుడుం గుండాలు చేసిన కౄరమైన విధ్వంసాలు ఏటపాడు గ్రామంలో కూడా అనేక సార్లు జరిగాయి. మానవత్వం లేని మానవ మృగాలు చేస్తున్న దాడులను చూసి కా. మనీరాం చలించిపోయాడు. సల్వాజుడుం విధ్వంసాన్ని అసహ్యించుకున్నాడు. జుడుంను మట్టి కరిపించాలనేంతటి వర్గ కసిని పెంచుకున్నాడు. సల్వాజుడుం దాడుల భయానికి గురి అయినా ఆదివాసి ప్రజలు ప్రాణం అర చేతిలో పెట్టుకుని గ్రామాలను వదిలి కొద్ది మంది భయానికి సల్వాజుడుం శిబిరంలోకి వెళ్ళగా,

మరికొంత మంది స్థానిక ప్రాంతాలనే వదిలి పారిపోయారు. కసితో రగలి పోతున్న అనేక మంది ప్రజలు సల్వాజుడుంకు వ్యతిరేకంగా తిరుగబడ్డారు. ప్రభుత్వ సాయుధ బలగాల అండతో రెచ్చిపోయి చెలరేగుతున్న సల్వాజుడుం ప్రైవేట్ గుండాలపై, ప్రభుత్వ సాయుధ సైన్యాలపై ఆదివాసులంతా ఏకమై సాంప్రదాయ ఆయుధాలతో వీరోచితంగా తిరగబడి సల్వాజుడుంను ఓడించి విజయం సాధించారు. సల్వాజుడుంను ఓడించిన వీరోచిత ప్రజాయుద్ధంలో కా. మనీరామ్ కూడా ప్రజల పక్షాన నిలిచాడు. గ్రామాలను వదిలి పారిపోతున్న ప్రజలకు, భయంతో సల్వాజుడుంలోకి వెళ్తున్న ప్రజలకు ధైర్యాన్ని చెపుతూ ప్రజా యుద్ధంలో నిలబెట్టాడు.

సల్వాజుడుంకు వ్యతిరేకంగా జరిగిన వర్గ సంఘర్షణతో రాటుదేలిన కా. మనీరాం చాలా కాలం మిలిషియాలో పని చేసి రాజకీయ లక్ష్యంతో 2013లో సీపీఐ(మావోయిస్టు) పార్టీలో చేరాడు. 2013 లో భైరంగఢ్ దళంలో కొంత కాలం పని చేశాడు. అక్కడి నుండి తనలో వున్న వర్గ పోరాట చైతన్యం, అత్యంత క్రమశిక్షణ, కష్టపడే తత్వంను చూసి రిక్రూట్ అయిన వెంటనే కేంద్ర కమిటీ సభ్యు  గార్డుగా పంపడం జరిగింది. తనకు గార్డుగా వెళ్లాలనే నిర్ణయం చెప్పినప్పుడు  ప్రజా విముక్తి కోసం ఎక్కడికైనా వెళ్ళడానికి సిద్ధమేనని చెప్పాడు. గార్డుగా వెళ్ళి 5 సంవత్సరాలు అత్యంత విశ్వాసంగా పని చేశాడు. అక్కడ అందరి మన్ననలు పొందాడు. ఈ కాలంలో రాజకీయ, మిలిటరీ పరమైన అనేక విషయాలను నేర్చుకొన్నాడు. తన గార్డు విధి కాలం ముగిసిన తరువాత సెంట్రల్ రీజనల్ కంపెని-2కి 2018లో వచ్చాడు. కంపెనీలో పార్టీ సభ్యుడు తన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాడు. కమాండర్ ఆదేశాలను తూచ తప్పక పాటించేవాడు. చాలా సాధారణమైన జీవన శైలిని, కఠినమైన గెరిల్లా నియమాలను పాటించేవాడు. తన నిర్మాణంలో ఎలాంటి వ్యక్తిగత సమస్యలను తీసుకొచ్చేవాడు కాదు. అందరితో సరదాగా, నవ్వుతూ కలిసి మెలిసి వుండేవాడు. కష్టమంటే వెనక్కి తగ్గేవాడు కాదు. తోటి సోదరులు మనీరాం ఒక్కడు పది మందితో సమానంగా భావిస్తారు. వ్యక్తిగత పనికంటే సమిష్టి పనికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేవాడు. అందుకే కా. మనీరామ్ అంటే కంపెనీలోని అందరికి ఎనలేని అభిమానం, నమ్మకం.

2021లో పీపీసీఎం(ప్లటూన్ పార్టీ కమిటీ సభ్యుడు)గా ప్రమోట్ అయ్యడు. 2023లో పార్టీ కమిటీ కా. మనీరామ్ కు సెక్షన్ కమాండర్ బాధ్యత అప్పగించింది. తనకు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించాడు. తన సెక్షన్ లో వచ్చిన చిన్న పెద్ద సమస్యలను పరిష్కరిస్తూ సెక్షన్ ని సమన్వయంతో నడిపించేవాడు.

## సైనిక చర్యలలో తన భూమిక

ఎర్రం, పాలో  , వినప, టొండమర్కా, ముకరం, జీరంగూడెం ఆంబుష్ లలో, ధర్మారం క్యాంపుపై రైయిడ్ లో పి.ఎల్.జీ.ఏ చేసిన అనేక సైనిక చర్యలలో కా. మనీరా   భాగస్వామ్యం వుంది.

2020లో వినప గ్రామం వద్ద మన పి.ఎల్.జీ.ఏ పై దాడి చేయడానికి వచ్చిన పోలీసుల పైన మన పి.ఎల్.జీ.ఏ దాడి చేసింది. ఈ ఘటనలో 17 మంది డీఆర్జీ పోలీసులను మట్టి కరిపించి ఆయుధాలను, తూటాలను తీసుకుని వచ్చింది. ఇందులో కా. మణిరామ్ కూడా పాల్గొన్నాడు. శత్రువుతో ధైర్యంగా పోరాడుతూ శత్రువు పై ఎల్.ఎమ్. జీని ఉపయోగించి గురిచూసి పేల్చాడు.

2021 ఏప్రిల్ 3న జీరగూడెం వద్ద మావోయిస్టు నిర్మూలన దాడి కోసం 2000 మందితో వచ్చిన పోలీసులపై పి.ఎల్.జీ.ఏ దాడి చేసింది. ఈ దాడిలో 23 మంది పోలీసులు చచ్చారు. ఆయుధాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.  కా. మణిరామ్ తన ఎల్.ఎమ్.జీ ఆయుధంతో యుద్ధంలో పాల్గొన్నాడు. తనకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ తన తోటి కామ్రేడ్స్ కు ధైర్యం చెప్పుతూ అడ్వాన్స్ అయ్యాడు.

2024లో ధర్మారం పోలీసు క్యాంపు పై చేసిన దాడిలో కా. మనీరా   కి డెమోలేషన్ లాంచర్ ఉపయోగించే బాధ్యతను ఇచ్చారు. తనకు ఇచ్చిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించాడు. శత్రువు ఫైరింగ్ కు భయపడకుండా అడ్వాన్స్ అయ్యా  .

2024 జనవరి 30న జీరగూడెం గ్రామంలో కొత్త క్యాంపు వేయడానికి వచ్చిన పోలీస్ ల పై మన పి.ఎల్.జీ.ఏ దాడి చేసింది. ఈ దాడిలో ఐదుగురు చచ్చారు. 15 మంది పోలీసులు గాయపడ్డారు. ఈ ఘటనలో కూడా కా. మనీరాం ధైర్యంగా తలపడ్డాడు.

మాడ్ డివిజన్ కుతుల్ ఏరియా టెకమెట్ట గ్రామంలో 2017 మార్చి లో చేసిన ఆంబుష్ అసాల్ట్ టీం లో ఉన్నాడు. ఈ సందర్భంగా శత్రువు కౌంటర్ ఫైరింగ్ చేశాడు. అక్కడ కా. మనీరామ్ అసాల్ట్ టీం లో ఉండి ధైర్యంగా నిలబడి శత్రువును వీరోచితంగా ప్రతిఘటిస్తూ వాడి కౌంటర్ ను తిప్పికొట్టాడు. ఇలా అనేక సైనిక చర్యలలో పాల్గొని యుద్ధం నుండి యుద్ధ టెక్నిక్ లను నేర్చుకున్నాడు.

ధైర్యం, దృఢ సంకల్పం, క్రమశిక్షణ, కష్టపడే తత్వం, కలుపుగోలు తనం వంటి ఆదర్శాలను నెలకొల్పిన కా. మనీరామ్ అమరత్వం రీజనల్ 2 కంపెనీకి తీరని లోటు. దోపిడి, పీడనల సమాజం నుండి ప్రజల విముక్తి కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవంలో తన ప్రాణాలను అర్పించిన కా. మనీరామ్ త్యాగం ఎంతో ఉన్నతమైనది. త్యాగాలు లేకుండా విప్లవం విజయం సాధించడం అసాధ్యం. కా. మనీరామ్ ఆశయాలను సాధించడానికి మనమంతా చివరి వరకు దృఢంగా నిలబడుదాం. అమరులు కలలు కన్న రాజ్యాన్ని సాధించి తీరుదాం.

సెక్షన్ చేయవలసిన పనులను ముందుండి నడిపించేవాడు. సెక్షన్ల లో ఉన్న సభ్యులతో కలిసిమెలిసి ఉంటూ వారికి జ్వరం వస్తే అడిగి తెలుసుకొని పట్టించుకొనేవాడు. కా. మనీరా  కష్టం చేసే విషయంలో కంపెనీ కామ్రేడ్స్ అందరికి ఆదర్శంగా నిలిచాడు. కా. మణిరాం ఆశయాలను, ఆదర్శాలను పైకి ఎత్తిపడుతూ తాను విడిచి వెళ్లిన లక్ష్యం కోసం కృషి చేయడమే మనం తనకి ఇచ్చే నిజమైన నివాళ్ళి అవుతుంది.

# కామ్రేడ్ లక్ష్మణ్ కు పీఎల్ జీఏ, విప్లవ ప్రజల జోహార్లు

ఎందరో వీరులను విప్లవోద్యమానికి అందించిన చరిత్ర ఉన్న దండకారణ్యంలోని బీజాపూర్ జిల్లా, గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పుంబాడ్ గ్రామం లో కా. లక్ష్మణ్ పుట్టి పెరిగాడు. తల్లి గుడ్డి, తండ్రి దొసెల్ లకు 3వ సంతానంగా ఆ కుటుంబంలో 17 సంవత్సరాల క్రితం కా. లక్ష్మణ్ జన్మించాడు. కా. లక్ష్మణ్ కు ఒక అన్న, ఒక చెల్లి ఉన్నారు. కా. లక్ష్మణ్ ను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. చెరపాల్ పొటకెబిన్ లో 8వ తరగతి వరకు చదువుకున్నాడు. విద్యార్థులకు విద్యార్థి ఆర్గనైజేషన్ కోసం ఏసీ కామ్రేడ్స్ పిలిచి మాట్లాడేటప్పుడు విషయాలను శ్రద్ధగా విని చర్చించేవాడు.

వ్యవసాయ పనులు సమయంలో ఇంటిలో ఎవ్వరు లేనప్పుడు స్కూల్ వదిలి తల్లిదండ్రుల తో కలిసి అన్ని పనులలో చేదోడువాదోడుగా ఉండేవాడు. ఊరుకి దళం వెళ్లినప్పుడు అన్నం, జావ, బియ్యం, కూరగాయలు వెంటనే జమచేసి తీసుకుని వెళ్లి ఇచ్చేవాడు. శత్రువు సమాచారాన్ని ఎప్పటిదప్పుడు దళానికి చేరవేసేవాడు. దళ కమాండర్ మీటింగ్ లో దేశ-అంతర్జాతీయ రాజకీయ పరిస్థితికి సంబంధించిన విషయాలు చెప్పేటప్పడు  శ్రద్ధగా విని తరువాత అక్కడ ఉన్న మిగతా యువతీ-యువకులకు ఆ విషయాలను చెప్పేవాడు.



స్కూల్ సెలవు రోజులలో ఇంటికి వచ్చినప్పుడు మిలిషియా కామ్రేడ్స్ తో కలిసి శత్రువుపై చేసే చిన్న పెద్ద ప్రతిఘటన చర్యలలో పాల్గొనేవాడు.

పుంబాడ గ్రామం మన పార్టీ కి, విప్లవోద్యమానికి కేంద్రంగా ఉండేది. 2005లో సల్వాజుడుం సమయంలో ప్రజలు శత్రువు ముందు మోకరిల్లకుండా గట్టిగా నిలబడి వ్యతిరేకించారు. ఎన్నో సార్లు ఇండ్లను తగలబెట్టారు, ప్రజలను చంపినారు కానీ పోరాటాన్ని వదలకుండా జల్ -జంగల్-జమీన్ మీద హక్కు, అధికారం కోసం విల్లు, బాణం పట్టుకొని పోరాడారు. యువతీ-యువకులు పెద్ద సంఖ్యలో పీఎల్ జీఏలో భర్తీ అయినారు. ఆ గ్రామం వర్గ పోరాటానికి పెద్ద కోటలా ఉండేది. ఈ వర్గపోరాట ప్రభావం కా. లక్ష్మణ్ పైన ఉన్నది.

2022 సం. డిసెంబర్ 19న పుంబాడ్ గ్రామంలో పోలీసు క్యాంపు పెట్టినప్పడు అక్కడ ప్రజలంతా క్యాంపుకు వ్యతిరేకంగా పోరాడారు. పోలీసులు చాలా మంది ప్రజలను కర్రలతో కొట్టారు. ప్రజలు కూడా పోలీసులపై తిరగబడి చాలా మందికి గాయపరిచారు. ఆ పోరాటంలో కా. లక్ష్మణ్ కూడా తన శక్తి మేరకు పోరాడాడు.

కా. లక్ష్మణ్ పోరాటాల చరిత్ర, పాటలు, నాటికలు, రాజకీయ, సాంస్కృతిక, సైనిక విషయాలను పుట్టినప్పటి నుండి వింటూనే పెరగడంతో తొందరగా వర్గ పోరాటానికి ప్రభావితుడై 2022 డిసెంబర్ లో పార్టీ లో భర్తీ అయినాడు. గంగులూరు ఏరియాలో 1సం. పనిచేశాడు. పార్టీ అవసరాల రీత్యా బ్యూరో బదిలీ చేసి బిఎన్ కు పంపినాది.

2023 డిసెంబర్ నెలలో నాయకత్వ కామ్రేడ్ దగ్గర గార్డుగా బాధ్యతలను సంతోషంగా స్వీకరించాడు. 3 నెలలు కాలంలో తన పనులను చేస్తూ నాయకత్వానికి రక్షణ కార్యక్రమాన్ని మంచిగా నిర్వర్తించేవాడు. ఉదయం లేసిన వెంటనే కవర్ లోకి పోవడం, క్లియర్ అయిన తరువాత దొడ్డికి పోవడం, పీటీ చేయడం, గార్డు డ్యూటీ పూర్తిచేసి సమిష్టి పనిలో పాల్గొనేవాడు. గార్డుగా తను పట్టుకోవలసిన సామాను బాధ్యతగా పెట్టుకునేవాడు. తెలియని విషయాలను నేర్చుకునేవాడు. శత్రువు మాట వినగానే పోరాటానికి సిద్ధంగా ఉండేవాడు.

6 ఏప్రిల్ 2024న శత్రువు తన ఇన్ఫార్మర్ నెట్ వర్క్ ఆధారంగా చేసిన పిట్టపడా ఘటనలో శత్రువు ఆంబుష్ లో ఇరుక్కుని కమాండర్ ని రక్షిస్తూ ధైర్యంగా పోరాడుతూ ఇద్దరు పోలీసులను గాయపరిచాడు. గాయపడిన స్థితిలో ఉన్నప్పుడు శత్రువు పట్టుకొని చిత్రహింసలు పెట్టి చంపివేశాడు. ఉన్న ఆయుధంతో పోరాడుతూ శత్రువును నష్టపరిచే విధంగా మనం నడుచుకోవాలని కా. లక్ష్మణ్ తన ఆచరణ నుండి మనకి నేర్పుతున్నాడు. ఈ విధంగా మనం పోరాడితే కగార్ పోరాటాన్ని ఓడించగలుగుతాము. జరగబోయే దాడులను ప్రతిఘటనతో విజయం సాధిద్దాం. సరెండర్ కి వ్యతిరేకంగా గట్టిగ పోరాడాలని మనకి తన ఆచరణ ద్వారా చూపుతున్నాడు.

కా. లక్ష్మణ్ ప్రాణత్యాగాన్ని పైకి ఎత్తి పడుదాం.

# కలివిడి మనస్సున్న విప్లవ సేనాని కామ్రేడ్ వర్గేష్ (ఊజి మోదీరామ్)కు ఎర్రెర్రని దండాలు

దండకారణ్యం అంటే విప్లవోద్యమ వర్గపోరాటానికి ఎందరో విప్లవ వీరులను అందించిన ఘన చరిత్ర ఉన్న ప్రాంతం. అలాంటి దండకారణ్యంలోని ఇంద్రావతి ఏరియాలో కామ్రేడ్ వర్గేష్ పేద ఆదివాసీ కుటుంబంలో 1985లో మొదటి సంతానంగా జన్మించాడు. భూమి లేని కారణంగా బీజాపూర్ జిల్లా, భైరం ఘడ్ బ్లాక్, కొత్రపాల్ గ్రామానికి వలస వచ్చారు. అక్కడ సర్కార్ కమిటీ ఇచ్చిన అనుమతితో అడవిని నరికి పోడు వ్యవసాయం సాగుచేసుకుంటూ, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి కొత్రపాల్ లోనే స్థిర నివాసం ఏర్పాటుచేసుకుని జీవించారు.



కామ్రేడ్ వర్గేష్ కు తల్లిదండ్రులు పెట్టిన పేరు ఊజి మోద్ది. కామ్రేడ్ వర్గేష్ కు ఒక తమ్ముడు, ఒక చెల్లి ఉన్నారు. 5 సంవత్సరాల వయస్సు నుండి తండ్రితో పాటు పశువులు మేపడం, తల్లికి ఇంటి పనుల్లో పాల్గొంటూ చిన్న చిన్న సహాయాలు చేసేవాడు.

కొత్రపాల్ గ్రామంలో పెత్తందార్ల, గ్రామ పెద్దాల, పట్వారీల ఆధిపత్యం ఒకవైపు ఉండగా మరో వైపు విప్లవోద్యమ రాజకీయాలు ఉండేవి. 10 సంవత్సరాల వయస్సులో కామ్రేడ్ వర్గేష్ కొత్రపాల్ గ్రామంలోని బాలబాలికలతో కలిసి తిరుగుతూ విప్లవ బాలల సంఘంలో చేరాడు. బాలల సంఘంలో చురుకుగా పాల్గొంటూ 1998లో విప్లవ బాలల సంఘం అధ్యక్షుడుగా ఎదిగాడు. గ్రామంలోని బాలబాలికలకు ఆట, పాటలను నేర్పిస్తూ గ్రామంలో బాలల మీటింగ్ చేస్తూ, సంఘటితం చేస్తూ పని చేశాడు.

ఆ తరువాత కామ్రేడ్ వర్గేష్ ఆట, పాటలను చూసి సీ.ఎన్.ఎమ్ లో చేరాడు. ప్రజా పోరు పాటలను, నాటకాలను, డప్పు దరువులతో ప్రజలలో ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్య పరిచి, ఉత్సాహపరిచేవాడు. 2003 నుండి మిలీషియా నిర్మాణంలో ఉంటూ యువకులను చేరదీసి నిర్మాణపరంగా సంఘటిత పరిచి, ప్రజలకు రక్షణగా ఉండేవాడు.

2005లో సల్వాజుడుం గూండాల ఆగాడాలు పెరిగి పటేల్, పట్వారీలు, గ్రామ పెత్తందారులు ప్రజలలో బలంగా నాటుకున్న విప్లవ రాజకీయాలను చూసి జీర్ణించుకోలేక కొత్రపాల్ ప్రజలపై దాడులకు తెగపడ్డారు. ప్రజల ఇండ్లను ధ్వంసం చేయడం, తగలబెట్టడం, పశువులు ఎత్తుకెళ్లడం, మహిళలను హింసించడం, అత్యాచారాలు, హత్యలు చేస్తూ గ్రామాలను ధ్వంసం చేసి వినాశనం చేశారు.

దీనితో ఆగ్రహించిన ప్రజలు కొత్రపాల్ లోని యువతి, యువకులు, గ్రామస్థులంతా కలిసి పార్టీ కమిటీల నాయకత్వంలో సంప్రదాయ ఆయుధాలైన గొడ్డలి, కొడవలి, విల్లు, వేటకొడవలి, బర్మార్లతో సల్వాజుడుం శత్రువు మూకలపై దాడులు చేశారు. పెరుగుతున్న శత్రు తీవ్ర నిర్బంధానికీ భయపడి లొంగుబాటుకు సిద్ధమవుతున్న ప్రజలను, యువతి, యువకులను ఐక్యం చేసి లొంగుబాటు విధానాన్ని కాలదన్ని జల్-జంగల్-జమీన్-ఇజ్జత్ అధికారంకై విప్లవ పోరాటమే మనకున్న ఏకైక మార్గమని చెప్పి, వర్గ పోరాటాన్ని మరింత బలోపేతం చేశాడు కామ్రేడ్ మోద్ది.

కామ్రేడ్ వర్గేష్ 2005లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలో భర్తీ అయినాడు. నేటి వరకు 21 సంవత్సరాల విప్లవ జీవితంలో 4 సంవత్సరాలు ఇంటి వద్ద బాలల సంఘంలో, సీ.ఎన్.యమ్, మిలీషియాలో పని చేశాడు.

పార్టీ అవసరాల రీత్యా కామ్రేడ్ వర్గేష్ ను డీకే నుండి తెలంగాణకు బదిలీ చేశారు. తెలంగాణలోని నాయకత్వ కామ్రేడ్ కు గార్డుగా 2 సంవత్సరాలు పని చేస్తూ నాయకత్వానికి మద్దతుగా ఉన్నాడు. కామ్రేడ్ వర్గేష్ ఇంటి వద్ద చదువుకోలేదు. పార్టీలోనే చదువుకుని పార్టీ రాజకీయాలను అర్థం చేసుకుంటూ పార్టీ క్రమశిక్షణ, నియమాలు పాటించేవాడు. తనకు 2008 లో పార్టీ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. కామ్రేడ్ వర్గేష్ తెలుగు మాట్లాడటం, చదవటం, రాయటం కూడా నేర్చుకున్నాడు.

కామ్రేడ్ వర్గేష్ 2007లో ప్రోటెక్షన్ పీఎల్ కు బదిలీ అయి అక్కడ 3 సంవత్సరాలు తన బాధ్యతలను నిర్వహించాడు. ప్రోటెక్షన్ పీఎల్ లో ఉంటూ నాయకత్వ రక్షణ పనులు, ప్రెస్ పనులు, సప్లైయి పనులు చేశాడు. పీఎల్ లో ఉంటూ 2008 వరంగల్ జిల్లాలో, ఏటూరునాగారం ఏరియాలో ఆర్గనైజేషన్ పనుల రీత్యా వెళ్లి అక్కడి ప్రజలలో పనిచేశాడు. శబరి ఏరియాలో కూడా పనిచేశాడు.

2009లో ఏరియా కమిటీ మెంబర్ (ఏసీ) గా తీసుకోవడం జరిగింది. కామ్రేడ్ వర్గేష్ పార్టీలో పనిచేస్తున్న కామ్రేడ్ విమలను పెళ్లి చేసుకున్నాడు.

2010 ఏరియా, జిల్లా మహాసభలు, ప్లీనాలలో పాల్గొన్నాడు. ఉత్తర తెలంగాణ ఉద్యమ అవసరాల రీత్యా పార్టీ కామ్రేడ్ వర్గేష్ ను 2009 చివరిలో ప్రోటెక్షన్ పీఎల్ నుండి కంబాట్ పీఎల్ కు బదిలీ చేసి ఆదిలాబాద్ కు పంపడం జరిగింది. కంబాట్ పీఎల్ లో ఉంటూ టీడీ సప్లయ్ టీంలలో, దళాలతో ఉంటూ శక్తివంచన లేకుండా నాయకత్వాన్ని, ప్రచార యూనిట్లను రక్షించడంలో కామ్రేడ్ వర్గేష్ పాత్ర ఎంతో వుంది.

2011లో దెబ్బతిన్న ఉద్యమాల పునరుద్దరణ కృషిలో భాగంగా ఏ.డీ.బీ. ఉద్యమ అవసరాల రీత్యా ఇంద్రవెల్లి ఏరియా విస్తరణలో భాగంగా కామ్రేడ్ వర్గేష్ ను ఇంద్రవెల్లి కమాండర్ గా బదిలీ చేయడం జరిగింది.

ఏరియాలోని ఆనాటి సామాజిక సమస్యలు కవ్వాల టైగర్ జోన్, పోడు భూముల సమస్య, ఓసీలు, ఫారెస్టు జులుం పోరాటాలు నిర్వహించి ఇంద్రవెల్లి అమరవీరుల పోరాట వారసత్వాన్ని అనుసరిస్తూ వర్గ పోరాటాలను రాజేసాడు. ఆదిలాబాద్ జిల్లా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళడం కోసం అహర్నిశలు కృషి చేశాడు. నిర్మాణ, ఆర్గనైజేషన్ పై కేంద్రీకరించి, దెబ్బ తిన్న ఉద్యమాన్ని నిలబెడుతూ ప్రజలను పార్టీ వైపు నిలబెట్టాడు. విప్లవ రాజకీయాలతో ప్రజలను చైతన్యం చేస్తూ పార్టీని బలోపేతానికై కృషి చేశాడు.

## కామ్రేడ్ వర్గేష్ పాల్గొన్న మిలిటరీ చర్యలు

గంగుపటేల్, కమ్లూ వద్దే, లచ్చు, జిల్లాల్ (సర్పంచ్), జెగ్గు (సర్పంచ్)లతో పాటు కొంత మందిని హతమార్చారు. 5 మంది పోలీసులను చంపి, 7 మందిని గాయపర్చడంలో కామ్రేడ్ వర్గేష్ చురుకైన పాత్ర పోషించాడు.

గ్రామ పెత్తందార్లను ప్రజల సమక్షంలో పెట్టి ప్రజాస్వామ్య బద్ధంగా జనతన సర్కార్ నాయకత్వంలో ప్రజా శత్రువులను శిక్షించడంలో కామ్రేడ్ వర్గేష్ పాత్ర కూడా వుంది. కామ్రేడ్ వర్గేష్ గ్రామాలలో తిరిగి 8 మంది సల్వాజుడుం గూండాలను పట్టుకొని ప్రజల్లో పెట్టి దేహశుద్ధి చేయడంలో కీలకపాత్ర వహించాడు

ఫారెస్టు వ్యతిరేక పోరాటాలలో భాగంగా 9 ఫారెస్టు క్యాంపులను అంతటా ఒకే రోజు బంకర్లు ధ్వంసం చేయించాడు. సీసీ కెమెరాలు, బేస్ సెట్లు, బ్యాట్రీలు స్వాధీనం చేసుకున్నారు. 40 సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. బంద్ పిలుపులో భాగంగా దోపిడీ వర్గాల ఆస్తులైన బొగ్గు బావుల మైనింగ్ వాహనాలను ధ్వంసం చేసి కోట్లాది రూపాయాల ఆస్తులను నష్టపరిచారు. ఇందులో కూడా కామ్రేడ్ వర్గేష్ పాల్గొన్నాడు.

ఎత్తుగడల ఎదురుదాడిలో పాల్గొంటూ జాటం, గొడ్డలి, పొట్టమంగుం దాడుల ప్రతిఘటన చర్యలలో పాల్గొన్నాడు.

2009లో యాక్షన్ టీంతో తిరుగుతూ శత్రువు నెట్ వర్క్ ను ధ్వంసం చేయడంలో అనేక ఘటనలలో పాల్గొన్నాడు. 2012లో ఉద్యమ అవసరాల రీత్యా ఫీల్డ్ కు వెళ్తున్న క్రమంలో లంకసేను వద్ద పోలీసులతో ఎదుకాల్పులు జరిగిన ఘటనలో వీరోచితంగా ప్రతిఘటిస్తూ రిట్రీట్ అయ్యారు. సిరూవంచ – అహిరి దళాలతో ఉంటూ టీసీఓసీ లో పాల్గొని సరిహద్దు శత్రువు నెట్ వర్క్ ను ధ్వంసం చేయడంలో తన పాత్ర ఉన్నది. 2016–17లో సిర్వొంచ–అయిరి దళాలతో ఉంటూ ప్రతిఘటన ప్రోగ్రామ్ లో పాల్గొన్నాడు. ఫారెస్టు అధికారుల ఆస్తులను, దళారీ, పెట్టుబడిదారీ ఆస్తులను, శత్రు నెట్ వర్కున్ని ధ్వంసం చేయడంలో పాల్గొన్నాడు. రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాడుతూ నెయ్యిగుండ, కల్లెడ, లక్కేమేడ, వట్ర ఫైరింగ్ లలో శత్రువును ప్రతిఘటించాడు. కల్లెడలో ఎన్కౌంటర్లో తన సహచరిని కామ్రేడ్ విమల అమరురాలైంది. అయినా గుండె నిబ్బరంతో గాయపడ్డ ఇద్దరి కామ్రేడ్స్ ను వెంటతీసుకొని శత్రువును ప్రతిఘటిస్తూ రిట్రీట్ అయ్యాడు.

టీసీఓసీ సందర్భంగా మినప, ఎల్మగొండ, పామేడ్ పోలీస్ క్యాంపులపై చేసిన దాడులలో పాల్గొన్నాడు. 2018–19, 21 సంవత్సరాలలో శత్రువు చేసిన డ్రోన్ దాడులను తిప్పికొడుతూ తప్పుకున్నాడు. బ్రాహ్మణీయ హిందుత్వ బీజేపీ కేంద్ర, రాష్ట్ర పాలక ప్రభుత్వాలు నిర్మించిన కార్పొరేట్ సెక్యూరిటీ పోలీస్ ఫోర్స్ క్యాంపుల దాడుల చేసి శత్రువు ఆపరేషన్లను తిప్పికొట్టిన దాడుల్లో కామ్రేడ్ వర్గేష్ పాల్గొన్నాడు.

జీరగూడెం మొబైల్ దాడిలో వందలాది మంది పోలీసులను తరిమికొట్టి 30 మందిని హతమార్చి, 30 మందిని గాయపర్చి ఆయుధాలు స్వాధీనం చేసుకున్న ఘటనలో 2వ కంపెనీలో అసాల్ట్ టీంలో వుండి ఆ దాడిలో తన పాత్రను నిర్వహించాడు. ఇలా అనేక శత్రువు చర్యలలో పాల్గొని మంచి విప్లవ సేనానిగా ఎదిగాడు.

ఆర్గనైజేషన్ పనిలో భాగంగా పోయివస్తున్నప్పుడు కగార్ దాడిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పూరిత ఎత్తుగడలతో మార్చి 19, 2024న నమ్మిన మిత్రులతోనే తినే అన్నంలో విషం కలిపి కామ్రేడ్ వర్గేష్ తో పాటు మరో ముగ్గురు కామ్రేడ్స్ ను సీ–60 కమాండ్, డీ.ఆర్.జీ,

గ్రేహౌండ్స్, సంయుక్త కమాండోలు, అర్ధ సైనిక బలగాలు క్రూరమైన చిత్రహింసలు పెట్టి అహిరి తాలుకా రేపన్ పల్లి పరిధిలోని లింగంపల్లి లో హత్య చేసి పడేశారు.

గెరిల్లా విప్లవ రాజకీయ నేతగా ఎదిగిన కామ్రేడ్ వర్గేష్ అమరత్వం విప్లవోద్యమానికీ, ముఖ్యంగా కొమరంభీం-మంచిర్యాల డివిజన్ ఉద్యమానికీ, తెలంగాణ ఉద్యమానికీ పూడ్చుకోలేని నష్టం. కామ్రేడ్ వర్గేష్ అమరత్వంతో కార్మిక వర్గ ఆదివాసీ వీర పుత్రున్ని కోల్పోయింది. అమరుల త్యాగాలను ఎత్తిపడుతూ వారి ఆశయాల బాటలో నడుస్తూ అమరులు ఆశయాలను పూర్తిచేద్దాం.

# విప్లవ వీర గెరిల్లా యోధుడు
# కామ్రేడ్ మంగు (పొడియం పాండు) అమర్ రహే



కామ్రేడ్ మంగు బీజాపూర్ జిల్లా, బైరం ఘడ్ బ్లాక్, కొత్రపాల్ గ్రామంలో మధ్యతరగతి ఆదివాసీ రైతాంగ వర్గంలో 40 సంవత్సరాల క్రితం జన్మించాడు. తల్లిదండ్రులు పూర్వం దంతెవాడ జిల్లా, బొదిలి గ్రామం నుండి భూమి కోసం 3 దశాబ్దాల క్రితం కొత్రపాల్ పంచాయితీ లోని కొత్రపాల్ కు వలస వచ్చారు. ఇక్కడ పోడు భూమిని నరికి వ్యవసాయం సాగుచేసుకుంటూ స్థిరపడ్డారు. కామ్రేడ్ మంగు కు తల్లిదండ్రులు చైతే, ఇడ్మాల్, అక్క, అన్న, చెల్లెలు వున్నారు. కామ్రేడ్ మంగును చిన్ననాటి నుండి తల్లిదండ్రులు ఆదివాసుల రోజువారీ పనులయిన వ్యవసాయ పనులలో, పశువుల మేపడానికీ వెంట తిప్పేవారు. గవర్నమెంటు స్కూల్ లో 5 వ తరగతి వరకు కొత్రపాల్ పంచాయితీలో చదువుకున్నాడు.

బస్తర్ లో వర్గ సంఘాల బలం పుంజుకోవడంతో జీర్ణించుకోలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరాచక శక్తులతో 2005, జూన్ లో సల్వాజుడుం పేరుతో తీవ్రమైన నిర్బంధాన్ని పెంచి ప్రజలను హత్యలు, అత్యాచారాలు, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో గ్రామా గ్రామాలను వల్లకాడు చేశారు. అదే తరుణంలో కొత్రపాల్ గ్రామాన్ని కూడా కాల్చి బూడిద చేశారు. ప్రజలను ఎక్కడికక్కడ తరిమి తరిమి కొట్టారు. కామ్రేడ్ మంగు తల్లిదండ్రులతో కలిసి సల్వాజుడుం నిర్బంధాన్ని ఎదుర్కొంటూనే వ్యవసాయ పనులలో పాల్గొంటూ తల్లిదండ్రులకు చేదోడు-వాదోడుగా వుండేవాడు. దళం తమ గ్రామానికి వచ్చినప్పుడు శత్రువు సమాచారం తెలియజేస్తూ దళ అవసరాలను తీర్చేవాడు.

పెద్దవాడయిన తరువాత కామ్రేడ్ మంగు గ్రామ మిలీషియాలో పని చేశాడు. కామ్రేడ్ మంగు సంఘం పనులు, పార్టీ, ప్రజల పనులు చేయడంతో పాటు పార్టీ నిర్వహించే విప్లవ దినోత్సవాలకు, సభలకు, సమావేశాలకు ప్రజలను సమీకరించేవాడు. వారికి రక్షణగా ఉండేవాడు.

2007లో పూర్తికాలం కార్యకర్తగా పీ.ఎల్.జీ.ఏలోకి భర్తీ అయ్యాడు. 2007 చివరికి కామ్రేడ్ మంగు విప్లవోద్యమ అవసరాల కొరకు డీకే నుండి తెలంగాణకు బదిలీ అయినాడు. కామ్రేడ్ మంగు 2 సంవత్సరాలు నాయకత్వానికీ గార్డుగా వుంటూ నాయకత్వ రక్షణలో అప్రమత్తంగా వుండేవాడు. 2008లో పార్టీ సభ్యత్వం ఇవ్వడం జరిగింది.

2009లో ఉద్యమ అవసరాల రీత్యా కామ్రేడ్ మంగు ను ఆదిలాబాద్ జిల్లాకు పార్టీ బదిలీ చేసింది. అప్పటి కబాంట్ పీ.ఎల్. ను ఆదిలాబాద్ కు పంపగా కంబాట్ పీ.ఎల్.లో పీ.పీ.సీ మెంబర్ గా ఎదిగి అన్ని పనులలో భాగమయ్యాడు. 2010 కంబాట్ పీ.ఎల్. ప్లీనం మహాసభలో పాల్గొని ప్రతిఘటన, పోరాట, ఉద్యమ నిర్మాణాలకు మద్దతుగా సప్లై టీంలలో పాల్గొన్నాడు. 2011లో పార్టీ కామ్రేడ్ మంగు ను ఆదిలాబాద్ జిల్లా పునర్నిర్మాణంలో భాగంగా మంగి, ఇంద్రవెల్లి ఏరియాలలో పని చేయాలని బదిలీ చేయడం జరిగింది.

2014 కామ్రేడ్ కమలతో మొదటి వివాహం జరిగింది. శత్రువు నిర్బంధం మధ్యలో సప్లై టీంలో పనిచేశాడు. సప్లై పనిలో భాగంగా కామ్రేడ్ కమల లంకపల్లి గ్రామం వెళ్ళి సామాన్లు తీసుకొని తిరిగి ప్రయాణంలో శత్రువు ఆంబుష్ లో చిక్కి అమరురాలయ్యింది.

2018 లో ఆదిలాబాద్ జిల్లా కు బదిలీ అయ్యాడు. అక్కడ తనతో పని చేసే కామ్రేడ్ ను ఇష్టపడి, పార్టీ అనుమతితో 2018లో రెండవ వివాహం చేసుకున్నాడు. 2019 లో కామ్రేడ్ మంగును కొమరంభీం-మంచిర్యాల డివిజన్ మెంబర్ గా ఎన్నుకోవటం జరిగింది. ఆనాటి నుండి డివిజన్ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడంలో తన వంతు పాత్రను నిర్వహించాడు. జిల్లా మిలటరీ బాధ్యతలు చేపట్టి క్యాడర్ కు తర్ఫీదును అందించాడు.

కొమరం భీం మంచిర్యాల డివిజన్ ఆర్గనైజేషన్ పై కేంద్రీకరించి కార్పొరేట్ సెక్యూరిటీ నిర్బంధం మధ్యలోనే ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర పోలీసు బలగాల నుండి తప్పించుకొంటూ టెక్నికల్ జాగ్రత్తలు పాటిస్తూ ప్రజా నిర్మాణాలను, యువజన, మిలీషియాను నిర్మాణాలను పట్టిష్టం చేస్తూ

దీర్ఘకాలిక ప్రజాయుద్ధ అవసరాన్ని ప్రజలలో, నిర్మాణాలలో ప్రచారం చేస్తూ వర్గ రాజకీయాలతో ప్రభావితం చేసి ప్రజలను విప్లవోద్యమం వైపు సమీకరించడంలో కామ్రేడ్ మంగు తీవ్రమైన కృషి చేశాడు.

## మిలిటరీ చర్యలలో కామ్రేడ్ మంగు పాత్ర

2005లో సల్వాజుడుం గుండాలైన గంగు పటేల్, కమ్లూ వడ్డే, లచ్చు జిలాల్ (సర్పంచ్), జగ్గు (సర్పంచ్) ప్రజా వ్యతిరేకులైన వీరిని చంపడంలో కామ్రేడ్ మంగు చురుకుగా పాల్గొన్నాడు. కొత్రపాల్ గ్రామంపై సల్వాజుడుం గుండాలు దాడి చేయడానికి వచ్చినప్పుడు సంప్రదాయపు ఆయుధాలతో జుడుం గుండాగాళ్ళను తరిమి నలుగుర్ని చంపి, 8 మందిని పట్టుకొని పార్టీకి అప్పగించిన ఘటనలో కామ్రేడ్ మంగు ముఖ్యపాత్ర వహించాడు.

2009 డిసెంబర్ నెలలో జోడేన్ ఘాట్లో శత్రువు మాటుగాసి మనపై దాడి చేశారు. ఆ దాడిలో ఇద్దరు కామ్రేడ్స్ అమరులయ్యారు. అయినప్పటికీ కామ్రేడ్ మంగు ధైర్యంగా శత్రువు బలగాలను ప్రతిఘటిస్తూ తోటి కామ్రేడ్స్ ను, గాయాలైన కామ్రేడ్స్ ను రిట్రీట్ చేసి తీసుకొని వచ్చాడు. మళ్ళీ మరుసటి రోజు శత్రువు ఫైరింగ్ జరిగింది. ఇక్కడ కూడా ధైర్యంగా ప్రతిఘటిస్తూ రిట్రీట్ అయ్యారు. ఇందులో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు.

2010లో కంబాట్ పీ.ఎల్. ప్రతిఘటన పోరాటాలు చేపట్టింది. తార్లగూడెం పోలీస్ స్టేషన్ సెంట్రీ పోస్టుపై చేసిన చికాకు చర్యలలో పాల్గొన్నాడు.

2012 లో తెలంగాణ యాక్షన్ టీం కమాండర్ గా నాయకత్వం వహించాడు. ప్రజా శత్రువులైన ఇన్ ఫార్మర్ గూండాలను హతమార్చి దోపిడీ వర్గ గుండెల్లో దడ పుట్టించాడు. 2013లో నాయకత్వ టీంలతో వుంటూ టీసీఓసీ ప్రతిఘటన పోరాటాలలో పాల్గొన్నాడు. మిలటరీ, రాజకీయ తరగతులలో పాల్గొని తనకు తెలియని విషయాలను నేర్చుకోవడంలో శ్రద్ధ వహించేవాడు. దంపులు, సప్లైయ్ లు, రెక్కీ టీంలలో చురుకుగా పాల్గొన్నాడు.

టీసీఓసీ లో మన బలగాలు దాడి చేసిన జీరగూడెం ఘటనలో ఉన్నాడు. శత్రువు చేసిన బాంబుల దాడిలో తప్పుకున్నాడు. ప్రతిఘటన దాడిలో భాగంగా పోలీసు క్యాంపులపై షెల్లింగ్ చేసి దోపిడీ దారులకు భయం పుట్టించడంలో, చికాకు పరిచే చర్యలలో పాల్గొన్నాడు. 2021 డ్రోన్ దాడులను ఎదుర్కొన్నాడు.

నర్సంపేట, కొత్తగూడెం, ఇల్లెందు కొత్తగూడెం, మహదేవ్ పూర్, ఏటూరునాగారం, దళాలతో తిరుగుతూ ప్రొటెక్షన్ గా వుంటూ, ఏఆర్టీ టీంలతో కలిసి నిర్మాణ, మిలటరీ కార్యక్రమాలు చేశాడు. కామ్రేడ్ మంగు ప్రజాయుద్ధ ప్రతిఘటన పోరాటాలలో పాల్గొని జాటం, మినప కొత్త పోలీస్ క్యాంపులపై దాడులు చేసి శత్రువు బలగాలను గాయపర్చిన ఘటనలో, వెలమగొండ, పామేడ్ క్యాంపులపై వందలాది షెల్స్ శత్రువుపై వేసిన దాంట్లో పాల్గొన్నాడు. ఎర్రబోరు, జీరగూడెం దాడులలో శత్రువును తరిమి కొట్టడానికి అసాల్ట్ టీంలలో వుంటూ 28 మందిని హతమార్చి, 30 మందిని గాయపర్చిన ఘటనలో, ఆయుధాలను, అమ్యూనేషన్ స్వాధీనం చేసుకున్న ఘటనలో పాల్గొన్నాడు. బుర్కపాల్ క్యాంపు స్పెషల్ కమాండో పార్టీపై దాడి చేసి ప్లాటూన్ సంఖ్యలో శత్రువును హతమార్చి, పదుల సంఖ్యలో గాయపర్చి 25 ఆయుధాలను స్వాధీనం చేసుకున్న దాడిలో కామ్రేడ్ మంగు పాల్గొన్నాడు. ఇక్కడ శత్రువును ప్రతిఘటిస్తూ గాయపడ్డాడు.

మద్దెడ్ ఏరియాలోని ఇన్ ఫార్మర్ ను పట్టుకొని కొత్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శిక్షించిన దాంట్లో కామ్రేడ్ మంగు పాత్ర వుంది. బొట్టెం, పువ్వార్, జాటం, గొడ్డలి, కర్రెగుట్ట, లక్కెమేడ, జోడెఘాట్, బందూరగూడ ఎదురు కాల్పుల్లో శత్రువులను ప్రతిఘటిస్తూ గాయాలైన తోటి కామ్రేడ్స్ ను, నాయకత్వాన్ని సురక్షితంగా కాపాడడంలో తన పాత్ర ముఖ్యమైనదే. ఇలా అనేక ఎదురు కాల్పులను, అనేక చుట్టుముట్టు దాడులను ఎదిరించి, శత్రువు దాడులను తృటిలో తప్పుకున్నాడు.

అలాంటి కామ్రేడ్ మంగును కగార్ దాడిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పూరిత ఎత్తుగడలతో మార్చి 19, 2024న నమ్మిన మిత్రులతోనే తినే అన్నంలో విషం కలిపి కా. మంగుతో పాటు మరో ముగ్గురు కామ్రేడ్స్ ను సీ–60 కమాండ్, డీ.ఆర్.జీ, గ్రేహౌండ్స్, సంయుక్త కమాండోలు, అర్ధ సైనిక బలగాలు క్రూరమైన చిత్రహింసలు పెట్టి హత్య చేశారు. బీజేపీ, శివసేన ప్రభుత్వం తెలంగాణ బార్డర్ మహారాష్ట్ర అహిరి తాలుకా రేపన్ పల్లి పరిధిలోని లింగంపల్లి గ్రామంలో పడవేశారు.

కామ్రేడ్ మంగు 20 సంవత్సరాలుగా విప్లవోద్యమ గెలుపు-ఓటములలో ఎన్నెన్నో ఒడిదుడుకులను, కష్ట-నష్టాలను, ఆటు-పోట్లును ఎదుర్కొని నిలబడ్డాడు. ఉద్యమ అవసరాలకు అనుగుణంగా తనను తాను మలుచుకుంటూ పార్టీ తనకు అప్పగించిన ఏ బాధ్యతనైన పట్టుదలగా, అంకిత భావంతో, క్రమశిక్షణ తో పరిపూర్తి చేసిన ఆదర్శ గెరిల్లా వీర యోధుడు.

తోటి కామ్రేడ్స్ తో ప్రేమగా వర్గ దృక్పథంతో మెదిలేవాడు. అందరినీ నవ్విస్తూ నవ్వేవాడు. కలివిడి మనస్సు ఉన్న విప్లవ సేనాని. ప్రజలతో మర్యాదగా వుంటూ నీటిలో చేపలా తిరగుతూ ప్రజలతో మమేకమయ్యాడు. ఇలాంటి ఆదర్శ గెరిల్లా వీరుడు అమరత్వం వర్గ పోరాట విప్లవోద్యమానికి, ముఖ్యంగా కొమరం భీం మంచిర్యాల డివిజన్ ఉద్యమానికి, తెలంగాణ ఉద్యమానికి పూడ్చుకోలేని నష్టం. కామ్రేడ్ మంగు(పాండు) అమరత్వంతో పార్టీ కార్మిక వర్గ పుత్రున్ని, కాకలు తీరిన వీరయోధుదుని కోల్పోయింది. విప్లవ ప్రజలు ప్రజా యుద్ధ నాయకుడిని కోల్పోయారు. తోటి కామ్రేడ్స్ కు ఆత్మీయుడైన ఒక వర్గ మిత్రున్ని కోల్పోయారు. కామ్రేడ్ మంగు తన విప్లవ జీవితంలో నేలకొల్పిన విలువలు, ఆదర్శాలు, వర్గ ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి కోట్లాది పీడిత ప్రజల నుండి తన లాంటి విప్లవ వారసులను తయారు చేద్దామని శపథం చేద్దాం. అమరుల త్యాగాలను ఎత్తిపడుతూ వారి ఆశయాల బాటలో ముందుకు నడుస్తూ అమరుల ఆశయాలను పూర్తిచేద్దాం.

**కామ్రేడ్ మంగు అమర్ రహే.**

# గూండాదూర్ వారసుడు
# కామ్రేడ్ కుర్సం రాజు అమర్ రహే



గుండాదూర్ వారసుడిగా దండకారణ్య వర్గ పోరాటాల పురిటిగడ్డపై పుట్టిన ఇసూల్ నారు భూమి పుత్రుడు కామ్రేడ్ రాజు తల్లిదండ్రులు సోమ్లూ, బుద్రి లకు 21 సంత్సరాల క్రితం జన్మించాడు. కామ్రేడ్ రాజు చిన్ననాటి నుండి దోపిడీ పాలక వర్గాల, పోలీసుల దౌర్జన్యాలను చూస్తూ అనుభవిస్తూ పెరిగాడు.

ప్రజలతో పాటు పార్టీ దినోత్సవాలలో పాల్గొని విప్లవ రాజకీయాలను నేర్చుకున్నాడు. కామ్రేడ్ రాజు 15 సంవత్సరాల వయస్సులో చైతన్య నాట్య మంచ్ లో చేరి పాటలు, నాటికలతో కళారూపాలను ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్య పరిచేవాడు. ఆ తరువాత మిలీషియాలో 4 సంవత్సరాలు పనిచేసాడు. మిలిషియాలో ఉంటూ పార్టీ దిన్సోత్సవాలు, వివిధ శత్రువుపై చేసిన చర్యలలో పాల్గొనేవాడు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాద విధానాలను అమలు చేస్తూ దేశ సంపదలను దళారీ బడా పెట్టుబడుదారులకు దోచిపెడుతూ అడవి ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ ప్రజలను గెంటివేయడానికి నిత్యం వారిపై దాడులకు పూనుకుంటుంది. ఆదివాసులను దోపిడీ చేస్తున్న ఈ వ్యవస్థపై అసహ్యాన్ని పెంచుకున్నాడు. ఈ దోపిడీ పోవాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం విజయానికై సాయుధ పోరాటంలో భాగమవుతూ పోరాడటమే ఏకైక మార్గమని బలంగా నమ్మి, విప్లవోద్యమమే జీవిత ఆశయంగా చివరి వరకు ఉద్యమంలో నిలబడి పోరాడినాడు.

2022 డిసెంబర్ లో కామ్రేడ్ రాజు పూర్తికాలం కార్యకర్తగా పీ.ఎల్.జీ.ఏ.లో భర్తీ అయ్యాడు. ఒక సంవత్సరం పాటు గంగులూరు ఏరియాలో పని చేశాడు. 2023లో పార్టీ అవసరాల రీత్యా తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ చేసింది. కామ్రేడ్ రాజు అందరితో కలిసి మెలసి వుంటూ సమిష్టి పనులలో పాల్గొంటూ చదువు నేర్చుకున్నాడు. కామ్రేడ్ రాజును ఫీల్డ్ ఆర్గనైజింగ్ కోసం కేటాయించింది. కామ్రేడ్ రాజు మనస్ఫూర్తిగా ప్రజలతో పాటు వుంటూ, రాజకీయాలు నేర్చుకుంటూ, వర్గ రాజకీయాలను చెబుతూ ఫీల్డ్ వర్క్ లో పని చేస్తానని చెప్పాడు. మిలటరీ విషయాలను నేర్చుకోవడంలో కూడా చాలా ఆసక్తి కనపరుస్తూ పట్టుదలగా నేర్చుకునేవాడు. పార్టీ అప్పగించిన పనులను తు.చ తప్పకుండ పాటిస్తూ క్రీయాశీలకంగా విప్లవోద్యమంలో తన పాత్రను పోషించాడు. ఈ క్రమంలో ఆనాటి నుండి అమరత్వం వరకు కొమరంభీం-మంచిర్యాల డివిజన్ లో పని చేశాడు.

మూడు నెలల కాలం కొమరంభీం-మంచిర్యాల డివిజన్ లో అక్కడి టెర్రయిన్ ను, ప్రజల సంబంధాలను పెంచుకొని గ్రామాలపై కొంత పట్టు సాధించి తిరిగి వస్తున్న క్రమంలో మహారాష్ట్ర-తెలంగాణ బార్డర్ అహిరి తాలుకా, రేపన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంపల్లి అటవీ ప్రాంతంలో నమ్మిన విద్రోహుల మోసపు ఎత్తుగడలను గమనించక సుదూర ప్రయాణం చేసి అలసి సొలసి వున్న గెరిల్లా వీరులు ఆకలి, దప్పికలు తీర్చుకొని అన్నం తిన్నారు. విషతుల్య ఆహారం తిని మోసపోయిన గెరిల్లాలను సీ-60 కమాండ్, డీ.ఆర్.జీ, గ్రేహౌండ్స్, సంయుక్త కమాండోలు,

అర్ధ సైనిక బలగాలు క్రూరమైన చిత్రహింసలు పెట్టి హత్య చేశారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లో పడేస్తే బదనాం అవుతానని, బీజేపీ, శివసేన ప్రభుత్వం తెలంగాణ బార్డర్ మహరాష్ట్ర అహిరి తాలుకా రేపన్ పల్లి పరిధిలోని లింగంపల్లి గ్రామ అడవిలో పడేసారు. పోలీసులు, మావోయిస్టులకు మధ్య బూటకపు కాల్పులు జరిగాయని ఎప్పటిలాగానే బూటకపు ప్రచారం చేశారు.

కామ్రేడ్ రాజు అమర్ రహే.

# పీడిత ప్రజల ముద్దు బిడ్డ కామ్రేడ్ కుహడం బుద్రామ్ కు లాల్ సలాం

కామ్రేడ్ బుద్రామ్ కుటుంబం ఛత్తీస్ గడ్ రాష్ట్రం, దంతెవాడ జిల్లా, కోడేనార్ గ్రామం నుండి బీజాపూర్ జిల్లా, భైరంగడ్ బ్లాక్, జీడిమెట్ట దగ్గర్లో పోనాడ్వాయ గ్రామానికి వలస వచ్చారు. అక్కడ అడవిని నరికి పోడు వ్యవసాయం చేసుకుంటూ స్థిరపడ్డారు. కామ్రేడ్ బుద్రామ్ పేద ఆదివాసీ కుటుంబంలో తల్లి ఐతే, తండ్రి జోగాల్ లకు మొదటి సంతానంగా 2000 జనవరి నెలలో పుట్టాడు. కామ్రేడ్ బుద్రామ్ కు ఒక తమ్ముడు, ముగ్గురు చెల్లెలు ఉన్నారు. కామ్రేడ్ బుద్రామ్ 3వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు.



పేదరికం కారణంగా పిల్లలను పెంచడానికీ వారి తల్లిదండ్రులు కూలీ పనులు చేస్తూ కామ్రేడ్ బుద్రామ్ ను పెంచారు. కామ్రేడ్ బుద్రామ్ చిన్ననాటి నుండే తల్లిదండ్రులతో పాటు వ్యవసాయ పనులు చేస్తూ వారికి సహాయపడేవాడు. అలా పేదరికంలో పెరిగిన బుద్రామ్ తన కుటుంబ పోషణ కోసం పోనాడ్వాయ్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5 సంవత్సరాలు వంటమనిషిగా పనిచేశాడు. కామ్రేడ్ బుద్రామ్ పనికి తగ్గ వేతనం లేకపోవడంతో పాటు నెల నెలకు జీతం కూడా సరిగా ప్రభుత్వం చెల్లించేది కాదు.

ఈ విధంగా చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలు చూసిన కామ్రేడ్ బుద్రామ్ అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ పాలనను అర్ధం చేసుకొని చప్రాసి పని చేస్తే కూడా మా పేదరికం పోదు అని అర్ధం చేసుకున్నాడు. గ్రామంలో సంఘాల మీటింగ్, పార్టీ మీటింగ్ లలో పాల్గొంటూ ప్రభుత్వ దోపిడీని రాజకీయంగా విశ్లేషిస్తూ ఒక్కొక్కటి అర్ధం చేసుకుంటూ చైతన్యం పెంచుకున్నాడు.

ఆ విధంగా కామ్రేడ్ బుద్రామ్ ప్రపంచంలో, దేశంలో మాలాంటి పేద ప్రజల బ్రతుకులు మారాలంటే మావోయిస్టు పార్టీలోకి వెళ్లి పని చేయాలని నిర్ణయించుకున్నాడు. కామ్రేడ్ బుద్రామ్ వంట పనిని విడిచి నేను పార్టీలోకి వెళ్తాననే నిర్ణయాన్ని గ్రామ సంఘంలోని అధ్యక్షుడితో చెప్పాడు. ఈ నిర్ణయాన్ని పార్టీకి తెలియజేయడంతో పార్టీ కామ్రేడ్ బుద్రామ్ కుటుంబాన్ని అడిగింది. కామ్రేడ్ బుద్రామ్ కుటుంబానికీ బాధ వున్నప్పటికీ ప్రజల కోసం పోరాడాలని నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికై తుది వరకు పోరాటంలో కొనసాగాలని చెప్పారు. జల్–జంగల్–జమీన్–ఇజ్జత్ అధికారంకై, పీడిత ప్రజలను దోపిడీ నుండి విముక్తి చేయాలని రాజకీయాలు చెప్పి పార్టీలోకి పంపారు.

కామ్రేడ్ బుద్రామ్ మార్చి 18, 2023న పూర్తికాలం కార్యకర్తగా పర్సగడ్ ఏరియా పీ.ఎల్.జీ.ఏలో చేరాడు. ఎనిమిది నెలల తరువాత ఉద్యమ అవసరాల రీత్యా కొమరంభీం–మంచిర్యాల డివిజన్ కు బదిలీ అయ్యాడు. కామ్రేడ్ బుద్రామ్ నాయకత్వ కామ్రేడ్ కు గార్డుగా వుంటూ చదువు నేర్చుకున్నాడు. అందరితో కలిసి సమిష్టి పనులలో పాల్గొంటూ రాజకీయాలను నేర్చుకున్నాడు. పార్టీ క్రమశిక్షణను, నియమాలను పాటిస్తూ పని చేశాడు.

ఈ క్రమంలో కొమరంభీం–మంచిర్యాల డివిజన్ కమిటీ నిర్ణయం మేరకు ఏరియాకు వెళ్లి పని చేసి వస్తున్న క్రమంలో మహారాష్ట్ర–తెలంగాణ బార్డర్ అహిరి తాలుకా, రేపన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంపల్లి అటవీ ప్రాంతంలో నమ్మిన విద్రోహుల మోసపు ఎత్తుగడలను గమనించక సుదూర ప్రయాణం చేసి అలసి సొలసి వున్న గెరిల్లా వీరులు ఆకలి, దప్పికలు తీర్చుకొని అన్నం తిన్నారు. విషతూల్య ఆహారం తిని మోసపోయిన

గెరిల్లాలను సీ–60 కమాండ్, డీ.ఆర్.జీ, గ్రేహౌండ్స్, సంయుక్త కమాండోలు, అర్ధ సైనిక బలగాలు క్రూరమైన చిత్రహింసలు పెట్టి హత్య చేశారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లో పడేస్తే బదనాం అవుతానని, బీజేపీ, శివసేన ప్రభుత్వం తెలంగాణ బార్డర్ మహారాష్ట్ర అహేరి తాలుకా రేపన్ పల్లి పరిధిలోని లింగంపల్లి గ్రామ అడవిలో పడేసారు. పోలీసులకు, మావోయిస్టులకు మధ్య బూటకపు కాల్పులు జరిగాయని ఎప్పటిలాగానే బూటకపు ప్రచారం చేశారు.

కామ్రేడ్ బుద్రామ్ అమర్ రహే.

# ప్రజాయుద్ధ ముద్దు బిడ్డ కామ్రేడ్ విజేందర్ కు విప్లవ జోహార్లు

కా. నల్లమారి అశోక్ (విజేందర్) ములుగు భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాల బార్డర్ లో దామర్ తోగు-రంగపురం అడవిలో జూలై 25 ఉదయం 9.30 గం. లకు సమాచారం తో వచ్చిన వందలాది నరహంతక గ్రేహౌండ్స్ బలగాలు చుట్టుముట్టి ఏకపక్షంగా చేసిన దాడిలో తుది శ్వాస విడిచాడు.

కా. నల్లమారి అశోక్ (ఉమ్మడి వరంగల్ జిల్లా) ప్రస్తుత భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం బుద్దారం గ్రామంలో 35 సంవత్సరాల క్రితం తల్లి రాజమ్మ, తండ్రి వీరస్వామి దంపతులకు జన్మించాడు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కా. అశోక్ చిన్నవాడు. పేదరికం కారణంగా వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూనే కుటుంబం గడపడానికి మోటార్ ఫీల్డ్ ను ఎంచుకొని వ్యాన్ డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను చేరవేసేవాడు. జీవనం సాగించేవారు. చిన్న కుమారుడైన కా. అశోక్ 10వ తరగతి వరకు చదువుకున్నాడు. కుటుంబంలో ఉన్న ఆర్థిక పరిస్థితులలో కుటుంబ సభ్యులతో పాటు తాను పనిచేస్తూ జీవనం సాగించేవాడు. తల్లి 20 సంవత్సరాల క్రితం చనిపోయింది. అప్పటి నుండి తండ్రి కనుసన్నల్లో పెరిగాడు. చదువు బందు పెట్టిన తరువాత కూలీపనులు చేస్తూనే కుటుంబం గడవడానికి మోటార్ ఫీల్డ్ ను ఎంచుకొని వ్యాన్ నడుపుతూ ప్రయాణికులను గమ్యానికి చేరవేసేవాడు. లారీ డ్రైవింగ్ నేర్చుకుని డ్రైవర్ పనిచేస్తూ వచ్చిన డబ్బులతో పొట్టగడిపే వాళ్ళు. ఇంటి దగ్గరే వివాహం జరిగింది.



ఉమ్మడి వరంగల్ జిల్లా అంతటా విప్లవ రాజకీయాలు విస్తరించి ఉన్నాయి. అనేక పోరాటాలు జరుగుతుండేవి. అతను పేదరికంలో పుట్టడం ఎంతపని చేసినా పొట్ట గడవడం కష్టంగా ఉండేది. ఆ కుటుంబమే కాకుండా పేదరికంలో మగ్గుతున్న అనేక మంది జీవితాలను చూసాడు. దానికి కారణమైన భూస్వాముల, దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదుల ఈ దోపిడి విధానాలే దీనికి కారణమని వర్గపోరాటం నుండి అర్థం చేసుకున్నాడు. ఈ వ్యత్యాసాలు పోవాలంటే, సమాజం మారాలంటే మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సిద్ధాంతం ఆధారంగా దోపిడీ వ్యవస్థను కూల్చి విప్లవాన్ని తీసుకురావడం ద్వారాన్నే సాధ్యమని నమ్మాడు. అందుకోసం విప్లవ మార్గాన్ని వెతుకుతున్న క్రమంలో మావోయిస్టు పార్టీ అందుబాటులో లేకపోవడంతో న్యూడెమోక్రసీ పార్టీలో చేరాడు. 6నెలలు గడవక ముందే అరెస్టయి జైలు జీవితం గడిపాడు. జైలు నుండి విడుదలైన తరువాత ఆ పార్టీలో ఉన్న రివిజనిస్టు రాజకీయాలను తెలుసుకుని అర్థం చేసుకున్నాడు. లారీ డ్రైవర్ గా పనిచేస్తూనే మన పార్టీ నాయకత్వంలో జరుగుతున్న పోరాటాలు చూసి పార్టీ కాంటాక్టు దొరకబట్టుకుని పార్టీ లోకి వచ్చి 2021 డిసెంబర్ లో రిక్రూట్ అయినాడు.

పార్టీలోకి వచ్చినప్పటి నుండి ఏటూరునాగారం-మహాదేవ్ పూర్ దళంలో పనిచేశాడు. గెరిల్లా దళ జీవితంలో కష్టాలను, ఇబ్బందులను చూస్తూ క్రమంగా వాటిని అలవర్చుకున్నాడు. దళంలో అందరితో కలిసిపోతూ సమిష్టి పనులలో పాల్గొనేవాడు. అతని క్రమశిక్షణ, పట్టుదల చూసి పార్టీ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. 2023 సెప్టెంబర్ నెలలో ఆర్గనైజేషన్ పని మీద వెళ్తున్న క్రమంలో కర్రెగుట్టపై జరిగిన ఎన్ కౌంటర్లో కా. విజేందర్ ఉన్నాడు.

తెలంగాణ రాష్ట్రంలో విప్లవోద్యమం దెబ్బతిని ఎన్నో నష్టాలు జరిగాయి. ప్రజలపై ప్రజాసంఘాలపై దాడులు చేసి అరెస్టులు చేసి జైల్లోపెట్టి బెయిలు రాకుండా చేసినప్పటికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేస్తున్న ఆపరేషన్ కగార్ దాడిలో నాయకత్వం నుండి సాధారణ ప్రజల వరకు అమరులు అయినప్పటికి, త్యాగాలు లేకుండా విప్లవం రాదని విప్లవోద్యమంలో త్యాగాలు తప్పనిసరి అని తెలుసుకున్నాడు. ఈ

దాడులకు భయపడి కొంతమంది శత్రువుకు వెన్నుచూపారు. మన పార్టీపై అనేక ఎన్ కౌంటర్లు జరిగినప్పటికి విప్లవోద్యమం పట్ల సడలని దీక్షతో గట్టి పట్టుదలతో ప్రజలకోసం పనిచేసి కా. విజేందర్ తన ప్రాణాలను అర్పించాడు.

తాత్కాలిక వెనుకంజలో ఉన్న తెలంగాణ విప్లవోద్యమాన్ని పురోగమింపజేసే కృషి లో తను కూడా బాగమయ్యాడు. అందులో భాగంగానే జేఎమ్ డబ్ల్యూపీ డివిజన్ కి వెళ్లి ఆర్గనైజేషన్ చేయాలని చెప్పినప్పుడు ఎలాంటి తటపటాయింపులు లేకుండా మానసిక సంసిద్ధతతో వెళ్ళాడు. కాంగ్రెస్ ప్రభుత్వం సామ్రాజ్యవాదులతో చేసుకున్న ఒప్పందాలను, పాలకవర్గాల దోపిడిని ప్రశ్నించకుండా ఉండాలంటే అక్కడి ప్రజలను ఆర్గనైజేషన్ చేయకుండా విప్లవోద్యమం బలపడకుండా శత్రువు తీవ్రమైన నిర్బంధాన్ని అమలు చేస్తున్నాడు. ఆర్గనైజేషన్ కు వెళ్లిన కామ్రేడ్స్ ఫోటోలను పోలీసులు గోడలకు అతికిస్తూ, రివార్డులు ప్రకటిస్తూ వాటిని పత్రికలకు విడుదల చేసారు. గ్రామాలకు ఎవరు కొత్తవాళ్ళు వచ్చినా చెప్పాలని, ఎవరు తిండి పెట్టవద్దని, మావోయిస్టు పార్టీకి సహకరించవద్దని ఆదివాసీ గూడాల, గ్రామాల ప్రజలను కౌన్సిలింగ్ చేస్తూ ఒత్తిడి చేస్తున్నాడు.

ఆ నిర్బంధం మధ్యలో ప్రజలను కలుస్తూ వారి సమస్యలకు మార్గాన్ని చూపెడుతూ తిరుగుతున్న క్రమంలో దామరతోగు-రంగాపురం మధ్యలో జూలై 25న వందలాది గ్రేహౌండ్స్ బలగాలు చుట్టుముట్టి చేసిన దాడిలో కా. అశోక్ పోరాడుతూ అమరుడయ్యాడు. తన తుది శ్వాస వరకు నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం కోసం తన నులివెచ్చని రక్తాన్ని దారపోసాడు. కా. విజేందర్ అమరత్వం జేఎమ్ డబ్ల్యూ పీ డివిజన్ ఉద్యమానికి తీరని లోటు. కా. అశోక్ కన్న కలలను, తాను వదిలివెళ్లిన లక్ష్యాన్ని మన భుజంపై ఎత్తుకుని చివరవరకు కొనసాగిద్దాం.

# కామ్రేడ్ గుద్దేటి అశోక్ కు జోహార్లు

కామ్రేడ్ గుద్దేటి అశోక్ ది నిజామాబాదు జిల్లా జక్రాన్ పల్లి మండలం చింతలూరు గ్రామంలో దళిత నిరుపేద కుటుంబంలో పుట్టిపెరిగాడు. ముగ్గురు సంతానంలో కామ్రేడ్ అశోక్ రెండవవాడు. కామ్రేడ్ అశోక్ కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్నప్పట్టి నుండి ఈ సమాజంలో జరుగుతున్న వివక్ష, దోపిడీని చూస్తూ అనుభవిస్తూ వచ్చాడు. ఈ దోపిడీ పాలన స్వభావాన్ని అర్థం చేసుకుని రాజకీయంగా తన అవగాహనను పెంచుకుంటూ చైతన్యవంతంగా ఆలోచించడం మొదలు పెట్టాడు. ప్రజలందరికి సమానత్వం ఉండాలని, దోపిడీ లేని సమాజం కావాలని కోరుకున్నాడు. ప్రజల సమస్యలకు కారణమైన ఈ దోపిడీ రాజ్య స్వభావాన్ని మార్చాలనే ఉద్దేశ్యంతో మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై నూతన ప్రజాస్వామిక విప్లవం విజయం కోసం తన సాయశక్తుల పార్టీలో పనిచేస్తూ వచ్చాడు.

కామ్రేడ్ అశోక్ 1989లో రిక్రూట్ అయి కొంత కాలం ఇక్కడ పని చేసిన తరువాత పార్టీ అవసరాల రీత్యా కడపకు బదిలీ చేశారు. నెల్లూరు జిల్లాలోని పట్టణ నిర్మాణంలో పనిచేస్తూ వచ్చాడు. అక్కడ పార్టీ గైడెన్స్ లో నిర్మాణ పరంగా క్రియాశీలకంగా పనిచేస్తూ వచ్చాడు. 1991లో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో పోలీసులు తనను అరెస్టు చేసి ఎన్నో చిత్రహింసలకు గురిచేశారు. జైలులో కూడా ఎన్నో బాధలను అనుభవించాడు. 4 సంవత్సరాల తరువాత విడుదల అయ్యి తన స్వగ్రామం చింతలూరు కి వెళ్ళాడు. అక్కడ కూడా మళ్ళీ పోలీస్ నిర్బంధాన్ని అనుభవించాడు. కొంతకాలం గల్ఫ్ దేశానికి వెళ్లి అక్కడ గల్ఫ్ కార్మికుల సమస్యలపై పోరాటం చేశాడు. తిరిగి తన గ్రామానికి చేరుకొని దళితుల పై జరుగుతున్న దాడులపై అలుపెరుగని పోరాటం చేసాడు. MRPSలో పనిచేశాడు. 2022లో పార్టీ సభ్యుడుగా ఎదిగాడు. అంబేద్కర్, పూలే యువజన సంఘం (APYS) కార్యకర్తగా మొదలై రాష్ట్ర కార్యదర్శిగా ఏదిగాడు. కా. అశోక్ చేసే రాజకీయ ప్రచార కార్యక్రమాల వల్ల ప్రజలు, యువత ప్రభావితం అయి చైతన్యవంతులు అవుతున్నారు. దీనిని చూసిన పోలీస్ లు తనపై ఊపా కేసులు పెట్టి జైలులో నిర్బంధించారు. అయినా కానీ కా. అశోక్ ఏమాత్రం భయపడకుండా తనని ఆర్మూర్ కోర్టు కు తీసుకుపోతుంటే తన నినాదాలతో జడ్జి భయపడేటట్లు చేసాడు. విడుదల అయిన తరువాత మరలా సంఘం కార్యక్రమాలల్లో చురుగ్గా పాల్గొని పని చేశాడు. 22 మే 2024న మిత్రుల పుట్టిన రోజు పండుగకు పోయి వస్తున్న క్రమంలో సూదులం దగ్గర జరిగిన ఆక్సిడెంట్ లో అమరుడయినాడు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కా. అశోక్ కుటుంబానికి సంతాపం తెలియజేస్తుంది. తను నిరంతరం పీడిత ప్రజల విముక్తి కోసం ఆలోచిస్తూ అనేక ప్రజా ఉద్యమాలలో మమేకమయినాడు. ఆయన ఆదర్శవంతమైన జీవితాన్ని ఎత్తిపడుతూ కా. అశోక్ లక్ష్యాలను, ఆశయాలను చివరి వరకు కొనసాగిద్దాం. ▲



## కార్మిక వర్గ పుత్రుడు, ప్రజావిముక్తి కి బాటలు వేసిన పోరాట యోధుడు కామ్రేడ్ కటకం సుదర్శన్ (ఆనంద్) ప్రథమ వర్ధంతి సభ

కామ్రేడ్ కటకం సుదర్శన్ (ఆనంద్) ప్రథమ వర్ధంతి సభ బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో 1 జూన్, 2024న నిర్వహించారు. ఐదు దశాబ్దాల అలుపెరుగని పోరాట యోధుడు, విప్లవోద్యమ నిర్మాత, కేంద్ర కమిటీ నాయకుడు కామ్రేడ్ కటకం సుదర్శన్ బెల్లంపల్లి మొదలు దండకారణ్యం వరకు విప్లవోద్యమ పోరాటాలను నడిపాడు. తన అమరత్వంతో నేడు ఆ పోరు పవనాలు భారతదేశం నలుమూలల




వ్యాపించడంతో బ్రహ్మణీయ హిందూ ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఎంతో మంది పోరాటాలలో కదులుతున్నారు. కగార్ పేరుతో నేడు పీడిత ప్రజలపై యుద్ధానికి తెగబడి వారిని తూటాలు, బాంబులతో చంపుతున్నది ప్రభుత్వం. దీనికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఆదివాసులు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, మహిళలు, మతమైనార్టీలు ఇలా అన్ని సెక్షన్ల ప్రజలు ఈ మానవహననానికి, హింసకు వ్యతిరేకంగా గలమెత్తి నినదించవలసిన అవసరం ఉన్నదని ఈ సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడి, కామ్రేడ్ కటకం సుదర్శనకు నివాళిలు అర్పించినారు.

## 2024 సెప్టెబర్ 21 నుండి 20 అక్టోబర్ వరకు పార్టీ 20వ వార్షికోత్సవాలను విప్లవోత్సాహంతో, దృఢ సంకల్పంతో జరుపుకోండి

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఏర్పడి 2024 సెప్టెంబర్ 21కు 20సం. రాలు పూర్తి అవుతాయి. ఈ సందర్భంగా 20వ వార్షికోత్సవాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెలలో, గ్రామాలలో, పట్టణాలలో విప్లవ శ్రేణులు, ప్రజా నిర్మాణాలు, విప్లవ ప్రజలు విప్లవోత్సాహంతో, దృఢ సంకల్పంతో నిర్వహించాలని కోరుచున్నాము.

ప్రజావునాదిని పెంచుకుంటూ పార్టీని బలోపేతం చేస్తూ ప్రజాయుద్ధాన్ని పురోగమింపచేస్తూ విప్లవ ప్రతిఘాతుక 'ఆపరేషన్ కగార్' దాడిని ఓడించాల్సిందిగా పిలుపునిస్తుంది.

తెలంగాణ రాష్ట్ర కమిటీ

సీపీఐ (మావోయిస్టు)


SAVE ADIVASI
ఆదివాసీ సంఘీభావ వేదిక


ర్యాలీ
STOP OPERATION KAGAAR SAVE ADIVASI
SAVE FOREST
10/08/2024 17:02








PDSU
NIZAM


PDSU



# కామ్రేడ్ అన్నే సంతోష్ (శ్రీధర్, సాగర్,) స్మారకార్థం

# అంకూశపురంలో జూన్, 2024న నిర్మించి ఆవిష్కరించిన స్థూపం

